నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి 11 | సంచిక 114
ఆదివారం | 18 ఫిబ్రవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12+16 | వెల: రూ. 6.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, శుక్ల పక్ష తిథి : తదియ తె.4.05, పూర్వాభాద్ర మ.12.05, వర్జ్యం రా.9.55 నుంచి 11.33 వరకు, రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు; దుర్ముహూర్తం: సా.4.25 నుంచి 5.13 వరకు, సూర్యోదయం : ఉ.6.47 గం; సూర్యాస్తమయం: సా. 6.15 గం.

బంధం బలపడింది

భారత్, ఇరాన్ మధ్య 9 ద్వైపాక్షిక ఒప్పందాలు



- ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ హసన్ రౌహానీతో మోడీ ద్వైపాక్షిక చర్చలు
- ఇరాన్, భారతదేశం పరస్పరం గౌరవించుకుంటున్నాయి
- రౌహానీ నేతృత్వంలో ఇరు దేశాల సంబంధాలు బలోపేతం
- అనుసంధానతను విస్తరించాలని తాము ఆకాంక్షిస్తున్నామన్న మోడీ
- భారత్-ఇరాన్ సంబంధాలు వాణిజ్యం, దౌత్యం మొదలైనవాటికి అతీతం
- ఈ సంబంధాలు చరిత్రాత్మకం, నాగరికతతో కూడినవి
- రవాణా, ఇంధనం రంగాల్లో పటిష్ఠ బాంధవ్యం
- ఉగ్రవాదంపై పోరాడాలని డాక్టర్ హసన్ రౌహానీ పిలుపు

న్యూఢిల్లీ : పొరుగు దేశాలు పచ్చగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్షించారు. ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ హసన్ రౌహానీతో ద్వైపాక్షిక చర్చల అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. భారత్–ఇరాన్ మధ్య 9 ద్వైపా క్షిక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ప్రధాని మోడీ, రౌహానీ సమక్షంలో ఎంఓయూలను ఇచ్చిపుచ్చుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ ఇరాన్, భారతదేశం పరస్పరం మిగతా 6లో



మోడీతో ఆర్థిక వ్యవస్థ

నాశనం

మోడీపై విరుచుకుపడిన కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్

- నీరవ్ మోడీ చేసిన మోసాలకు బాధ్యత ఎవరిదో చెప్పాలి
- దేశం నుంచి డబ్బును నీరవ్ మోడీ తీసుకెళ్లిపోయారు
- బ్యాంకుల్లో సొమ్ము భద్రంగా ఉంటుందని మోడీ చెప్పారు
- రూ. 22,000 కోట్ల కుంభకోణం జరిగితే నోరెందుకు మెదపరు?
- ఆయన స్నేహితులు, వ్యాపారవేత్తలు బ్యాంకులను దోచేస్తున్నారు

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనా శనం చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. పరీక్షలకు ఎలా హాజరవ్వాలో గంటలపాటు నరేంద్ర మోడీ విద్యార్థులకు బోధిస్తున్నారని, అయితే నీరవ్ మోడీ చేసిన మోసాలకు బాధ్యత ఎవరిదో చెప్పడం లేదని ఆరోపించారు. దేశం నుంచి డబ్బును నీరవ్ మోడీ తీసుకెళ్ళిపోయారన్నారు. నరేంద్ర మోడీ రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసి, ప్రజల సొమ్మును బ్యాంకుల్లో వేయించారన్నారు. బ్యాంకుల్లో సొమ్ము భద్రంగా ఉంటుందని నరేంద్రమోడీ చెప్పారన్నారు. కానీ రూ.22,000 కోట్ల కుంభకోణం జరిగితే కనీసం ఒక్క మాట అయినా మాట్లాడటం లేదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థనను నరేంద్ర మోడీ సర్వ నాశనం చేశారని విమర్శించారు. ఆయన స్నేహితులు, వ్యాపారవేత్తలు బ్యాంకుల నుంచి దోచుకుపోతూ ఉంటే చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. దేశ ఆర్థిక వ్యవస్థను భ్రష్ట పట్టిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. దేశం నుంచి డబ్బును దోచుకెళ్లిన నీరవ్ మోడీ గురించి ప్రధాని ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. అందుకు ఎవరు బాధ్యులో చెప్పాలన్నారు.

నేడే త్రిపుర ఎన్నికల సమరం


11లో

- అసెంబ్లీ ఎన్నికల సమరానికి సర్వం సిద్ధం
- 60 అసెంబ్లీ స్థానాల్లో 59 స్థానాలకు పోలింగ్
- అధికార సీపీఎం 57 స్థానాల్లో పోటీ
- 51 స్థానాల్లో బీజేపీ పోటీ
- కాంగ్రెస్ ఒంటరిగానే 59 స్థానాల్లో పోటీ
- సీపీఎంకు గట్టి పోటీ ఇవ్వనున్న బీజేపీ
- త్రిపుర ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో దిగ్గజాలు
- అధికార పార్టీనుద్దేశించి మోడీ విమర్శలు

మెక్సికోను వణికించిన భూకంపం



- భూకంప లేఖినిపై తీవ్రత 7.2గా నమోదు
- ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో భయభ్రాంతులు
- రోడ్లమీదకు పరుగులు తీసిన ప్రజలు
- మెక్సికో సిటీలోని పలు భవనాలు ధ్వంసం
- ఎటువంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు
- ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని అధికారుల వెల్లడి

వివరాలు 11లో

అన్యాయాన్ని సహించం


- హక్కుల కోసం రాజీపడే ప్రసక్తే లేదు
- పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందే
- కేంద్రం ఏం ఇచ్చిందో చర్చకు సిద్ధం
- కాకానిలో జేఎన్‌టీయు భవనాలకు శంకుస్థాపన
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



(గుంటూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : హేతుబద్ధత లేని విభజనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా నష్టపోయిందని, తెలుగు జాతికి అన్యాయం జరిగితే ఊరుకోబోమని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. రాష్ట్రానికి న్యాయం చేయాలనే బీజేపీతో ఆ రోజు పొత్తుపెట్టుకున్నట్టు తెలిపారు. శనివారం ఆయన గుంటూరు జిల్లా కాకాని వద్ద రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న జేఎన్టీయూ భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం జేఎన్టీయూ భవనాల నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ విభజన హామీలను నెరవేర్చాలని కోరుతూ తాను 29 సార్లు ఢిల్లీకి వెళ్లినా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సరైన కేటాయింపులు లేవన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాల్సిందేనని డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సమానంగా ఎదిగేవరకు న్యాయం చేయాలని కోరారు. ఆ రోజు ఇచ్చిన హామీలన్నంటినీ నెరవేర్చాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నట్టు పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌కు మిగతా 2లో

డెడ్‌లైన్ గుబులు!

- హోదాపై వైసీపీ డెడ్‌లైన్‌తో టెన్షన్
- అమరావతికి రూ.1600 కోట్లు ఇచ్చాం ఏం చేశారు?
- ఏపీకి ఇంకా కేంద్రం ఏం బాకీ ఉందో చెప్పాలి
- హామీల్లో ఎన్ని అమలు చేశారో పవన్‌ను అడుగుతానంటున్న సోము వీర్రాజు
- సామాజిక మాధ్యమాల్లో పార్టీలవార్





(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) 'విభజన హామీలపై రాజకీయపార్టీలు పెడుతున్న డెడ్‌లైన్లతో కేంద్రం తలపట్టుకుంటోంది. ప్రత్యేక హోదాతోపాటు రైల్వేజోన్ ప్రధాన అంశాలతో పాటు మొత్తం 19 హామీలు తీర్చాలని అధికార పార్టీ నేతలు పట్టుబడుతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఏడాది ఉన్న సమయంలో తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో రాజకీయ పార్టీలు కేంద్రంపై పోరుకు సిద్ధమయ్యాయి. ఇన్నాళ్లూ మౌనంగా ఉన్న మిగతా 2లో

హోదా కోసం ఉద్యమం ఉద్ధృతం

- జగన్‌కు మద్దతు తెలిపిన ఏలూరు న్యాయవాదులు
- వైఎస్ఆర్‌సిపి ఎంపిల రాజీనామా ప్రకటన సాహసోపేతం
- న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తామని జగన్ హామీ
- జగన్‌ను చూసేందుకు ఆశక్తి కనబరిచిన మహిళలు
- నాలుగు విడుతలలో డ్వాక్రా రుణాలు మాఫీ
- 3 వేల కోట్లతో 3వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి



కందుకూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర 90వ రోజుప్రకాశం జిల్లాలోని బంగారక్కపాలెం నుంచి ప్రారంభమై పోకూరు వద్ద ముగిసింది. శనివారం ఉదయం ప్రారంభమైన యాత్ర వలేటివారిపాలెం మండలంలోని గాంధీనగర్, మిగతా 6లో

టీడీపీ అంటే తెలుగు డ్రామా పార్టీ

కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్



తిరుపతి, మేజర్‌న్యూస్ : టీడీపీ అంటే తెలుగు డ్రామా పార్టీ అని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత జైరాం రమేష్ మండిపడ్డారు. విభజన చట్టంలోని ఒక అంశాన్ని కూడా అమలు చేయలేకపోతున్నారని బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం మిగతా 6లో

అంతా ఇంతే!



ఇవాళ్టితో అచ్చేదిన్ ఎవరిదో తేలిపోతుంది సార్

వారం రోజుల్లో నిజాలు వెల్లడిస్తాం: జేపీ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్ర విభజన హామీలను సంయుక్త నిజనిర్ధారణ కమిటీ అధ్యయనం చేసి వివరాలను ప్రజల ముందు పెడుతుందని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ అన్నారు. హోటల్ దస్‌పల్లాలో జరిగిన జేఎఫ్‌సీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని ఇప్పటికే వివరాలు అడిగామని, అవి వచ్చాక ప్రకటన చేస్తామన్నారు. అధికారిక కేటాయింపులు, హామీల అమలుపై కేంద్రం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పద్మనాభయ్య, ఐవైఆర్ కృష్ణారావు, చంద్రశేఖర్‌లతో కమిటీ ఏర్పాటుచేసినట్టు చెప్పారు. రేపటి సమావేశాన్ని పద్మనాభయ్య ఏర్పాటు చేస్తారని తెలిపారు. వెనకబడిన ప్రాంతాలు, పోలవరం, ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని అంశాలపై అధ్యయనం చేసి వారంలోగా వాస్తవాలను ప్రజలముందు ఉంచుతామన్నారు. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాల కోసమే జేఎఫ్‌సీ పనిచేస్తుందని స్పష్టంచేశారు.

ఉప్పల్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన సదస్సు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో భాగంగా ఉప్పల్ స్టేడియంలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. మనం మారుదాం.. మన నగరాన్ని మారుద్దాం నినాదంతో బహిరంగ సభను నిర్వహించారు. సుమారు 30 వేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త వేరు చేయటం ద్వారా కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, మహేందర్ రెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్‌పై ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. రచ్చరవి తదితర కళాకారులతో కలిసి మంత్రి నాయిని ఆడిపాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమంలో భారీ కేక్‌ను కట్ చేసి నేతలు సంబురాలు చేసుకున్నారు. రచ్చరవి డ్యాన్స్‌కు మంత్రి నాయిని స్టెప్పులేశారు.

నవ్యాంధ్రలో మెగా పారిశ్రామిక క్లస్టర్

- అనంతపురం నుంచి కృష్ణపట్నం వరకు ఏర్పాటు
- మూడున్నరేళ్లలో 1817 పరిశ్రమలు
- రూ.14.26 లక్షల కోట్లు పెట్టుబడులు
- ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అనంతపురం నుంచి కృష్ణపట్నం వరకు తమిళనాడు తరహా అతి పెద్ద ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటవుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. చిత్తూరు జిల్లాలోని ఎలక్ట్రానిక్ క్లస్టర్ మొదలుకొని, అనంతపురం జిల్లాలోని ఆటోమొబైల్ పరిశ్రమ వరకు రానున్నకాలంలో దేశంలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా అవతరిస్తుందని తెలిపారు. తమిళనాడులోని ఇండస్ట్రియల్ క్లస్టర్ అత్యధిక వృద్ధితో దేశంలోనే ముందుందని, దాన్ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో పారిశ్రామిక క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర మంత్రులు కళా వెంకట్రావు, పి. నారాయణ, లోకేశ్, పితాని సత్యనారాయణలతో కలిసి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటికే ఇసుజు, భారత్ ఫోర్జ్, అపోలో, కియా, హీరో వంటి దిగ్గజ ఆటోమొబైల్ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయని, ఒకవైపు హీరో, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు, మరోవైపు కియా వంటి సంస్థల ఏర్పాటుతో రాయలసీమ ప్రాంతం దేశంలోనే అత్యుత్తమ ఆటోమొబైల్ క్లస్టర్‌గా రూపుదిద్దుకోబోతోందని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో చెప్పారు. కియా మోటార్స్ అనుబంధ సంస్థలు 18 యూనిట్ల స్థాపనకు సిద్ధంగా ఉన్నాయని అధికారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సంస్థలన్నీ కలిసి మొత్తం 761.2 మిలియన్ యూఎస్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్నాయని, మొత్తం 6,799 మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయని చెప్పారు. రాష్ట్రంలో నెలకొల్పే పరిశ్రమలలో 80శాతం స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించేలా నిబంధనలు విధించి వాటిని పటిష్టంగా అమలు చేయాలని, ఆయా పరిశ్రమల అవసరాల మేర రాష్ట్రంలోని యువతకు తగిన నైపుణ్య శిక్షణ అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రోత్సాహకాల కాల వ్యవధిని 20 నుంచి 25 ఏళ్లకు పెంచే ప్రతిపాదనపై సమావేశంలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త ట్యాక్స్ నిబంధనల కారణంగా సాఫ్ట్ లోన్ బదులుగా రీఫండ్ విధానాన్ని అనుసరించాలనే ప్రతిపాదనను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. సౌత్ కొరియాను అన్ని అంశాలలో బెంచ్ మార్కుగా తీసుకోవాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. వరల్డ్ బ్యాంక్ డూయింగ్ బిజినెస్ ప్రమాణాలకు అనుగుణంగా బిజినెస్ రిఫామ్స్ యాక్షన్ ప్లాన్-2017ను ఉన్నతీకరించి ఏపీ ర్యాంకును విశాఖ సీఐఐ సదస్సులో సగర్వంగా ప్రకటించుకుందామని చెప్పారు.

రూ.400 కోట్లతో టెక్స్‌టైల్స్ పరిశ్రమ

చిత్తూరు జిల్లాలో 150 ఎకరాలలో రూ.400 కోట్ల పెట్టుబడులతో అరవింద్ ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్స్ అండ్ గార్మెంటింగ్ యూనిట్‌ను నెలకొల్పుతున్నారు. ఈ యూనిట్ ఏటా రూ.1000 కోట్ల ఎగుమతులు చేయగలదని అంచనా. ఈ పరిశ్రమ స్థాపనతో గార్మెంటింగ్ పరిశ్రమలో 8000 మందికి, టెక్స్‌టైల్స్‌లో 7వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. ఏపీ టెక్స్‌టైల్ అండ్ అపెరల్ పాలసీ 2015-20 ప్రకారం దీనిని మెగా ప్రాజెక్టుగా గుర్తించారు. అనంతపురం జిల్లా పాలసముద్రంలో 2 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్లతో సాయిదివ్య అపెరల్స్ అండ్ ఫ్యాషన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి నాటికి వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. 2వేల మందికి ఇందులో ప్రత్యక్షంగా, 600 మందికి పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో నాచు కార్పొరేషన్ స్టీల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ డీఐ పైప్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం రూ.1033.22 కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. 161.16 ఎకరాల విస్తీర్ణంలో ఈ పరిశ్రమ ఏర్పాటు కానున్నది. ఇందులో 800 మందికి ప్రత్యక్షంగా, 1200 మందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. భూమి కేటాయించిన 30 మాసాలలోపు ఈ యూనిట్ వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. మోహన్ స్పిన్‌టెక్స్ ఇండియా లిమిటెడ్ కృష్ణాజిల్లాలో మెగా టెక్స్‌టైల్స్ ప్రాజెక్టును రూ.289.20 కోట్లతో ఏర్పాటు చేస్తుంది. దీనిద్వారా 2750 మందికి ప్రత్యక్షంగా, 8 వేల మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి. శ్రీసిటీలో లెర్రిస్ సోలార్ టెక్నాలజీ సంస్థ సోలార్ సెల్స్, మాడ్యుళ్లను తయారు చేసే యూనిట్‌ను రూ.1500 కోట్లతో నెలకొల్పనున్నది. దీని వల్ల వెయ్యిమందికి ఉపాధి కలుగుతుంది. ఎల్ఈడీ టీవీలు, వాషింగు మిషన్లు, ఎల్ఈడీ లైట్లను తయారీ కేంద్రాన్ని చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా సంస్థ సన్నద్ధమైంది. దీనికోసం సంస్థ రూ.150 కోట్ల పెట్టుబడి పెడుతోంది. 1500 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది.

రెండున్నర వేల ఎకరాల్లో సౌత్ కొరియా టౌన్‌షిప్

రాష్ట్రంలో ఏర్పాటు చేసే దక్షిణ కొరియా టౌన్‌షిప్ కోసం రెండున్నర వేల ఎకరాలు కేటాయించే అంశంపై సమావేశంలో చర్చించారు. సౌత్‌కొరియా ఇన్వెస్టుమెంట్ క్లస్టర్ పేరుతో వ్యవహరిస్తారు. ఈ సిటీ దేశానికే రోల్ మోడల్‌గా ఉండాలని ముఖ్యమంత్రి సమావేశంలో ఆదేశించారు. ఈ మూడున్నర ఏళ్లలో 18 శాఖలకు సంబంధించి 1817 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయి. వీటి విలువ రూ.14,25,908 కోట్లు. ఈ పరిశ్రమలతో మొత్తం 33,28,580 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కినట్టయ్యింది. వీటిలో 543 సంస్థలు ఉత్పత్తిని ఇప్పటికే ప్రారంభించగా, మరో 19 కంపెనీలు ఉత్పత్తి దశలో ఉన్నాయి. 49 ప్రాజెక్టులకు యంత్రసామగ్రి బిగింపు దశలో, 184 పరిశ్రమలు నిర్మాణదశలో ఉన్నాయి. మరో 48 యూనిట్లు త్వరలో శంకుస్థాపన చేసుకోనున్నాయి. 975 పరిశ్రమలు నిర్మాణదశకు చేరువలో ఉన్నాయి.

సోము వీర్రాజు వ్యాఖ్యలు శుద్ధ అబద్ధం

టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు



విజయవాడ, సూర్య ప్రతినిధి : టీడీపీ-బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యలకు టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా కౌంటర్ ఇచ్చారు. ఏపీకి కేంద్రం సాయంపై సోము వీర్రాజు వ్యాఖ్యలు శుద్ధ అబద్ధమని, అంతేకాకుండా ఏపీలో బీజేపీ ఒంటరిగా ఎప్పుడు ఎదగలేదని ఆయన అన్నారు. భవిష్యత్‌లో బీజేపీ ఎదుగుతుందని అనుకోవడం వాళ్ల అత్యాశేనని బోండా ఉమా వ్యాఖ్యానించారు. సోము వీర్రాజు ఒంటరిగా రాజమండ్రిలో పోటీ చేస్తే కౌన్సిలర్‌గా కూడా గెలవలేరని ఎద్దేవా చేశారు. 2009 ఎన్నికల్లో ఆయన ఎంపీగా పోటీ చేస్తే 15 లక్షల ఓట్లకు కేవలం 7వేల ఓట్లు మాత్రమే వచ్చాయని బోండా ఉమా గుర్తు చేశారు. ఏపీకి అన్ని ఇచ్చాం, ఇన్ని ఇచ్చామని చెబుతున్నారని, 2016లో అరుణ్ జైట్లీ ప్రకటించిన ప్యాకేజీలో ఒక్క రూపాయి అన్న రాష్ట్రానికి వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. వెనుకబడిన జిల్లాలకు బుదేల్ ఖండ్, కలహండి ప్యాకేజీ తరహాలో ఇస్తామన్నారని అవన్నీ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. రూ.24వేల కోట్లకుగానూ కేంద్రం కేవలం రూ.1050 కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. రాష్ట్ర రాజధానికి రైతులు రూ.50వేల కోట్లు విలువ చేసే భూమి ఇస్తే బీజేపీ రూ.1500కోట్లు ఇచ్చిందని బోండా ఉమా అన్నారు. వాటితో ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మాణం ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. వ్యక్తిగత ఎజెండాతోనే సోము వీర్రాజు పని చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ టీడీపీని మోసం చేసిందని అయిదు కోట్ల ప్రజలు అంటున్నారని, వారికి సోము వీర్రాజు సమాధానం చెప్పాలని బోండా ఉమా డిమాండ్ చేశారు. కాగా ఏపీ రాజధాని నిర్మాణం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం..రూ.16వేల కోట్లు ఇచ్చిందని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం కడియం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొట్లాడి సాధించిన తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అతి తక్కువ కాలంలో అతి వేగంగా అభివృద్ధి సాధించిన రాష్ట్రంగా, సంక్షేమంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపిన అలుపెరుగని కృషివలుడు కేసీఆర్ అన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను ఇష్టపడి అభివృద్ధి చేసుకోవాలని పదే, పదే చెప్పే సీఎం కేసీఆర్ ఇక్కడి మానవ వనరుల అభివృద్ధికోసం విద్యారంగాన్ని సమూలంగా మార్చే మార్గదర్శనం చేస్తూ మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నందుకు ఆయనకు ఎప్పటికి రుణపడి ఉంటామన్నారు. సీఎం కేసీఆర్ ఆశించినట్లు తెలంగాణ విద్యారంగాన్ని దేశంలో అందరూ ప్రశంసించే విధంగా అత్యంత నాణ్యమైన విద్యగా, ఇక్కడ చదువుకున్న ప్రతి విద్యార్థి ప్రపంచంలో తలెత్తుకునే విధంగా తీర్చిదిద్ది ఆయనకు నిజమైన జన్మదిన కానుకగా అందిస్తామన్నారు.

చంద్రబాబు చూస్తూ కూర్చున్నారు

మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత ధర్మాన

హైదరాబాద్, మేజర్ న్యూస్: నాలుగేళ్లుగా ఏపీకి అన్యాయం జరుగుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు చూస్తూ ఊరుకున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. చట్టసభల సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేంద్రానికి ఎలా తాకట్టు పెడుతారని ఆయన చంద్రబాబును నిలదీశారు. నాలుగేళ్లు కేంద్రంలో భాగస్వామిగా ఉండి ఇప్పుడు బీజేపీతో తెగదెంపులు చేసుకోవాలని చంద్రబాబు చూస్తున్నారని విమర్శిం చారు. ఇప్పుడు ఎన్నికల సంవత్సరం కావడంతో చంద్రబాబు లీకులు ఇస్తున్నారని, ప్రజలు ప్రత్యేక హోదా కోసం ఎదురుచూస్తున్నా చంద్రబాబుకు ఆ విషయం పట్టడం లేదని విమర్శించారు.



వచ్చే ఎన్నికలలో అన్ని పార్టీలు బిసిలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలి

- బిసిలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి
- పార్లమెంట్‌లో బిసి బిల్లుకై ఐక్యం పోరాడాలి
- హక్కుల సాధనకై బంద్‌లు, రాస్తారోకోలు, మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలి
- బిసి సంఘాల సమావేశంలో బిసి ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య పిలుపు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు 50శాతం టికెట్లు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు చట్టసభలలో 50శాతం రిజర్వేషన్లు పెట్టకపోతే యుద్ధమే జరుగుతుందని హెచ్చరించారు. శనివారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో జరిగిన బిసి సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన దేశం పేరుకే ప్రజాస్వామ్య దేశమని తెలిపారు. అత్యధిక జనాభా గల బిసిలను ఏరంగంలోనూ వాటా ఇవ్వకుండా అన్యాయం చేశారని చెప్పారు. బిసి కులాలు పార్టీలకతీతంగా రాజ్యాధికారం సాధించే దిశగా చేసే ఐక్య పోరాటానికి అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా టీఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజేపి, తెలుగుదేశం పార్టీలు బిసిలకు 50శాతం టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని పోరాడి సాధించుకోవడానికి ఇదే సరియైన సమయమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయానా బిసి సామాజిక వర్గానికి చెందినందున మనం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తే సత్ఫలితం ఉంటుందన్నారు. రాస్తారోకోలు, బంద్‌లు జరిపి మిలిటెంట్ పోరాటాలు చేస్తే కేంద్రప్రభుత్వం దిగివచ్చి బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు పెడుతారని, అందుకోసం బిసిలు తెగించి పోరాటం చేయాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోపు బాలరాజు యాదవ్ మేడ్చెల్ జిల్లా కన్వీనర్‌గా ఎంపిక చేసినట్లు కృష్ణయ్య ప్రకటించారు. ఈ సమావేశంలో డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, సి.రాజేందర్, గుజ్జ రమేష్, కృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలలో టీఆర్ఎస్ గుణపాఠం తప్పదు : కె.లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను పట్టించుకోని టీఆర్ఎస్ సర్కార్‌కు వచ్చే ఎన్నికలల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు ఇలా అన్ని వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయని చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తన ఇష్టానుసారంగా పరిపాలిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురువుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆందోళన చేపట్టిన రైతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదేనని చెప్పారు.టీఆర్ఎస్‌పై ప్రజలు విశ్వసనీయత చూపడం లేదని, బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మోసం చేస్తోందని లక్ష్మణ్ ఆరోపించారు. అలాగే బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తెలంగాణపై దృష్టి పెట్టారని, 2019లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణకు సిఫార్సు చేస్తే తాము బిల్లు పాస్ చేస్తామని లక్ష్మణ్ వెల్లడించారు.

కేసీఆర్‌కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

- రాష్ట్రపతి, ప్రధానితో పాటు ప్రముఖుల శుభాకాంక్షలు
- కోలాహలంగా ప్రగతిభవన్
- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జన్మదిన వేడులు
- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- అనుమతించని పోలీసులు
- పోలీసులతో పార్టీ ముఖ్యనేతల వాగ్వివాదం
- అనుమతికోసం పడిగాపులు
- భారీగా ట్రాఫిక్‌జాం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతిభవన్‌లోని మైసమ్మ అమ్మవారి దేవాలయంలోఓ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఫోన్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, గవర్నర్ నరసింహన్, మహారాష్ట్ర గవర్నర్ విద్యా సాగర్ రావు, బీహార్ గవర్నర్ సత్యపాల్‌మాలిక్, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, చత్తీస్‌ఘడ్ సీఎం రమన్‌సింగ్, కేంద్ర మంత్రులు ప్రకాశ్‌నడ్డా, ప్రతిపక్షనేత జానారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ర్యాగ కృష్ణయ్య, మా సభ్యులు సినీనటుటు ఆర్.నారాయణమూర్తి, నరేశ్, పరుచూరి తదితరులతోపాటు ఎంపీ జ్యోతిరాతిధ్యసింధియా తదితరులు సీఎం కుపుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ ముఖ్యనేతలు తరలిరావడంతో ప్రగతిభవన్‌తో పాటు ప్రగతిభవన్ చుట్టూర ఉన్న రహదారులన్నీ కొలాహలంగా మారాయి. ప్రగతిభవన్‌కు చెందిన అధికారులు, నేతల నుంచి పిలుపు వచ్చిన వారినే ప్రగతిభవన్‌లోపలికి అనుమతించారు. ముఖ్యంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కొంతమంది ఎమ్మెల్సీలు మాత్రమే ప్రగతి భవన్‌లోపలికి వెళ్లి సీఎంను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇతర ముఖ్య నేతలనెవరిని సీఎం భద్రతాసిబ్బంది లోపలికి అనుమతించకపోవడంతో పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. కొంతమంది మహిళా నేతలు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ ఎత్తున పార్టీ ముఖ్యులు, కార్యకర్తలు రావడంతో ట్రాఫిక్‌జాం అయ్యింది. సీఎంకుఆయన కుటుంబ సభ్యులు శుభా కాంక్షలు తెలిపారు. కుమారుడు, ఐటీ శాఖా మంత్రి కె తారక రామరావు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలంటూ ఆకాంక్షించారు. కేసీఆర్ కుమార్తె, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత సింద్రాబాద్ మహంకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పాల్గొన్నారు. సీఎం పుట్టినరోజు సందర్భంగా పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కొంతమంది నేతలు దేవాలయాలలో ప్రత్యేక పూజల నిర్వహిస్తే, మరి కొంతమంది నేతలు అన్నదానం, చీరలు, బట్టలను నిరుపేదలకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలపై అక్కడి ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఏపీలోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.గుంటూర్ జిల్లా తెనాలిలో కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమాని ఖాదీర్.. పట్టణంలో పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసి.. కేక్ కట్ చేశారు.ప్రత్యేక రాష్ట్రం కోసం రాజీలేని పోరాటం చేసి.. తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆంధ్రా నేతలు ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూడాలని కోరుకున్న వరంగల్ కు చెందిన 11 ఏండ్ల విగ్నేష్ కోరిక నెరవేరింది. కేసీఆర్ తన పుట్టిన రోజున స్వయంగా విగ్నేష్ ను ప్రగతి భవన్ ఆహ్వానించారు. సీఎం ఆహ్వానం మేరకు తల్లిదండ్రుల తోడుతో ప్రగతి భవన్ చేరుకున్న విగ్రేష్ ను ముఖ్యమంత్రి పలుక రించారు. షేక్ హ్యాండ్ ఇచ్చి బాబులో హుషారు నింపారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాలుడి వైద్య ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు.



మీ కూతురుగా పుట్టడం నా అదృష్టం : కవిత

తన తండ్రి సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా.. హ్యాపీ బర్త్‌డే డియర్ ఫాదర్ అంటూ టీఆర్ఎస్ ఎంపీ కవిత ట్వీట్ చేశారు. మీ అనుచరురాలిగా ఉండటం గర్వకారణమని, మీ కూతురుగా పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని కవిత పేర్కొన్నారు.కేసీఆర్ జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఇంద్రకరణ్ రెడ్డిలు దర్శించుకున్నారు.



అనంతరం ఆయుష్ హోమంలో వీరు పాల్గొన్నారు.

వీరాధి వీరుడు అతడు:కేటీఆర్: వీరాధి వీరుడు అతడు.. విజయానికి బావుట అతడు.. ఆవేశపు విల్లంబతడు.. ఆలోచన శిఖరంబతడు.. తలవంచని యోధుడు అతడు.. అభయానికి బాసట అతడు.. జనహితమే అభిమతమై సాగుతున్న గౌతముడు.. అంటూ తెలంగాణ మంత్రి కేటీఆర్ తన తండ్రి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి గొప్పగా చెప్పారు. నేడు సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆయనకు కేటీఆర్ వినూత్నంగా శుభాకాంక్షలు తెలియజేశారు.పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న.. ఆయురారోగ్యంతో ఎప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను అని కేటీఆర్ ట్విటర్‌లో పోస్టు చేశారు. వీరితో పాటు రాష్ట్ర మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర పార్టీ ముఖ్యులు సీఎంను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం వచ్చిన వారంద రిని ప్రగతిభవన్‌కు అనుమతించడంతో సీఎం వారికి అభివాదం చేస్తూ ప్రసంగించారు.

ప్రత్యేకంగా పాట: కేసీఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక వీడియో పాటను రూపొందించారు. దాదాపు 18 మంది టాలీవుడ్ గాయకులు ఈ పాటను పాడారు. వీరాధి వీరుడు అతడు.. అంటూ సాగే ఈ పాట అందరినీ ఆకట్టుకుంటోంది. కేసీఆర్ తీసుకొచ్చిన పలు అభివృద్ధి పథకాల గురించి ఈ పాటలో చక్కగా వివరించారు. ఈ వీడియో సాంగ్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి వంటి చారిత్రాత్మక పథకాలతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే సీఎం పది కాలాలు చల్లగా ఉండాలన్నారు. ఇంకా అనేక సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు.

సీఎం జన్మదినం సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన...

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ స్టేడియంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు, మహేందర్‌రెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్‌తోపాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రులు తెలంగాణ ప్రభుత్వాన్ని ఎక్కడా ప్రశంసించలేదు : బీజేపీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్రమంత్రులు..రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడా ప్రశంసించిన సందర్భాలు లేవని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి.సుభాష్ స్పష్టం చేశారు. టీఆర్ఎస్ పార్టీ మైండ్ గేమ్‌తో పత్రికలకు కొన్ని విషయాలు చెప్పి, కేంద్ర మంత్రులు ప్రశంసించినట్లుగా చెప్పడాన్ని పత్రికలు యదావిధిగా ప్రచురించడం సరియైంది కాదన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎస్.ప్రకాష్‌రెడ్డి, కె.నరేష్‌లతో కలిసి సుభాష్ మీడియాతో మాట్లాడారు. మీడియా ముందు, పార్లమెంట్‌లో గానీ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశంసించిన సందర్భాలు ఎక్కడైనా ఉంటే వాటిని రాష్ట్ర ప్రభుత్వం నిరూపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించినట్లుగా మీడియాలో రావడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. కేంద్రమంత్రితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రమే ఉన్న సందర్భంలో ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ మిడియాలో కేంద్రమంత్రి ప్రశంసించినట్లుగా రావడం సరియైంది కాదన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి పోరాటాలు చేస్తుంటే.. అది ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు చౌకబారు విమర్శలు చేస్తున్నారని చెప్పారు. ప్రజాసమస్యలపై తమ పార్టీ పోరాటాలు చేస్తుందని, దీంతో ఎక్కడ ప్రజాభిమానం చూరగొంటుందనే అక్కసుతో కాంగ్రెస్ తన శాడిజాన్ని ప్రదర్శిస్తోందని అన్నారు. కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు హేయనీయం అని రాజకీయ పరిపక్వత లేని వ్యక్తిగా ఆయన మోదీపై, బీజేపీ పై విమర్శలు చేయడం దారుణం అన్నారు. పొన్నం వ్యాఖ్యలను తమ పార్టీ ఖండిస్తుందని ఎన్‌వి.సుభాష్ తెలిపారు.

‘అమరావతికి ఇచ్చిన రూ.1600 కోట్లు ఏం చేశారు?’

శ్రీకాకుళం,సూర్యప్రతినిధి: అమరావతికి ఇచ్చిన రూ1600కోట్లు ఏంచేశారు టీడీపీపై బీజేపీ ఏపీ ఫైర్ బ్రాండ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏపీకి ఇవ్వాల్సినదంతా కేంద్ర ప్రభుత్వం ఇచ్చేసిందని, ఇంకేం బాకీ ఉన్నామో చంద్రబాబే చెప్పాలంటూ వ్యాఖ్యానించారు. విభజన బిల్లు అమలు గడువు 2022 వరకు ఉంటే, నాలుగేళ్లలోనే ఉద్యమాన్ని తీసుకొస్తారా? రాజధాని అమరావతి లో కేవలం నాలుగు నిర్మాణాలకు మాత్రమే కేంద్రం ప్రభుత్వం సాయం చేసేలా విభజన చట్టంలో ఉందని అన్నారు. నిధులు సాధించడంలో తానే నెంబర్ వన్ అని అంటున్న చంద్రబాబు, ఇప్పుడు ఎందుకు యూ టర్న్ తీసుకున్నారని అన్నారు. ఏపీలో రాష్ట్రంలో మేం ఎదుగుతామని టీడీపీకి భయం పట్టుకుందని అన్నారు. ఏపీకి అన్యాయం జరిగిందంటూ రాజీనామాలు చేస్తామంటున్న టీడీపీ, వైసీపీలు డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. టీడీపీతో పొత్తు వద్దని తాము అనడం లేదని, చెప్పినవన్నీ చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు. టీడీపీ మిత్రపక్షంగా ఉంటూ తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వెనుకబడ్డ ఏడు జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం 30 శాతం రాయితీ ఇచ్చిందని అన్నారు. మరి, వెనుకబడిన జిల్లాలకు టీడీపీ ఏం చేసిందని ప్రశ్నించారు. మేమిచ్చిన రాయితీతో ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేశారని, దీనిపై సీఎం చంద్రబాబు సంజాయిషీ ఇవ్వాలని, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేసిందో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అడుగుతా అని వీర్రాజు పేర్కొన్నారు. ఈ నాలుగేళ్లలో 60 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. మొత్తాన్ని రైతు రుణమాఫీ పేరుతో ఖర్చుచేసి, అభివృద్ధిని పక్కన పెట్టారని మండిపడ్డారు. వెనుకబడిన జిల్లాలకి రూ.1050 కోట్లు పారిశ్రామిక రాయితీ కేటాయించామని, అయితే వాటిని ఒక్క పరిశ్రమకైనా ఆ నిధులు కేటాయించారా అని ప్రశ్నించారు నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ ఏదని అడిగారు. టీడీపీ మీడియా ద్వారా రాష్ట్ర ప్రజల ముందు జీజేపీని దోషిని చేసే ప్రయత్నం చేస్తుందన్నారు.

ఢిల్లీకి వెళ్లాలా... వద్దా...!

- కేంద్రం నుంచి ఏపీకి పిలుపు
- ఢిల్లీ నుంచి ఏపీకి వర్తమానం
- ప్రారంభోత్సవ ప్రాజెక్టులపై ఆరా
- పీఎంవో నుంచి సమాచారం
- రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం న్యాయంపై స్పష్టత కోరే యోచన
- 21న పీఎంఓ కీలక భేటీ
- ఢిల్లీకి రావాలని ఏపీ అధికారులకు మరోసారి పిలుపు

(అమరావతి నుంచి ‘సూర్య’ ప్రధాన ప్రతినిధి): ‘కేంద్రప్రభుత్వం విభజన హామీలపై కాక రేగుతుండడంతో ఆ సెగ చల్లార్చేపనిలో కేంద్ర పడింది. పెండింగ్ ప్రాజె క్టులకు నిధుల కేటాయింపుతోపాటు ఇతర సమస్యలను చర్చించేందుకు అన్ని వివరాలతో ఈనెల 21వ తేదీన ప్రధాన మంత్రి కార్యాలయానికి రావాలని ప్రభుత్వానికి సమాచారం వచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై వెళ్లాలా..వద్దా..అన్న మీమాంసలో ఉంది...ఇప్పటికే మిత్రధర్మం పేరుతో మౌనంగా ఉన్నా ఇంకా రెచ్చగొడుతున్న బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై టీడీపీ, బీజేపీ నేతల మాటల యుద్ధాలు కొనసాగు తున్నాయి. ఈ పరిస్థితుల్లో చేయిదాటేదాకా ఆగడం కన్నా ముందుగానే మేల్కొనడం మంచిదన్న భావనలో కేంద్రం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.’ ఆంధ్రప్రదేశ్ అధికారులకు కేంద్రం నుంచి మరోసారి కబురువచ్చింది. ఇచ్చిన నిధులు, విభజన హామీల వివరాలతో ఈనెల 21న రావాలని ఢిల్లీ నుంచి ఆదేశాలు అందాయి. 21, 22 రెండు రోజులూ సమావేశాలు ఉంటాయని సమాచారం పంపారు. కేంద్ర సంస్థల నిర్మాణానికి నిధులు, కడప ఉక్కు కర్మాగారం, తాజా పరిస్థితికి సంబంధించిన పత్రాలతో రావాలని ఆదేశించారు. దీంతో సోమవారం సాయంత్రంలోగా నివేదిక సిద్ధం చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సాయంపై సమరం సాగుతున్న సమయంలో మిత్రపక్షాలైన టీడీపీ, బీజేపీ మధ్య రాజకీయ నిప్పు రాజుకుంటున్న తరుణంలో ఢిల్లీ నుంచి రాష్ట్రానికి అనూహ్యమైన వర్తమానం అందింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మీ రాష్ట్రానికి రావాలనుకుంటున్నారు. ప్రధాని స్థాయిలో ప్రారంభించాల్సిన, శంకుస్థాపన చేయాల్సిన పథకాలు, ప్రాజెక్టులు ఏవైనా సిద్ధంగా ఉన్నాయా? ఆ వివరాలు చెప్పండి అంటూ సర్కారుకు సమాచారం వచ్చింది. ప్రస్తుత సమయంలో ప్రధాని మోదీ రాష్ట్రంలో పర్యటించాలని భావిస్తుండటం, అదికూడా నేరుగా ప్రధాని కార్యాలయం నుంచే ప్రతిపాదన రావడం ఆసక్తి రేకెత్తిస్తోంది! రాష్ట్ర ప్రజల్లో, ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తి అగ్నిని చల్లార్చేలా తగిన ప్రతిపాదనలతో వస్తారా? పర్యటన సందర్భంగా వాటి గురించి ప్రకటిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు బడ్జెట్ సన్నాహక సమావేశంలో ఉండగా ఢిల్లీ నుంచి అందిన సమాచారాన్ని అధికారులు తెలియచేశారు. ఒకవేళ ప్రధానమంత్రి వస్తే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యే (మార్చి 5)లోనె ముందు వస్తారా? తర్వాత వస్తారా? అన్నది తేలాల్సి ఉంది. అయితే 5వ తేదీలోపే ప్రధాని వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కాగా ప్రధాని పర్యటన ప్రతిపాదనపై రాష్ట్రం ఆచితూచి వ్యవహరిస్తోంది. గతంలో అమరావతి రాజధాని శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ప్రధాని మట్టి-నీళ్లు ఇచ్చి వెళ్లిపోయిన సంగతి గుర్తు చేసుకుంటోంది. అప్పుడు ప్రధాని నవ్యాంధ్రకు వరాలు ప్రకటిస్తారని అంతా ఆశించారు. ఆశగా ఎదురు చూశారు. కానీ ఆయన మొండిచేయి చూపించారు. అప్పుడే దీనిపై ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఇప్పుడు ప్రజల్లో మరోసారి ఆగ్రహం రగులుతున్న సమయంలో రాష్ట్రానికి వస్తామంటున్నారు. ఆయన అలా వచ్చి ఇలా వెళ్లిపోతే ఫలితం ఉండదు. పైగా రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రంతో కలిసి ఇదంతా చేసిందనే సంకేతాలు వెళతాయి అని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్ల రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఎలా సరిదిద్దుతారు? ఎంత సహాయం చేస్తారు? ఎలా, ఎప్పుడు చేస్తారు? అనే అంశాలపై ముందే స్పష్టత తీసుకోవాలని, ఆ తర్వాతే, ఆయనకు అధికారికంగా ఆహ్వానం పంపించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. ఏదిఏమైనా మోదీ పర్యటన జరిగితే ఆయన ఏం చెబుతారు, ఏం ఇస్తారు అనే దానినిబట్టి రాష్ట్ర రాజకీయ పరిణామాలు మలుపు తిరిగే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కీలక అంశాలపై ప్రధానమంత్రి కార్యాలయంలో (పీఎంవో) ఈ నెల 21న సమావేశం జరగనుంది. ఈ భేటీకి అన్ని వివరాలతో హాజరుకావాలని రాష్ట్ర ఆర్థిక శాఖ, పరిశ్రమల శాఖ అధికారులను పీఎంవో



అధికారులు ఆహ్వానించినట్లు తెలిసింది. అలాగే, 21వ తేదీన రాష్ట్ర విభజన చట్టం అమలుపై షీలా బిడే కమిటీతో చర్చలు జరపడానికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు ఇప్పటికే కేంద్ర హోం శాఖ ఆహ్వానం పంపింది. ఎలాగూ ఏపీ సీఎస్ ఢిల్లీలోనే ఉంటారు కాబట్టి ఆయనను కూడా సమావేశంలో పాల్గొనాలని పీఎంవో అధికారులు ఆహ్వానించారు. కాగా, ప్రత్యేక ప్యాకేజీలో భాగంగా ఈఏపీల ద్వారా రావాల్సిన నిధులు, రెవెన్యూ లోటు భర్తీ, పారిశ్రామిక రాయితీలు, రాష్ట్ర విభజన హామీలపై పీఎంవో అధికారులు చర్చలు జరిపే అవకాశముంది. ఈఏపీలపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించి త్వరలో స్పష్టత ఇస్తామని ఇటీవల పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. అలాగే, రెవెన్యూ లోటు కింద రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నిధులు కోరుతున్న అంశంపైనా అధికారులతో చర్చిస్తామన్నారు. ఈ నేపథ్యంలో పీఎంవో అధికారులతో జరిగే సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఇదే సమావేశంలో మిగిలిన హామీలు, షెడ్యూల్ 9,10 సంస్థల విభజన, షెడ్యూల్ 13లోని ప్రాజెక్టులపై చర్చించే సూచనలు కనిపిస్తున్నాయి.

19 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా ఎర్రజొన్న కొనుగోళ్లు


వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎర్రజొన్న కొనుగోలు విధివిధానాలపై వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారులు, కార్యద ర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో ఎర్రజొన్న పంటను సాగు చేస్తున్నారని, ఈ ఏడాది 50 వేల ఎకరాల్లో ఎర్రజొన్న సాగు అయ్యిందని పేర్కొన్నారు. ఈ నెల 19 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లను ప్రారభిస్తామని తెలిపారు. క్వింటాల్ ఎర్రజొన్నకు రూ.2300 మద్దతు ధర ఇస్తామన్నారు. తొలి దశలో ఐదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అవసరం మేరకు కొనుగోలు కేంద్రాలు పెంచుతామని పోచారం శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్, ఆర్మూర్, వేల్పూర్, కమ్మర్‌పల్లి, బాల్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌కు ఎర్రజొన్నను తెచ్చే రైతులకు టోకెన్ పద్దతి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఏఈవోలు గ్రామాల్లో ఎర్రజొన్న పంటను పరిశీలిస్తారని, విస్తీర్ణం, దిగుబడి ఆధారంగా టోకెన్లు జారీ చేస్తారన్నారు. రైతులు ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు అధికారులకు తెలియజేయాలని సూచించారు. మధ్యవర్తులు, బ్రోకర్లను రైతులు నమ్మొద్దని కోరారు. పాత నిల్వలు అమ్మేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జేఎఫ్‌సీ విజయవంతమవుతుంది

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్



హైదరాబాద్,సూర్యబ్యూరో: జేఎఫ్‌సీ విజయవంతం అవుతుందన్న నమ్మకం ఉందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ టీడీపీ-వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీల రాజీనామాల్ కంటే అవిశ్వాసం పెట్టడం మంచిదని ఉండవల్లి అభిప్రాయపడ్డారు. సమస్య పరిష్కారానికి చర్చలు ముఖ్యమని, ప్రజాస్వామ్యంలో సమాచారాన్ని ప్రజలకు ఇవ్వటం ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు. నిజాలు నిర్ధారించటానికి రాజకీయ పార్టీ చొరవ తీసుకోవటం తొలిసారి ఈ చొరవ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని ఉండవల్లి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు.

అధికారంలోకి రాగానే వారి భరతం పడతాం

వైసీపీ నేత విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మేజర్‌న్యూస్: టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉందని అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు చట్ట పరిధి నుంచి తప్పించుకోలేరని వైసీపీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కాగానే వీరందరి భరతం పడతామన్నారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ. 15.55 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు

ఎంపీలు పని చేయకపోవడంతో ప్రత్యేక హోదా రాలేదు

- ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి మభ్యపెడితే ప్రజల్లో విసుగు
- ప్రత్యేక హోదా విషయంలో టీడీపీ, వైసీపీ నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాజీనామాలు
- జేఎఫ్‌సీ మేధో మథనం సమావేశంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్

హైదరాబాద్,సూర్యప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని మభ్యపెట్టారని, ఎంపీలు సరిగా పనిచేయకపోవడంతోనే ప్రత్యేక హోదా రాలేదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆరోపించారు. ప్రత్యేక హోదా ఎవరి వ్యక్తిగత సమస్య కాదన్నారు. కేంద్రాన్ని నిలదీసేందుకు ఎంపీలు ఎందుకు భయపడ్డారో తెలియడం లేదన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు, నిధుల కేటాయింపుపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంయుక్త నిజనిర్ధారణ కమిటీ (జేఎఫ్‌సీ)ని ఏర్పాటు చేసి హైదరాబాద్‌లో రెండు రోజులపాటు నిర్వహించిన మేధోమథన సమావేశం విజయవంతమైంది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రత్యేక హోదా, హామీల అమలు విషయంలో మేం ఎందుకు ఇంత గట్టిగా పోరాడుతున్నామంటే అప్పట్లో రాజకీయ అనుభవజ్ఞులు కొద్దిమంది అనుకుని ఆంధ్రా, తెలంగాణలను కలిపారు. తెలంగాణకు అండగా నిలబడతాం అని చెప్పారు. అయితే వాటిని పాటించకపోవడం వల్ల దశాబ్దాల పాటు సమస్య పేరుకుపోయి జఠిలమై, తెలంగాణను విడగొట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అలాగే ఇప్పుడు కూడా ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి ఇలాగే మభ్యపెడితే ప్రజల్లో విసుగు వచ్చేస్తుంది. యూపీఏ హయాంలో కూడా ఎంపీలు సరిగా స్పందించలేకపోయారు. సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లలేదు. ఒకవేళ దానిని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినా, వాళ్లంటే అందరికీ భయం ఉండేది. వారి వ్యక్తిగత సమస్యల కారణంగా, ఆశల వల్ల, తమకు అవకాశాలు దక్కవేమోనన్న భయంతో కేంద్రాన్ని ఎదిరించి మాట్లాడే ధైర్యం చేయలేదు. అప్పుడు యూపీఏలో అదే జరిగింది. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వ



హయాంలో కూడా అదే జరుగుతోంది. దీనివల్ల రాజకీయ నాయకులు లబ్ధి పొందవచ్చేమో కానీ, అంతిమంగా నష్టపోయేది మాత్రం ప్రజలు. ఒకసారి ఒక తప్పు జరిగిపోయింది. విడివిడిగా ఉన్న రెండు రాష్ట్రాలను కలిపారు. ఈ పరిస్థితుల్లో కలిసి ఉంచవచ్చని రకరకాల వాగ్దానాలు చేశారు. అవి చేయలేకపోయే సరికి జైఆంధ్రాఉద్యమం వచ్చింది. దానిలో కొన్ని వందల మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలు కోల్పోయారు. అది సమసిపోయిందనుకున్నారు. అయితే నివురు గప్పిన నిప్పులా ఉన్న ఆ ఉద్యమం బద్దలై 10లక్షల మంది ప్రజలు బయటకు వచ్చి మా రాష్ట్రం మాకు కావాలి. మీరంతా వెళ్లిపోండి అనే పరిస్థితికి దారితీసింది. రాజకీయ నాయకులు చేసిన తప్పులకు శిక్షను ప్రజలు అనుభవిస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం జరిగిన ఈ సమస్య ఇప్పుడు విద్యార్థులకూ తగిలే పరిస్థితికి వచ్చింది. ఇంకోసారి ఆ తప్పు జరగకుండా భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే ఏం చేయాలనే కచ్చితమైన ఆలోచనా విధానంతో వెళ్తున్నాం. అందుకు ఇది మొదటి మెట్టు అని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ గురించి కూడా చర్చ వచ్చింది. అయితే ఇంకా విస్తృతంగా చూడాల్సి ఉంది. రాష్ట్రాన్ని విడగొట్టే సమయంలో ఏపీకి చాలా ఇస్తామన్నారు. తెలంగాణకు మేజర్‌గా ఇవ్వాల్సినవి ఇచ్చేశారు. అయితే, తెలంగాణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా కొన్ని మిగిలే ఉన్నాయి. దానిపై ప్రమోద్ గారు బృందంగా కూర్చుని వాటిని కూడా జత పరుస్తారు. ప్రత్యేక హోదా విషయంలో టీడీపీ, వైసీపీ నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాజీనామాలు చేయవచ్చు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు అని ఓ ప్రశ్నకు సమాధానంగా పవన్ అన్నారు. ఏపీ ప్రభుత్వం ఇద్దరు అధికారులు నియమించిందన్న విషయమై తనకు అధికారికంగా ఎలాంటి సమాచారం లేదని పవన్ చెప్పారు.

జేఎఫ్‌సీకి సహకరించేందుకు ఇద్దరు అధికారుల నియామకం

విభజన హామీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న వాదనల్లో ఎవరి వాదన సరైనదో అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీకి సహకరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు సీనియర్ అధికారులను నియమించింది. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు, నిధుల కేటాయింపుపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంయుక్త నిజనిర్ధారణ కమిటీ(జేఎఫ్‌సీ)ని ఏర్పాటు చేసి హైదరాబాద్‌లో నిర్వహించిన మేధోమథన సమావేశం విజయవంతమైంది. ఏపీలో వెనుకబడిన జిల్లాలు, పోలవరం, రాజధాని నిర్మాణం, రెవెన్యూలోటుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న వాదనలపై చర్చ జరిగింది. కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య, ఏపీ మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు, మాజీ ఐఏఎస్ అధికారి చంద్రశేఖర్‌లతో కమిటీకి సహకరించేందుకు, లెక్కల వివరాలను చూపేందుకు ప్రేమ్ చంద్రారెడ్డి, బాలసుబ్రహ్మణ్యంలను ఏపీ ప్రభుత్వం నియమించింది. దీనిపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. లెక్కలను జనసేన పార్టీకి కాకుండా త్రిసభ్య కమిటీకి ఇవ్వాలని ఈ సందర్భంగా పవన్ అధికారులను కోరారు. ఇది మంచిపరిణామం అని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ వ్యాఖ్యానించారు.

ప్రజా సంకల్ప యాత్ర 91వ రోజు షెడ్యూల్



కందుకూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 91వ రోజు షెడ్యూలు ఖరారైంది. ఈ మేరకు వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి తలశిల రఘురాం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ఉదయం 8 గంటలకు నూకవరం నుంచి వైఎస్ జగన్ పాదయాత్ర ప్రారంభిస్తారు. అత్తింటివారి పాలెం, బడేవారి పాలెం చేరుకుని అక్కడ వైఎస్ జగన్ పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం బొంతవారి పాలెం, కాకుటూరు, చేర్లోపాలెం, ప్రశాంతి నగర్‌ల మీదుగా కొనసాగుతుంది. ప్రశాంతి నగర్‌లో వైఎస్ జగన్ మధ్యాహ్న భోజన విరామం తీసుకుంటారు. అక్కడి నుంచి కందుకూరు చేరుకుని 91వ రోజు యాత్రను ముగిస్తారు. రాత్రికి వైఎస్ జగన్ అక్కడే బస చేస్తారు.

విద్య, వైద్యం అందించేందుకు సిఎం కేసిఆర్ ప్రత్యేక శ్రద్ధ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రం వచ్చాక విద్య, వైద్యంపై ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు చేసి, ఆరోగ్య కార్డులు అందించాలని సిఎం కేసిఆర్ నిర్ణయించారని తెలిపారు. హైదరాబాద్ లోని ఒక హోటల్ లో ఏషియన్ కాంగ్రెస్ ఆఫ్ ఓరల్ ఇంప్లాంటలాజిస్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం సందర్భంగా నిర్వాహకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈరోజు ఇలాంటి కార్యక్రమంలో సిఎం కేసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, విద్యాశాఖ ద్వారా వారికి ఆరోగ్య కార్డులు అందించాలని ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. ప్రజారోగ్యానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం వచ్చాక అమలు జరుగుతున్న కేసిఆర్ హెల్త్ కిట్స్ వల్ల ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. కేసిఆర్ కిట్స్ తో పాటు గర్భిణీ స్త్రీలకు ఆరు నెలల పాటు రెండు వేల రూపాయలు చొప్పున 12వేల రూపాయలు ఇవ్వడం, ప్రసవం అనంతరం తల్లి, బిడ్డకు కావల్సిన 15 రకాల ఉత్పత్తులతో కిట్ అందించడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్, తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఎగ్జిబిషన్ వల్ల దంత సంరక్షణపై అవగాహన పెరుగుతుందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. అయితే ప్రజల్లో దంత సంరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని కోరారు. విద్యాశాఖ పరంగా విద్యార్థులకు ఆరోగ్య కార్డులు ఇచ్చే సందర్భంలో దంతపరీక్షలకు సంబంధించి స్వచ్ఛందంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తెలంగాణ చాప్టర్ వారి సేవలు అందించాలన్నారు.

పెట్రోలు పంపుల మాదిరిగా విద్యుత్ చార్జీంగ్ స్టేషన్లు

- విద్యుత్ వాహనాలకు సంస్థగతంగా సిద్ధం కావాలి
- 2030 నాటికి 100శాతం విద్యుత్ రవాణా వాహనాలు
- అలాగే వ్యక్తిగత వాహనాల సంఖ్య 40శాతం
- పుదుచ్చేరిలో రెండు రోజుల పాటు ఎస్ఆర్‌పీసీ సదస్సు
- దక్షిణాది విద్యుత్ సంస్థల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌రావు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: దేశంలో విద్యుత్ వాహనాల పరిశ్రమ దినదిన ప్రవర్ధమానవుతున్నదని, దీనికి తగ్గట్లుగా విద్యుత్ సంస్థలు సంస్థాగతంగా సంసిద్ధం కావాలని దక్షిణాది విద్యుత్ సంస్థల సంఘం (ఎస్.ఆర్.పి.సి) అధ్యక్షుడు, తెలంగాణ ట్రాన్స్ కో-జెన్ కో సిఎండి డి.ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. పాండిచ్చేరిలో రెండు రోజుల పాటు జరిగిన ఎస్.ఆర్.పి.సి. 33వ సదస్సులో భాగంగా శనివారం ప్రభాకర్ రావు అధ్యక్షోపన్యాసం చేశారు. రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యుత్ సంస్థల అధిపతులు వెలిబుచ్చిన అభిప్రాయాలు, సమస్యలు, అంశాలపై ప్రభాకర్ రావు స్పందించారు.



కాలుష్యాన్ని బాగా తగ్గించడానికి ఎకో ఫ్రెండ్లీ వాహనాల వాడకాన్ని ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు ప్రోత్సహిస్తున్నాయని, భారత దేశంలో కూడా విద్యుత్ వాహనాల పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతున్నదని ప్రభాకర్ రావు చెప్పారు. 2030 నాటికి పబ్లిక్ ట్రాన్స్ పోర్టు వ్యవస్థలో నూటికి నూరు శాతం, వ్యక్తిగత వాహనాల్లో 40 శాతం విద్యుత్ వాహనాల వినియోగం ఉండాలనే లక్ష్యంతో పెట్టుకున్నట్లు వివరించారు. పెట్రోల్ పంపుల మాదిరిగానే వాహనాలకు విద్యుత్ చార్జింగ్ సదుపాయాలను వేగంగా, విరివిగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఆటోమొబైల్ పరిశ్రమ నుంచి విద్యుత్ సంస్థలకు ఉందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సంస్థలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. చార్జింగ్ స్టేషన్లకు అవసరమైన విద్యుత్ ను అందించడానికి ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆయా రాష్ట్రాల విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్లతో సంప్రదించి, విద్యుత్ వాహనాలకు చార్జింగ్ చేసే ఏజన్సీలను ప్రత్యేక విద్యుత్ వినియోగదారులుగా గుర్తించాలని, వారికి ప్రత్యేక టారిఫ్ నిర్ణయించాలని చెప్పారు.

విద్యుత్ ఉత్పత్తికి అత్యవసమైన బొగ్గు నిల్వలు చాలినంత లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతున్నవిషయాన్ని కేంద్ర విద్యుత్ సంస్థ (సెంట్రల్ ఎలక్ట్రిక్ అథారిటీ)కు తెలిపామన్నారు. సిఇఏ కూడా కోల్ కంపెనీలతో సంప్రదింపులు జరిపిందని, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో చాలినంత బొగ్గును నిల్వచేయాలని కోరిందన్నారు. భవిష్యత్తులో బొగ్గు కొరత ఎదురుకాదని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రిడ్ ఆపరేషన్లను విఘాతం పరిచే విధంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. కీలకమైన విభాగాలు, పరికరాల నిర్వహణ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని, ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. విద్యుత్ రంగంలో సైబర్ భద్రతకు సంబంధించి, సిఇఏ కూడా అప్రమత్తంగా ఉందని, ఈ విషయంలో దేశంలోని విద్యుత్ సంస్థలకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు.

గ్రిడ్ ఆపరేషన్ లో క్రమశిక్షణ పాటించడంలో దక్షిణాది రాష్ట్రాలు చాలా మంచి ఫలితాలు సాధించాయని దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయని ప్రభాకర్ రావు వెల్లడించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన నేషనల్ పవర్ కమిటీ సమావేశంలో ఈ విషయమై ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయన్నారు. సెంట్రల్ ఎలక్ట్రిక్ రెగ్యులేటరీ కమిషన్, సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటీ, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కూడా దక్షిణాది రాష్ట్రాలను ప్రశంసించాయని సిఎండి గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ దక్షిణాది విద్యుత్ సంస్థలు మరింత ప్రగతిశీల కార్యక్రమాలతో ముందంజ వేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతులకు 24 గంటల విద్యుత్‌పై ఎస్.ఆర్.సి.పి. హర్షం

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంపై పాండిచ్చేరిలో రెండు రోజుల పాటు జరిగిన ఎస్.ఆర్.సి.పి. సమావేశం హర్షం వ్యక్తం చేసింది. సమావేశానికి ఆతిథ్యమిచ్చిన నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ డైరెక్టర్ తంగ పాండ్యన్ తన ప్రారంభ ఉపన్యాసంలోనే తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్తు అందిస్తున్న విషయం ప్రస్తావించారు. రైతులకు ఇది ఎంతగానో ఉపయోగకరమని అభినందించారు. విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని కొనియాడారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, రైల్వేస్, కోల్ ఇండియా, పిజిసిఐఎల్ నుంచి వచ్చిన ప్రతినిధులు కూడా తమ అభినందనలు తెలిపారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా కోసం చేసిన చేసిన ఏర్పాట్లపై ఆరా తీశారు. దీనికి సంబంధించి ట్రాన్స్ కో సిఎండి ప్రభాకర్ వారు పూర్తి వివరాలు సమావేశంలో వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణించిన లక్ష్యానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మన్నారు. వ్యయం గురించి ఆలోచించకుండా, రైతుల ప్రయోజనాలే పరమావధిగా 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. దీనికోసం 12వేల కోట్లతో అదనపు సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, లైన్లు నిర్మించామన్నారు. ప్రస్తుతం గరిష్ట స్థాయిలో 9622 మెగావాట్ల డిమాండ్ ఉన్నప్పటికీ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని, భవిష్యత్తులో ఎత్తిపోతల పథకాలకు మరో 11వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 3200 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉందని, 2018-19 సంవత్సరం లో మరో 1800 మెగావాట్లు అదనంగా సమకూరుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో 28వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా కొత్త విద్యుత్ కేంద్రాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఉత్తరాది నుంచి దక్షిణాదికి విద్యుత్ ఇచ్చిపుచ్చుకోవడానికి వీలుగా తెలంగాణ రాష్ట్రం చూపిన చొరవతో ట్రాన్స్ మిషన్ కారిడార్లు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో ఎస్.ఆర్.పి.సి. మెంబర్ సెక్రటరీ ఎస్.ఆర్.భట్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి విద్యుత్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు, ఎన్.ఎల్.సి, రైల్వేస్, కోల్ ఇండియా, పిజిసిఐఎల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు తమ పార్టీ వ్యవహారాలను చక్కదిద్దుకోవలసిన అగత్యం ఉన్నదని ఎఎన్‌సికి బాగా తెలుసు. జుమాపై అవిశ్వాస తీర్మానాన్ని సాగనిచ్చినట్లయితే పార్టీకే అపఖ్యాతి కలుగుతుంది. దక్షిణాఫ్రికాను జాత్యహంకార ప్రభుత్వ శృంఖలాల నుంచి విముక్తి కోసం ఉద్యమం సాగించిన పార్టీగా ఖ్యాతి గడించిన ఎఎన్‌సి పరిపాలనలో విఫలమైందనే విమర్శలు రాసాగాయి. దేశంలో అధిక స్థాయిలో అసమానతలు ఉన్నాయని, అవినీతి పెచ్చుపెరిగిపోయిందని, 30 శాతం నిరుద్యోగిత, స్వల్పమాత్ర వృద్ధితో ఆర్థిక వ్యవస్థ కుంటినడక నడుస్తోందని కూడా విమర్శలు వచ్చాయి. వాస్తవానికి మండేలా వారసుడు ఎంబెకి తరువాత ఎఎన్‌సి వైఖరిలో వచ్చిన మార్పు విశ్లేషకులను ఆశ్చర్యపరచింది. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత భారత్ ముందుకు సాగిన విధం గా కాకుండా దక్షిణాఫ్రికాలో జాత్యహంకార ప్రభుత్వం నిష్క్రమించిన తరు వాత తిరోగమన పథంలో వెళుతున్నట్లుగా కనిపించింది. పైగా అనవసనర వివాదాలు చుట్టుముట్టాయి."

జుమా వారసునికి అగ్ని పరీక్ష

దక్షిణాఫ్రికాలో ప్రభుత్వం మారుతోంది. అవినీతి, వంచన ఆరోపణలతో సతమతం అవుతున్నా పదవి నుంచి తప్పుకునేదీ లేదంటూ భీష్మించుకు కూర్చున్న అధ్యక్షుడు జాకబ్ జుమా ఎట్టకేలకు రాజీనామా చేశారు. దక్షిణాఫ్రికాలో ప్రభుత్వం, వ్యవస్థల ప్రక్షాళనకు జుమా రాజీనామా మహదవకాశాన్ని కల్పిస్తుంది. తమ సొంత పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) నుంచి కొన్ని వారాలుగా వస్తున్న ఒత్తిడికి 75 సంవత్సరాల 'టెఫ్లాన్' అధ్యక్షుడు తల వంచక తప్పలేదు. దీనితో దాదాపు తొమ్మిది సంవత్సరాల పాటు సాగిన జుమా పాలనకు తెర పడినట్లయింది. (ఎన్ని ముసలాలు వచ్చినా తట్టుకు నిలబడగల నైపుణ్యం ఉన్నందుకు ఆయనను ఆ విధంగా పిలుస్తుంటారు.) అధ్యక్షునిగా జుమా హయాంను వందలాది ఆరోపణలు, మోసం, మనీ లాండరింగ్, కుంభకోణాలు వంటి అభియోగాలు పట్టికుదిపాయి. ఎనిమిది అవిశ్వాస తీర్మానాల గండం నుంచి గట్టెక్కగలిగినప్పటికీ జుమాకు ఈ పర్యాయం పదవిలో నుంచి నిష్క్రమించడం వినా మార్గాంతరం లేకపోయింది. ఎందుకంటే అధ్యక్ష పదవికి రాజీనామా చేయవలసిందిగా సొంత పార్టీనే జుమాను కోరడం ఇందుకు కారణం. పార్లమెంట్‌లో జుమాపై అవిశ్వాసం తీర్మానం వచ్చినట్లయితే అనుకూలంగా వోటు వేయడానికీ ఎఎన్‌సి శాసనకర్తలు సుముఖంగా ఉన్నట్లు కనిపించింది. జుమాపై పెరుగుతున్న ఒత్తిడి ప్రభావం ఆయనతో లాలూచీ పడినట్లుగా ఆరోపణలు వచ్చిన కొందరు వ్యక్తులపై కూడా పడింది. భారత్‌లో జన్మించి దక్షిణాఫ్రికాలో స్థిరపడిన గుప్తా సోదరులు అటువంటి వారిలో ప్రముఖులు. జోహన్నెస్‌బర్గ్ శివారులోని శాక్సన్‌వల్డ్ ప్రాంతంలోని వారి ఇంటిపై పోలీసులు బుధవారం దాడి జరిపారు. గుప్తా సోదరులు అజయ్, అతుల్, రాజేష్‌ల వ్యాపారాలు మైనింగ్ నుంచి మీడియా, టెక్నాలజీ రంగాల వరకు విస్తరించాయి. జుమాతో తమకు ఉన్న సన్నిహిత సంబంధాలను లోపాయికారీ సమాచారాన్ని రాబటడం, మంత్రుల నియామకాన్ని ప్రభావితం చేయడం, అనేక మిలియన్ డాలర్ల ప్రభుత్వ కాంట్రాక్టులను సంపాదించడం ద్వారా 'అధికార యంత్రాంగాన్ని తమ చెప్పు చేతలలో' ఉంచుకునేందుకు వారు ఉపయోగించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. గుప్తా సోదరుల నివాసంపై దాడులు కాకతాళీయమేమీ కాదు.

2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు తమ పార్టీ వ్యవహారాలను చక్కదిద్దుకోవలసిన అగత్యం ఉన్నదని ఎఎన్‌సికి బాగా తెలుసు. జుమాపై అవిశ్వాస తీర్మానాన్ని సాగనిచ్చినట్లయితే పార్టీకే అపఖ్యాతి కలుగుతుంది. దక్షిణాఫ్రికాను జాత్యహంకార ప్రభుత్వ శృంఖలాల నుంచి విముక్తి కోసం ఉద్యమం సాగించిన పార్టీగా ఖ్యాతి గడించిన ఎఎన్‌సి పరిపాలనలో విఫలమైందనే విమర్శలు రాసాగాయి. దేశంలో అధిక స్థాయిలో అసమానతలు ఉన్నాయని, అవినీతి పెచ్చుపెరిగిపోయిందని, 30 శాతం నిరుద్యోగిత, స్వల్పమాత్ర వృద్ధితో ఆర్థిక వ్యవస్థ కుంటినడక నడుస్తోందని కూడా విమర్శలు వచ్చాయి. వాస్తవానికి మండేలా వారసుడు ఎంబెకి తరువాత ఎఎన్‌సి వైఖరిలో వచ్చిన మార్పు విశ్లేషకులను ఆశ్చర్యపరచింది. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత భారత్ ముందుకు సాగిన విధంగా కాకుండా దక్షిణాఫ్రికాలో జాత్యహంకార ప్రభుత్వం నిష్క్రమించిన తరువాత తిరోగమన పథంలో వెళుతున్నట్లుగా కనిపించింది. పైగా అనవసనర వివాదాలు చుట్టుముట్టాయి. మహాత్మా గాంధి అనంతరం దేశానికి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాబూ రాజేంద్ర ప్రసాద్, మౌలానా ఆజాద్, రాజగోపాలాచారి వంటి సుప్రసిద్ధుల సారథ్యాన్ని చూసే అదృష్టం దేశ ప్రజలకు లభించిం ది. గాంధీజీ, నెహ్రూ లను మండేలా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగగా జుమా అవినీతి కోరల్లో చిక్కి దెబ్బ తిన్నారు. జుమా బుధవారం తన పదవికి రాజీనామా చేసిన అనంతరం జాతిని ఉద్దేశించి మాట్లాడిన సందర్భంలో ఎఎన్‌సితో విభేదించా రు. పార్టీ తనను బలవంతంగా బయటకు నెట్టివేసిందని ఆయన ఆక్రోశించా రు. అయితే, పార్టీ ఆదేశాలను తాను పాటిస్తున్నట్లు ఆయన తెలిపారు. తాను తక్షణం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పార్టీ అధినాయకత్వంతో తాను విభేదిస్తున్నప్పటికీ పార్టీలో క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా ఎఎన్‌సి ఆదేశాలను పాటిస్తున్నట్లు జుమా చెప్పారు. సంస్కరణలవాది వెటరన్ సిరిల్ రమాఫోసా కొత్త అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు ఇప్పుడు మార్గం సుగమం అయింది. రామఫోసా ట్రేడ్ యూనియన్ నాయకుడు. జాత్యహంకార వ్యతిరేక ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అంతే కాదు. దక్షిణాఫ్రికా జాతిపితగా పరిగణించే 'నల్ల సూరీడు' నెల్సన్ మండేలాకు ఆయన సన్నిహిత సహచరుడు. 1994లో దక్షిణాఫ్రికా కోసం కొత్త రాజ్యాంగం ముసాయిదా రచన కోసం ఏర్పాటైన కమిటీకి రమాఫోసా ఆధ్వర్యం వహించారు. ఆయన జాత్యహంకార ప్రభుత్వం నిష్క్రమించిన తరువాత ఏర్పాటైన తొలి పార్లమెంట్‌లో ఆయన సభ్యుడుగా కూడా ఉన్నారు. 1999లో మండేలా వారసునిగా తాబో ఎంబెకిని ఎఎన్‌సి ఎంపిక చేయడంతో అధ్యక్ష పదవిపై రమాఫోసా ఆకాంక్షలకు కళ్లెం పడింది. దానితో ఆయన తన వాణిజ్య సంస్థలపై దృష్టి కేంద్రీకరించారు. ఆయన ఇప్పుడు దక్షిణాఫ్రికాలోని అత్యంత సంపన్న నల్లజాతి వాణిజ్యవేత్తలలో ఒకరు. ఎఎన్‌సి పార్టీ సారథ్యం కోసం డిసెంబర్‌లో ఎన్నికలలో రమాఫోసాకు జుమా మాజీ భార్య నుకోసజన ద్లామిని జుమా ప్రత్యర్థిగా ఉన్నారు. హోరాహోరీగా సాగిన పోరులో రామఫోసా గెలిచారు. ఇప్పుడు దక్షిణాఫ్రికాకు సారథ్యం వహించే అవకాశం రామఫోసాకు లభించింది. దేశంలో కొత్త దశను ఆవిష్కరింపచేస్తామని, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి ఇచ్చేందుకు అగ్ర ప్రాధాన్యం ఇస్తామని రమాఫోసా వాగ్దానం చేశారు. రాజకీయాలు, వాణిజ్య రంగాలలో రమాఫోసాకు గల అపార అనుభవం దృష్ట్యా దక్షిణాఫ్రికా దశ దిశ మార్చేందుకు, వేగంగా ముందుకు నడిపేందుకు మహదవకాశం కలుగుతోందని విశ్వసించవచ్చు. ఈ ప్రస్థానంలోనే ఆయనకు సవాళ్లు ఎదురు కావచ్చు. జుమా విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోయేందుకు కొత్త నాయకత్వం ఎంత మేరకు వీలు కలిగిస్తుందనేదే ప్రశ్న.

హోదా గోదాలో విజయం ఎవరిదో

ఇస్కా రాజేష్‌బాబు, 'సూర్య' అమరావతి బ్యూరో చీఫ్, 96520 39780



- పవన్, జగన్ లక్ష్యం ఒక్కటే
- కానీ దారులే వేరంటున్న నేతలు
- హోదాతో ఉద్యోగ విప్లవం వస్తుందంటున్న జగన్
- రాజీనామాల అస్త్రం ఫలవంతమయ్యేనా
- ఏపీలో భిన్నమైన రాజకీయ వాతావరణం



ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో అధికార పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీలు కూడా పోరుకు సిద్ధం కావడం ఆసక్తికరంగా మారింది. హోదా గోదాలోకి దిగిన తరుణంలో విజయం ఎవరిదన్న అంశం చర్చనీయాంశమైంది. ఆంధ్రప్రదేశ్‌కు కాబోయే ముఖ్యమంత్రిని తానే అంటూ జగన్ పాదయాత్ర చేస్తున్నారు. కొత్త రాజకీయ వ్యవస్థ తెస్తానంటూ పవన్ కల్యాణ్ తనదైన పందాలో ముందడుగు వేస్తున్నారు. అధికారపార్టీని మినహాయిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలపై ప్రభావం చూపగలిగే స్థాయిలో ఈ ఇద్దరు నేతలు ఉన్నారు. కానీ వీరి పయనం రాజకీయ ప్రమాణాలకు అనుగుణంగా సాగుతోందా? అందరినీ కలుపుకుని వెళ్లే లక్షణాలు ఈ నేతల్లో ఉన్నాయా? విభజన హామీల కోసం వీరు చేస్తున్న పోరాటంపై ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు భిన్నమైన రాజకీయ వాతావరణం కనిపిస్తోంది. విభజన చట్టం హామీలు, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల చుట్టూ అన్ని పార్టీలు, నేతల రాజకీయాలు ప్రారంభమయ్యాయి. బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తర్వాత మిత్రపక్షం బీజేపీపై ఓ రేంజ్ యుద్ధమే ప్రకటించింది. అది ఇంకా కొనసాగుతోంది. ఇక వైసీపీ, జనసేన కూడా ఈ విషయంలో ప్రజల అభిప్రాయాలను తమదైన శైలిలో గుర్తించాయి. ఫలితంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక హోదా కోసం ఉద్యమాన్ని ప్రకటించారు. మార్చి 1 నుంచి నిరసనలు ప్రారంభించి ఏప్రిల్ 6వ తేదీన రాజీనామాలపై దానిని క్లైమాక్స్‌కు చేర్చాలనుకుంటున్నారు. ఇక జనసేన అధినేత పవన్ ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేసిన అన్యాయాన్ని ప్రజల ముందు ఉంచాలనుకుంటున్నారు. దాని కోసం వ్యూహాత్మకంగా అసలు విభజన చట్టంలో ఏముంది? కేంద్రం ఎంత వరకు అమలు చేసింది? విభజన చట్టం హామీల సాధనకు ఏపీ చేసిందేమిటి? అన్న విషయాలపై పూర్తిస్థాయి స్పష్టత కోసం కసరత్తు ప్రారంభించారు. ఇదంతా తన ఒక్కడితో అయ్యే పని కాదు కాబట్టి పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా మేధావులను, వివిధ రంగాల నిపుణులను ఆహ్వానించి జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ పేరుతో సమావేశాలు ప్రారంభించారు. నిజానికి అటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఇటు పవన్‌కల్యాణ్‌ది కూడా రాజకీయ పోరాటమే. ఇద్దరి లక్ష్యం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడటమే. కానీ వీరిద్దరూ వెళ్తున్న దారులే పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయి. పవన్, జగన్‌లలో ఎక్కువ ఆలోచన ఎవరికి ఉంది. ఎవరు తమ ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. ఎన్నికల ఏడాదిలో జగన్, పవన్‌ల రాజకీయ పయనం సామాన్యుల్లోనూ విస్తృత చర్చకు కారణమవుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ప్రత్యేక హోదానే ఏకైక అజెండాగా పెట్టుకున్నారు. ఇతర విభజన హామీలపై జగన్ కానీ ఆయన పార్టీ తరవున కానీ ఒక్కరూ మాట్లాడటం లేదు. ప్రత్యేక హోదా వస్తే చాలు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతీ జిల్లా ఒక హైదరాబాద్ అవుతుందని విస్తృతంగా ప్రచారం చేసేస్తున్నారు. హోదా వస్తే ఆదాయపుపన్ను కట్టాల్సిన పని ఉండదని, ఉద్యోగాల విప్లవం వస్తుందని వైఎస్ జగన్ ప్రతీ చోట చెబుతున్నారు. కానీ జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత ప్రత్యేక హోదా వద్ద ఎటువంటి ఉపయోగం లేదని నిపుణులు విశ్లేషణలు చేస్తూనే ఉన్నారు. కేంద్రం ప్రత్యేకంగా రాయితీలు ఇవ్వాల్సిందేనని అంటున్నారు. కానీ వైఎస్ జగన్ మాత్రం హోదా అనే సెంటిమెంట్‌ను ప్రజల్లో పెంచాలనే ప్రయత్నంలోనే ఉన్నారు. దీని కోసమే రాజీనామాల అస్త్రం ప్రయోగించారు. నిజానికి 2016లోనే ఎంపీల రాజీనామల విషయాన్ని జగన్ ప్రకటించారు. 2017జూన్‌ను డెడ్‌లైన్‌గా పెట్టుకున్నారు. తర్వాత వెనకడుగు వేశారు. ఇప్పుడు మళ్లీ అదే రాజీనామాల చాలెంజ్‌ను రిపీట్ చేశారు. ఏప్రిల్‌ను డెడ్‌లైన్‌గా ప్రకటించుకున్నారు. కానీ జగన్‌ది అంతా రాజకీయా డ్రామా అన్న విమర్శలు ప్రారంభమయ్యాయి. రాజీనామాలు ఆమోదం పొందే అవకాశం లేని, ఉపఎన్నికలు జరిగే ఛాన్సేలేని తేదీని సెట్‌చేసుకుని తామేదో పదవులు త్యాగం చేస్తున్నట్లు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. జగన్‌ది అంతా రాజకీయమే తప్ప ప్రజల కోసం, ఏపీ కోసం ఆయన రాజకీయ వ్యూహాలు లేవన్న విశ్లేషనలు ప్రజల్లోకి జోరుగా వెళ్తున్నాయి. జనసేన అధినేత పవన్ కూడా విభజన హామీల అమలు కోసం తన విధానంలో పోరాటం ప్రారంభించారు. సాంప్రదాయ రాజకీయ విధానాలకు తాను ఎప్పుడూ దూరమని ప్రకటించిన పవన్ ఈ విషయంలోనూ అదే నిరూపించారు. మొదట అన్ని పార్టీలతో జేఏసీ ఏర్పాటు చేస్తానని ప్రకటించినప్పటికీ తర్వాత అసలు కేంద్రం ఏమిచ్చింది? రాష్ట్రం ఏం చేసిందో తేల్చాలని డిసైడ్ అయ్యారు. అందుకే జాయింట్ ఫ్యాక్ట్‌ఫైండింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. అందరికీ ఈ కమిటీలో చోటు కల్పించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ రంగాల నిపుణులు, ప్రముఖులకు ఇందులో చోటు కల్పించి రెండు రోజుల పాటు విస్తృతంగా చర్చలు జరుపుతున్నారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు చేయాల్సింది ఏమిటి? ఇంతవరకు ఏం చేసిందనే దానిపై అందుబాటులో ఉన్న సమాచారంతో చర్చలను ప్రారంభించారు. ఏపీ విషయంలో తప్పు ఎక్కడ జరుగుతుందో తేల్చి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి అంతిమంగా ఏపీకి మంచి జరగాలనే లక్ష్యంతో జేఎఫ్‌సీ సమావేశాలు జరుగుతున్నాయి. జనసేన అధినేత పవన్ జేఎఫ్‌సీకి కర్త, కర్మ, క్రియగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేక హోదాను సింగిల్ అజెండాగా పెట్టుకుని ప్రజల్లోకి వెళ్తున్న జగన్ ప్రజల నుంచి వస్తున్న ఫీడ్‌బ్యాక్‌ను, పార్టీ సీనియర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు ఆ పార్టీ నుంచే వ్యక్తమవుతున్నాయి. రాజకీయ పార్టీ అధినేతగా ఏ నిర్ణయం తీసుకునేటప్పుడైనా రాజకీయ పార్టీల వ్యవస్థ ప్రకారం సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తెలుసుకుని అన్ని కోణాల్లో పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. కానీ జగన్ మాత్రం తాను అనుకున్న దాన్నే ముందు ప్రకటిస్తారు. కనీసం పార్టీ నిర్ణయంపై సీనియర్లకు కూడా ముందస్తు సమాచారం ఉండదు. అంతర్గత నిర్ణయాలతో పాటు ప్రజాపోరాటాలకు సంబంధించిన ఎన్నో అంశాల్లో ఇదే తరహాలో నిర్ణయాలు వెలువడటంతో ఆ పార్టీలోని సీనియర్లు కూడా అసంతృప్తితో ఉన్నారు. సొంతపార్టీ నేతలను కూడా కలుపుకుని వెళ్లే మనస్తత్వం జగన్‌కు లేదని వైసీపీ ముఖ్యనేతలు కూడా నేరుగానే చెబుతూ ఉంటారు. జనసేన అధినేత పవన్ వ్యవహారశైలి అందరినీ కలుపుకుని వెళ్లేలా ఉంటుంది. దానికి జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీనే ఉదాహరణగా చెప్పుకోవచ్చు. రాజకీయంగా తనకు ఎంత లాభమో బేరీజు వేసుకోకుండా పవన్ జేఎఫ్‌సీని ప్రకటించారు. విభజన చట్టం హామీలు, కేంద్రం ఇచ్చినవి, ఇవ్వాల్సినవి, రాష్ట్రం చేయాల్సినవి, చేసినవి వంటి వాటన్నింటినీ విశ్లేషణ చేయడానికి వివిధ రంగాల ప్రముఖులను ఎంచుకున్నారు. తాను ఓ పార్టీ అధినేతను అనే భేషజాలకు పోకుండా స్వయంగా అందరికీ జేఎఫ్‌సీ కమిటీ గురించి వివరించి భాగస్వాములు అయ్యేలా చేశారు పవన్. పవన్ జేఏసీలో పార్టీలకు అతీతంగా నేతలు ఉన్నారు. తటస్థులైన వివిధ రంగాల నిపుణులు ఉన్నారు. ఈ చర్చలకు టీడీపీ, వైసీపీ నేతలను కూడా ఆహ్వానించామని పవన్ చెప్పారు. వైసీపీకి చెందిన తోట చంద్రశేఖర్ కూడా సమావేశానికి హాజరయ్యారు. కానీ చంద్రశేఖర్‌పై వైసీపీ నాయకత్వం ఆగ్రహంతో ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయన వ్యక్తిగతంగానే హాజరయ్యానని చెప్పుకోవాల్సి వచ్చింది. పవన్ అందరినీ సాదరంగా ఆహ్వానించి అర్ధవంతమైన చర్చలు జరుపుతున్నారు.జనసేన పార్టీలో జిల్లాల వారీగా ఎంపిక చేసుకున్న కార్యకర్తల అభిప్రాయాలకు కూడా పవన్ ఎంతో విలువ ఇస్తాడని అంటున్నారు. పార్టీ పరంగా కీలక నిర్ణయాలు తీసుకోవాలంటే అందరి అభిప్రా యాలు తెలుసుకుంటారని అంటున్నారు. వేరుపార్టీలో ఉన్నా నేతలను వ్యక్తిగత శత్రువులుగా కాకుండా కేవలం ప్రత్యర్థులుగా మాత్రమే చూడటం రాజకీయా ల్లో అత్యంత కీలకం. ఈ విషయంలోనూ పవన్, జగన్‌ల మధ్య స్పష్టమైన తేడాను రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. జగన్‌తో అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన నేతలెవరూ లేకపోవడానికి కారణం కూడా అదే అని విశ్లేషిస్తు న్నారు. నిజానికి వైఎస్‌కు అత్యంత ఆప్తులైన నేతలు.. జగన్‌కు కూడా అదేస్థా యిలో విధేయులుగా ఉంటారు. కానీ జగన్ మాత్రం వారందరినీ దూరం పెట్టేశాడు. కొంతమందిని పార్టీలోకి తీసుకున్నా సాధారణ నేతలుగా మాత్రమే ఉంచేశారు. ఇక తనకు ప్రత్యర్థి పార్టీలో ఉన్న నేతలను శత్రువులుగా చూడటం జగన్‌లోని రాజకీయ లక్షణం. దీనికి భూమానాగిరెడ్డి ఉదంతాన్నే ఉదాహరణగా చెబుతుంటారు. వైసీపీలో ఇమడలేక టీడీపీలో చేరిపోయిన భూమా ఆకస్మికంగా మరణించినప్పుడు కనీసం సంతాపం కూడా వ్యక్తం చేయలేదు జగన్. వైసీపీ అధినేత తీరు చూసి ఆశ్చర్యపోని రాజకీయ నేతే లేరంటే అతిశయోక్తి కాదు. కానీ జనసేన అధినేత పవన్ మాత్రం పీఆర్పీ మాజీ నేతలు ఏ పార్టీలో ఉన్నా తన ట్రీట్‌మెంట్‌లో మార్పు రానీయరు. టీడీపీ, వైసీపీ, బీజేపీ ఇలా ఏపార్టీలో ఉన్నా పాత పీఆర్పీ నేతలను మాత్రం పవన్ గుర్తుపెట్టుకుం టారు. పీఆర్పీ తరవున రాజకీయ అరంగేట్రం చేసి ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న తోట చంద్రశేఖర్ జేఎఫ్‌సీ సమావేశానికి వచ్చారు. చంద్రశేఖర్ ను పవన్ ఆప్యాయంగా పలకరించారు. సమావేశంలో ప్రాధాన్యం ఇచ్చారు. అధికార పార్టీకి ప్రత్యామ్నాయంగా ప్రజలు భావిస్తున్న ఇద్దరు నేతల్లో రాజకీ యాలు, వ్యక్తిత్వపరంగా తేడాలు ప్రజల్లో విస్తృతంగా చర్చకు వస్తున్నాయి. విభజన హామీలు, ప్రత్యేక హోదా పేరుతో వీరిద్దరూ ఇప్పుడు ప్రారంభించిన పోరాటంతో ఇవి మరింత ఉధృతంగా ప్రజల్లోకి వెళ్తున్నాయి. అందరినీ కలుపుకుని రాజకీయాలకు అతీతంగా పవన్ చేస్తున్న ప్రయత్నం పలువురిని ఆకట్టుకుంటోంది. రాజకీయ లక్ష్యాలతో కాంగ్రెస్ పార్టీ అధినేత వేస్తున్న అడుగులు ఆ పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరుస్తున్నాయి. వీరిద్దరిలో ఎవరి దారి హోదాను కట్టబెడుతుందో కాలమే నిర్ణయించాలి.

దేశానికి ఆదర్శంగా నిలవనున్న తెలంగాణ

కైలసాని శివప్రసాద్, హైదరాబాద్ 9542533388.

- సిఎం కేసీఆర్ నిర్ణయాలు సంచలనాలే
- సమగ్ర సర్వేతో తేలిన జనం స్థితిగతులు
- భూరికార్డుల ప్రక్షాళనతో రైతుల హర్షాతిరేకాలు
- డిజిటలైజేషన్ దిశగా సాగుతున్న పరిపాలన
- పొరుగురాష్ట్రాలు సైతం అమలుకు సంసిద్ధత



ఆగష్టు 19వ తేది 2014 సంవత్సరము లో ఒకే రోజు తెలంగాణా రాష్ట్రములోని అప్పటి 10 జిల్లాల నందలి 84 లక్షల కుటుంభాల గడప–గడపకు సర్వే నిర్వహించి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలనము సృష్టించారు. ఈ ప్రక్రియ అప్పట్లో యావత్తు భారతదేశాన్ని ఆకర్షించ్చింది అనడములో ఎటువంటి సందేహము లేదు. బారతదేశ ప్రధాని నరేంద్రమోడి స్వయముగా ఈ సర్వే నిర్వహించిన విధానాన్ని విచారించి మెచ్చుకోవడము గమనార్హము. అదే విధముగా తెలంగాణా రాష్ట్రములో ప్రస్తుతము ఉన్న 31 జిల్లాలలో భూమి రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారము చుట్టి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు మరో మారు దేశము దృాఎష్టి ని ఆకర్షించడము విశేషము. 2018 వ సంవత్సరము నుండి తెలంగాణా రాష్ట్రములోని రైతులకు ఎకరాకు ఎనిమిదివేల రూపాయలు పెట్టుబడిని ప్రభుత్వపరముగా ఇస్తామని కే.సి.ఆర్ ఇప్పటికే ప్రకటించి వున్నారు. తాను రైతులకు ఇవ్వబోయే వ్యవసాయ పెట్టుబడి నిజమైన భూ యాజమానులకు ఖచ్చితముగా చేరాలనే బృాఎహత్ సంకల్పముతో ముఖ్యమంత్రి తెలంగాణా రాష్ట్రములో అస్తవ్యస్తముగా ఉన్న భూరికార్డులను సరిదిద్దేందుకు నడుముబిగిన్చారనేది నిర్వివాదాంశము. తెలంగాణా రాష్ట్రములో భూ రికార్డుల ప్రక్షాలణా కార్యక్రమము సెప్టెంబర్ 15 వ తేది నుండి డిసెంబర్ 31 వ తేదివరకు జరుగుతుంది. ఈ కార్యక్రమములో సుమారు 10 వేలమంది సిబ్బందిపాల్గొంటున్నారు. 1,346 బృందాలు తెలంగా ణా రాష్ట్రములో ఉన్న 10,733 రెవెన్యూ గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పాల్గొని భూ యాజమానులను నిర్ణయిస్తారు. ఈ బృంద సభ్యులు గ్రాములో 10 రోజులు బసచేస్తారు. వీరు గ్రామములోని గ్రామపంచాయతీ కార్యాలయములో లేక పాటశాలల ప్రాంగణాలలో గ్రామసభను ఏర్పరచి మొదట ఆ గ్రామములో రికార్డుల పరముగా తమ వద్ద ఉన్న ఫహాణి మరియు రైతువారి (1బి) ప్రకారము భూమి మరియు ఆ భూ యాజమానుల వివరాలను ప్రకటిస్తారు. ఆ సభలో వాటిమీద వచ్చే అభ్యంతరాలను మరియు నిరభ్యన్తరాలను స్వీకరించి వాటిపై సంపూర్ణ విచారణ జరిపినిజమైన భూ యాజమానిని నిర్ణయించిబహిరంగముగా ప్రకటించడము జరుగుతుంది. అదేవిధముగా గ్రామములోవున్న ప్రభుత్వ,అటవీ,దేవాదాయ,వక్ఫ్ భూములను, చెరువు,కాలువలకింద ఉన్న భూములను, గ్రామ కంటాలను గుర్తించి అధికారికముగా ప్రకటిస్తారు. ఆ వివరాలను రికార్డులలో డిజిటలైజేషన్ చేయడముతోపాటూ ఆ భూ యాజమానికి ఎలక్టానిక్ భూమి యాజమాని ధ్రువపత్రము మరియు పట్టాదారు పాసువుస్తకాలు ఇవ్వడము జరుగుతుంది. ఈ ఎలక్ట్రానిక్ పత్రాలు నీటికి తడవకుండా మరియు చిరిగేదానికి ఆస్కారములేకుండా ఉంటాయి. ఈ పత్రాలనుఏ మాత్రము టాంపరింగ్ చేసేందుకు వీలు లేకుండా తయారుచేయడము గమనార్హము. ఈ అస్తవ్యస్త భూమి రికార్డుల ప్రక్షాలణా కార్యక్రమము ఎంత సాహసోపేత మైనదో అంతకు రెట్టింపు స్థాయిలో పేద,మధ్యతరగతి ప్రజలకు ఉపయోగకరమని ఖచ్చితముగా చెప్పవచ్చు. తమ పూర్వీకుల నుండి లభించిన భూమికి వారసత్వ హక్కు పత్రాలు, పేరుమార్పిడి(మ్యూటేషన్) వంటివి సంబందిత రెవిన్యూ అధికారుల నుండి సరియిన సమయములో దక్కక ఆభూములు తమ అనారోగ్యసమస్యలకు,కుటుంబ సభ్యుల పెండ్లిళ్ళు వంటి వ్యక్తిగత అవసరాలకు వుపయోగాపడక ఎంతోమంది అకాలముగా కాలగమనము చెందిన సందర్భాలు అనేకము ఉండడము దుర్రదుష్టకరము. ఇటువంటి పత్రాలను రెవిన్యూ అధికారులనుండి పొందాలంటే సంవత్సరాల తరభడి సంబందిత ఆఫీసుల చుట్టూ తిరగడమే కాకా వేలాదిరూపాయలను వెచ్చిచాల్సినఅవసరము అధికముగావుంది. అదేసమయములో రాజకీయ నాయకులచుట్టూ కాళ్ళు అరిగేలా తిగి సంభందిత అధికారులకు పైరవీలు చేయించు కోవలసిన ఆవశ్యకత ఏర్పడవచ్చు. ఇది దశాబ్దాల తరబడి నిరంతరము జరిగే ప్రక్రియ. ప్రస్తుతము ముఖ్యమంత్రి తలపెట్టిన భూ రికార్డుల ప్రక్షాళణ కార్యక్రమము వల్ల దశాబ్దాల నుండి రెవెన్యూ విభాగములో జరిగే ఇటువంటి అవినీతి,ఆలక్ష్యానికి బ్రేకులు పడి పైసా ఖర్చు లేకుండా,రాజకీయనాయకులచుట్టూ,ఆఫీసుల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా ప్రజలకు సకాలములో మేలు జరిగే ఆస్కారము వుష్కలముగా ఉంది. రికార్డు పరముగా ఎటువంటి ఆధారము లేకుండా సంవత్సరాల నుండి అసైన్డ భూములను సాగుచేసుకొంటున్న దళిత,గిరిజన,బడుగు,పేద రైతులను గుర్తించి వారికి యుద్ధప్రాతిపదిక మీద ఈ కార్యక్రమము ద్వారా అధికారికముగా భూ యాజమాన్య పత్రాలు అందచేయడము విశేషము. యాజమాన్య హక్కులు కలిగి కూడా, ఆవిషయము వారికి తెలియక ఒకవేళ తెలిసినా తాము బినామీలుగా ఉన్న భూస్వాములకు బయపడి తమ భూమిలో తామే కూలి చేసుకుంటున్న బినామీ రైతులు లక్షలాదిగా తెలంగాణా ప్రాంతములో ఉండడము ఘర్హనీయము. దీనివల్ల ఆర్థిక ప్రయోజనము అడ్డదారులలో బూస్వాముల జేబుల్లోకి వేలుతున్డముకడు శోచనీయము. కే.సి.ఆర్ తలపెట్టిన భూయాజమాన్య హక్కుల కల్పన కార్యక్రమము ద్వారా ఇప్పటివరకు బినామీలుగా ఉంటూ కూలీబ్రతుకులు బ్రతుకుతున్న లక్షలాదిమంది రైతులు నిజమైన భూయాజమాన్యులుగా మారుతున్డాన్ని విప్లవాత్మకమయిన మరియుచారిత్రాత్మకమైన ప్రక్రియగా పెర్కొనడములో ఎటువంటి బేషిజాలు అక్కరలేదు. భూ యాజమాన్య రికార్డుల ప్రక్షాలణ కార్యక్రమమువల్ల ఎవరికి ఎంత భూమి వుండేది తెలియడముతో పాటూ సెంటు భూమి లేనివారి వివరాలు ఖచ్చితముగా తేటతెల్లమవుతాయి. అదేసమయములో కాళీగావున్న ప్రభుత్వ భూమి వివరాలు తెయడమువల్ల ఆభూమిలో భవిష్యతు అవసరాలకు కొంత భాగము వుంచుకొని మిగిలిన భూమిని దళిత,గిరిజన,బడుగు వర్గాలకు చెందిన పేద ప్రజలకు కేటాయించే వెసలుబాటు ప్రభుత్వానికి అధికముగా వుంటుంది. ఈ విధముగా చేసినప్పుడే కే.సి.ఆర్ తలపెట్టిన ఈ సంకల్పానికి సార్థకత చేకూరి ప్రజాదారణ పొంది కార్యక్రమము విజయవతమైనట్లుగా భావిమ్పవచ్చు. (మిగతా రేపటి సంచికలో)

చరిత్రలో ఈరోజు


ఫిబ్రవరి 18

1911: భారతదేశం లో మొదటిసారిగా ఫ్రీక్వెల్ అనే ఫ్రెంచి దేశస్థుడు అలహాబాదు నుండి నైనీ వరకు విమానాన్ని నడిపాడు.

1946: 18 ఫిబ్రవరి 1946లో ముంబాయిలో ఓడలలోను, రేవులలోను రాయల్ ఇండియన్ నేవీలో పనిచేసే భారతీయ నావికుల సమ్మె, తదనంతర తిరుగుబాటు, రాయల్ ఇండియన్ నేవీ తిరుగుబాటుగా పిలువబడ్డాయి. ముంబయి రేవులో మొదలైన తిరుగుబాటు కరాచీ నుండి కలకత్తా వరకు వ్యాపించింది. ఇందులో 78 ఓడలు, 20 రేవులు, 20వేల నావికులు పాలు పంచుకున్నారు.

2014: ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్ర విభజన బిల్లును భారతదేశ లోక్‌సభ ఆమోదించింది.

చైతన్య మహాప్రభు



వల్లభాచార్యుని సమకాలికుడైన చైతన్య మహాప్రభు రాధాకృాఎష్ణ సంప్రదాయాన్ని పరాకాష్ఠకు తీసుకువెళ్ళిన ఒక మహా భక్తుడు. ఇతని జీవిత కాలం ఫిబ్రవరి 18, 1486 – జూన్ 14, 1534) జన్మస్థలం నవద్వీపం (ఇప్పటి నదియా). వల్లభుడు మథుర, బృందావన ప్రాంతాలలో రాధాకృష్ణ మతాన్ని ప్రచారంచేస్తున్న కాలంలోనే చైతన్యుడు బెంగాల్, ఒడిషాలలో అదే మతాన్ని ప్రచారం చేశాడు. చైతన్యుడి తల్లిదండ్రులకు మొదట ఎనిమిదిమంది సంతానం వుట్టడం, వెంటవెంటనే చనిపోవడం జరిగిన తర్వాత తొమ్మిదవ సంతానంగా విశ్వరూపుడు జన్మించాడు. అతడు చిన్నతనంలోనే సన్యాసం స్వీకరించి దక్షిణానికి వెళ్లిపోయాడు. ఆఖరి సంతానం చైతన్యుడు. చైతన్యుడి జ్ఞానమీమాంస మరియు ధార్మిక బోధనలు పదివున్నాయి. వీటినే దశ మూల బోధనలు అని వ్యవహరిస్తారు.

భాగ్యరెడ్డివర్మ

మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన రెండవ సంతానంగా జన్మించిన భాగయ్య, ఆ తర్వాత కాలంలో తన పేరును భాగ్యరెడ్డిగా మార్చుకున్నాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాలబాలికలకు విద్యను నేర్పడం కోసం హైదరాబాదులోని ఈసామియా బజారులోమిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910వ సంవత్సరంలో జన మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. భాగ్య రెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్యసంఘాన్ని ఏర్పాటుచేశాడు. హైదరాబాదు సంస్థానంలో దళితోద్యమానికి వునాదులు వేసిన భాగ్యరెడ్డి వర్మ, అరిగే రామస్వామి మరియు బి.ఎస్.వెంకట్రావులను ముగ్గురినీ దళితత్రయంగా పరిగణిస్తారు వీరిలో భాగ్యరెడ్కిి అగ్రస్థానం ఉండేది

కథక్ నృత్య కళాకారుడు గోపీకృష్ణ



గోపీకృష్ణ కథక్ నృత్య కళాకారుల కుటుంబంలో జన్మించారు. ఆయన తాతగారు పండిట్ సుఖ్‌దేవ్ మహారాజ్ కథక్ నృత్య గురువు మరియు ఆమె పినతల్లి సితార దేవి కూడా కథ నృత్య కళాకారిణి. ఆమె ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శనలిచ్చింది. శంభు మహరాజ్ అనే గురువు వద్ద కూడా నృాఎత్య కళను అభ్యసించారు. గోపీకృష్ణ కథక్ నృత్యంతో పాటు భరతనాట్యం నృత్యాన్ని మహాలింగం పిళ్ళై మరియూ గోవిందరాజ్ పిళ్ళైల వద్ద నేర్చుకున్నారు. 1952 లో తన 17 సంతత్సరాల ప్రాయంలో బాలీవుడ్లో ప్రవేశించి అతి పిన్న వయస్కుడైన నృత్య దర్శకునిగా సఖి చిత్రంలో 'మధుబాల కు నృత్య సహకారం అందించారు. 1955 లో జనక్ జనక్ పాయల్ బాజే చిత్రంలో మొట్టమొదటిసారిగా ప్రవేశిం చారు. ఆ చిత్రంలో ఆయన గిరిధర్ పాత్రలో చాలా ప్రతిభావంతుడైన నర్తకునిగా నటించారు. 1954 లో కథక్ పృత్యకళాకారిణి అయిన సావిత్రిని వివాహం చేసుకున్నారు. 1975 లో భారత ప్రభుత్వం ఆయనకు విశిష్ట వుర స్కారమైన పద్మశ్రీ అందజేసింది. ఆయన నిరంతరయంగా 9 గంటల 20 నిముషాలు కథక్ నృత్యం చేసి ప్రపంచ రికార్డును నెలకొల్పారు.



భారీ తగ్గింపు ధరలకు గూగుల్ పిక్సల్ 2 ఫోన్లు

న్యూఢిల్లీ : సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ గూగుల్ తన కొత్త స్మార్ట్ ఫోన్లు పిక్సల్ 2, పిక్సల్ 2 ఎక్స్‌ఎల్‌లను గత ఏడాది విడుదల చేసిన విషయం విదితమే. ఆరంభంలో ఈ రెండు ఫోన్ల ప్రారంభ ధరలు రూ. 61 వేలు, రూ. 73 వేలుగా ఉండేవి. అయితే, గత డిసెంబర్ నెలలో ఈ ఫోన్ల ధరలను గూగుల్ భారీగా తగ్గించింది. దీనితో చాలా తక్కువ ధరకే ఈ ఫోన్లు వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయి. కాగా, వీటి ధరలను గూగుల్ ఇంకా తగ్గించింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఈ ఫోన్లపై రూ. 11001, రూ. 8001 ఫ్లాట్ డిస్కౌంట్‌ను అందిస్తున్నారు. దీనికి తోడు సిటీ బ్యాంక్ డెబిట్ లేదా క్రెడిట్ కార్డులను ఉపయోగించి ఈ ఫోన్లను కొంటే అదనంగా రూ. 8 వేలు, రూ. 10 వేల క్యాష్‌బ్యాక్‌ను కూడా అందిస్తున్నారు. ఈ క్రమంలో డిస్కౌంట్, క్యాష్‌బ్యాక్ కలుపుకుని ఇప్పుడు గూగుల్ పిక్సల్ 2 ఫోన్లు కింద ఇచ్చిన ధరలకు వినియోగదారులకు లభిస్తున్నాయి. గూగుల్ పిక్సల్ 2 (64 జిబి) – రూ. 41,999 (రూ. 19001 తగ్గింపు) , గూగుల్ పిక్సల్ 2 (128 జిబి) – రూ. 50,999 (రూ. 19001 తగ్గింపు), గూగుల్ పిక్సల్ 2 ఎక్స్‌ఎల్ (64 జిబి) – రూ. 54,999 (రూ. 18001 తగ్గింపు) , గూగుల్ పిక్సల్ 2 ఎక్స్‌ఎల్ (128 జిబి) – రూ. 63,999 (రూ. 18001 తగ్గింపు) , ఫ్లిప్‌కార్ట్‌తో పాటు పలు ఎంపిక చేసిన ఆఫ్‌లైన్ స్టోర్లలో గూగుల్ పిక్సల్ 2 ఫోన్లను వినియోగదారులు తగ్గింపు ధరలకు కొనవచ్చు.




బాకీల చెల్లింపునకు పిఎన్‌బికి డెడ్‌లైన్

- మార్చిలోగా చెల్లించాలని ఆదేశం
- అంతర్గత వనరుల ద్వారా డబ్బు సమీకరించనున్న బ్యాంకు
- ఈ స్కామ్‌లో ఇప్పటి వరకు పది మంది ఉద్యోగుల సస్పెన్షన్
- నీరవ్ మోడీ కోసం వేట మొదలు
- ఇంటర్‌పోల్ 'రెడ్ కార్నర్' నోటీసు జారీ
- నీరవ్ మామ, వ్యాపార భాగస్వామి మేహుల్ పాస్‌పోర్ట్‌లు రద్దు
- రదుపై స్పందించేందుకు వారం రోజుల గడువు

న్యూఢిల్లీ : దేశీయ బ్యాంకింగ్ రంగాన్ని షాక్‌కు గురి చేసిన దాదాపు రూ. 11,300 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంకింగ్ (పిఎన్‌బి) కుంభకోణానికి సంబంధించి ఇతర బ్యాంకుల బాకీలను పిఎన్‌బి మార్చి 31లోగా చెల్లిస్తుందని సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించారు. చెల్లింపుల కోసం అంతర్గత వనరుల ద్వారా పిఎన్‌బి డబ్బును సమకూర్చుకోనున్నదని ఆయన చెప్పారు. ఈ కేసులో ఇప్పటి వరకు పది మంది పిఎన్‌బి ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఈ మోసంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ పిఎన్‌బి లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌ఒయు)లను ఉపయోగించి దేశంలోని ఇతర బ్యాంకుల నుండి రుణాలు పొందారు. ఈ ఎల్‌ఒయును చూపించి విదేశాల్లోని భారతీయ బ్యాంకుల నుంచి కూడా రుణాలు పొందవచ్చు. అలా కొంతమంది యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అలహాబాద్ బ్యాంక్ తదితర 30 బ్యాంకుల నుంచి రుణాలు పొందినట్లు తేలింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు పిఎన్‌బి రూ. 1,915 కోట్లు బకాయిలు పడింది. ఈ కేసును ప్రస్తుతం సిబిఐతో పాటు ఇడి దర్యాప్తు చేస్తున్నది. మరొక వైపు పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీని పట్టుకోవడానికి వేట మొదలైంది. అంతర్జాతీయ పోలీసు వ్యవస్థ 'ఇంటర్‌పోల్' ఆయనపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. నీరవ్‌తో పాటు ఆయన కుటుంబం జాడ కోసం కేంద్ర దర్యాప్తు సంస్థ '(సిబిఐ) చేసిన విజ్ఞప్తి మేరకు ఇంటర్‌పోల్ ఈ మేరకు నోటీసు జారీ చేయడం గమనార్హం. మరొక వైపు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సలహా మేరకు నీరవ్‌తో పాటు ఆయన మామ, వ్యాపార భాగస్వామి మేహుల్ చోక్సి పాస్‌పోర్ట్‌ను కూడా నాలుగు వారాల పాటు రద్దు చేశారు. పాస్‌పోర్ట్ చట్టం, 1967లోని సెక్షన్ 10 (3)(సి) కింద తమ పాస్‌పోర్ట్‌లను ఎందుకు రద్దు చేయరాదనే దానిపై నిందితులు వారం రోజులలోగా స్పందించవలసి ఉంటుందని, ఆ లోగా వారి నుంచి సరైన సమాధానం రాకుంటే వారి పాస్‌పోర్ట్‌లను రద్దు చేస్తామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంఇఎ) ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎంఇఎ ప్రతినిధి రవీష్ కుమార్ ఒక టివి చానెల్‌తో మాట్లాడుతూ, ఇడి సలహా మేరకు నిందితుల పాస్‌పోర్ట్‌లను రద్దు చేశామని తెలియజేశారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తమ ఉద్యోగుల్లో తాజాగా మరి ఎనిమిది మందిని పిఎన్‌బి సస్పెండ్ చేసింది.వారిలో జనరల్ మేనేజర్ స్థాయి అధికారి ఒకరు కూడా ఉన్నారు. తద్వారా ఇప్పటి వరకు సస్పెండ్ అయిన మొత్తం ఉద్యోగుల సంఖ్య 18కి చేరుకుంది.

పిఎన్‌బి కేసు
కీలక సూత్రధారి అరెస్ట్



న్యూఢిల్లీ : బ్యాంకింగ్ రంగంలోనే సంచలనం సృష్టిస్తున్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)లో చోటు చేసుకున్న రూ. 11 వేల కోట్ల కుంభకోణానికి సంబంధించిన కీలకమైన వ్యక్తిని శనివారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలియజేశారు. కేసులో కీలకమైన వ్యక్తి పిఎన్‌బి మాజీ డిప్యూటీ మేనేజర్ గోకుల్‌నాథ్ శెట్టి, ఎస్‌డబ్ల్యుఒ (సింగిల్ విండో ఆపరేటర్) మనోజ్ కారత్, నీరవ్ మోడీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు చెందిన అధికారి హేమంత్ భట్‌ను అదుపోకి తీసుకున్నారు. ముంబయిలోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం ఎదుట ఈ ముగ్గురినీ హాజరుపరచనున్నారు. రూ. 11 వేల కోట్ల కుంభకోణంలో నీరవ్ మోడీకి శెట్టి సహాయం చేసినట్లు అధికారులు తెలిపారు. శెట్టి ఇంటిలో గురువారం, శుక్రవారం సిబిఐ అధికారులు పలు సోదాలు జరిపారు. ఈ ముగ్గురుపై సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, అతడి భాగస్వామి మెహుల్ చోక్సీ పిఎన్‌బికి రూ. 11,400 కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా ఈ కేసు సంచలనం సృష్టించింది. చోక్సీకి చెందిన గీతాంజలి సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు వరుసగా దాడులు చేపట్టారు. ఇప్పటికే వారిద్దరి పాస్‌పోర్ట్‌లను విదేశాంగ శాఖ తాత్కాలికంగా రద్దు చేసింది. ఈ కేసు వెలుగులోకి రాక ముందే వారిద్దరూ విదేశాలకు చెక్కేశారు. దేశం విడిచి వెళ్లిపోయిన నీరవ్, చోక్సీ ఆచూకీ కోసం సిబిఐ అధికారులు ఇంటర్‌పోల్ అధికారుల సహాయం కోరారు.

రైలు బోగీలపై రిజర్వేషన్ చార్టుల ప్రదర్శనకు స్వస్తి



న్యూఢిల్లీ : రైలు బోగీలపై ప్రయాణికుల బెర్త్ రిజర్వేషన్ వివరాలకు సంబంధించిన చార్టులను అతికించడాన్ని ఆరు నెలల పాటు నిలిపివేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. మార్చి 1 నుండి దీనిని ఎ1, ఎ, బి కేటగరీ రైల్వే స్టేషన్లలో

- ఎ1, ఎ, బి కేటగరీ స్టేషన్లలో ఆర్నెలలు ప్రయోగాత్మకంగా అమలు
- ప్లాస్మా తెరపై యథావిధిగా రిజర్వేషన్ వివరాల ప్రదర్శన
- అన్ని జోన్లకు ఆదేశాలు జారీ చేసిన రైల్వే శాఖ

ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. ఈ మేరకు రైల్వే శాఖ అన్ని జోన్లకు ఆదేశాలు జారీ చేసింది. ఏది ఏమైనప్పటికీ, స్టేషన్లలో ఉండే చార్టు బోర్డులపై రిజర్వేషన్ చార్టులను అతికించడం మాత్రం కొనసాగుతుందని తెలిపింది. ఆయా స్టేషన్లలో ఏర్పాటు చేసిన ప్లాస్మా తెరలు యథావిధిగా చార్టుల్లోని వివరాలను ప్రదర్శిస్తాయి. న్యూఢిల్లీ, హజరత్ నిజాముద్దీన్, ముంబయి సెంట్రల్, చెన్నై సెంట్రల్, హౌరా, సీల్దా స్టేషన్లలోని అన్ని రైళ్లకు సంబంధించిన రిజర్వేషన్ బోగీలపై ఈ రిజర్వేషన్ చార్టులు అతికించడాన్ని మూడు నెలల పాటు ఆపేసిన తరువాత తాజాగా ఎ1, ఎ, బి కేటగరీ రైల్వే స్టేషన్లలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నారు. దీనికి సంబంధించిన ఆదేశాన్ని రైల్వే శాఖ ఈ నెల 13న జారీ చేసింది. గ్రీన్ ఇనీషియేటివ్‌లో భాగంగా పేపర్ రహిత సేవలు అందించాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ఈ విధానం వల్ల ఒక్క డివిజన్‌కు రూ. 60 లక్షలు ఆదా అవుతుందని రైల్వే శాఖ సూచించింది.

ప్రత్యేక రైలు, కోచ్ బుకింగ్ ఇక సులభమే

ఇది ఇలా ఉండగా, ప్రత్యేక రైలు లేదా కోచ్ కోసం చేసుకొనే బుకింగ్‌ను రైల్వే శాఖ మరింత సులభతరం చేసింది. వివాహ వేడుకలు, ఆధ్యాత్మిక యాత్రలు, విద్యా సంస్థలు, ఉద్యోగుల విహార యాత్రలకు ప్రత్యేక రైలు లేదా కోచ్ కావాలంటే ఏక గవాక్ష విధానం ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చు. ఈ మేరకు రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది వరకు ప్రత్యేక రైలు, కోచ్ బుక్ చేయాలంటే యాత్ర మొదలయ్యే స్టేషన్‌లో చీఫ్ బుకింగ్ సూపర్‌వైజర్ లేదా స్టేషన్ మాస్టర్‌ను సంప్రదించి రాతపూర్వకంగా విజ్ఞప్తి చేయవలసి వచ్చేది. ఇప్పుడు అవన్నీ అవసరమే లేదు. ఐఆర్‌సిఐసి ద్వారా నేరుగా ప్రత్యేక రైలు, కోచ్ బుక్ చేసుకోవచ్చు. ప్రత్యేక రైలు, కోచ్‌కు అయ్యే ఖర్చు చార్జీపై 5 శాతం పన్ను.. ఆ మొత్తంపై 30 శాతం సేవా పన్ను విధిస్తారు. ప్రత్యేక రైలు, కోచ్ కావాలంటే చాలా వరకు ట్రావెట్ ఏజెన్సీలను ఆశ్రయిస్తూ ఉంటారు.

తగ్గిన బంగారం ధర
వెండి కాస్త ప్రియం



న్యూఢిల్లీ : స్థానిక ఆభరణాల తయారీ దారుల నుంచి కొనుగోళ్లు మందగించడంతో బంగారం దూకుడుకు బ్రేకులు పడ్డాయి. వరుసగా రెండు రోజుల పాటు పెరిగిన పసిడి ధర శనివారం స్వల్పంగా తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో తులం (10 గ్రా) బంగారం ధర రూ. 70 మేర తగ్గి రూ. 31750 స్థాయికి చేరుకుంది. గత రెండు రోజుల్లో బంగారం ధర దాదాపు రూ. 520 మేర పెరిగింది. మరొక వైపు అంతర్జాతీయంగానూ బంగారం ధర తగ్గింది. 0.50 శాతం తగ్గడంతో ఔన్స్ బంగారం ధర 1346.50 డాలర్లకు చేరుకుంది. ఇక పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ రావడంతో వెండి ధర మాత్రం కాస్త పుంజుకుంది. శుక్రవారం వెండి ధర కిలోకు రూ. 580 మేర తగ్గింది. అయితే, శనివారం వెండి ధర మాత్రం రూ. 370 మేర పెరిగింది. తద్వారా కిలో ధర రూ. 39750 స్థాయికి చేరుకుంది. బంగారం ధర తగ్గడం, వెండి ధరలపై ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న పరిస్థితులు ప్రభావం చూపాయని బులియన్ ట్రేడింగ్ వర్గాలు తెలిపాయి.

అమెరికా సెనేట్‌లో ఇమిగ్రేషన్ బిల్లులకు బ్రేక్

- డ్రీమర్ల పరిస్థితి అగమ్యగోచరం
- కీలక సవరణలకు అమెరికా ఎగువసభ మోకాలడ్డు
- లక్షలాది మంది డ్రీమర్లు స్వదేశానికి వెళ్లవలసిన ముప్పు
- 25 బిలియన్ డాలర్లతో మెక్సికో వెంట గోడ నిర్మాణానికి ఓకే

వాషింగ్టన్ : లక్షలాది మంది 'డ్రీమర్ల'ను అయోమయంలో పడేసేలా అమెరికా కాంగ్రెస్‌లోని ఎగువసభ 'సెనేట్' ఇమిగ్రేషన్ చట్టానికి చేసిన కొన్ని కీలకమైన సవరణల ఆమోదానికి ససేమిరా అంది. ఈ చర్యతో ప్రవాస భారతీయులకు లబ్ధి చేకూర్చే చర్యల అమలుకు అడ్డుకట్ట పడినట్లయింది. సెనేటర్లు తిరస్కరించిన వాటిలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక ప్రతిపాదన కూడా ఉండడం గమనార్హం. సెనేట్‌లో చర్చ సందర్భంగా ట్రంప్ ప్రభుత్వం 18 లక్షల మంది డ్రీమర్లకు పౌరసత్వం కల్పించేందుకు అంగీకరిస్తూ ఒక ప్రతిపాదన చేసింది. అయితే, ఈ ప్రతిపాదనకు సెనేటర్లు అంగీకరించలేదు. ట్రంప్



మద్దతుతో ప్రవేశపెట్టిన ఈ బిల్లు సెనేట్‌లో 39-60 వోట్ల తేడాతో వీగిపోయింది. ఫలితంగా అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాం నాటి డిఫర్డ్ యాక్షన్ ఫర్ చైల్డ్‌హుడ్ ఎరైవల్స్ (డిఎసిఎ) ప్రోగ్రామ్ కింద నమోదైన 690,000 మంది డ్రీమర్లతో పాటు డిఎసిఎ కింద నమోదు కాకపోయినా అర్హులైన మరి 1.1 మిలియన్ల మంది మార్చి 5 తరువాత స్వదేశాలకు బలవంతంగా వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది. మరొక వైపు వీసాల జారీలో లాటరీ విధానం రద్దు సహా దేశాల వారీగా గ్రీన్ కార్డుల సంఖ్య పరిధి ఎత్తివేతకు సంబంధించిన బిల్లులను కూడా సెనేట్ తిరస్కరించడంతో ప్రవాస భారతీయులకు నిరాశ ఎదురైంది. కాగా, అమెరికా వలస విధానంలో కీలక సంస్కరణలకు ఉద్దేశించిన మొత్తం నాలుగు బిల్లులను సెనేట్ తిరస్కరించింది. సెనేట్ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సవరణ ఆమోదం పొందలేకపోయిందని రిపబ్లికన్ సెనేటర్ మార్కో రూబియో అన్నారు. ఈ విషయంలో 2013 నుంచి తాము కృషి చేస్తున్నామని, ఇమిగ్రేషన్ విధానానికి ఎక్కువగా సవరణలను ఒకేసారి ప్రతిపాదిస్తే అవి ఆమోదం పొందే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. పోతే, మెక్సికో సరిహద్దు వెంట గోడ నిర్మాణానికి 25 బిలియన్ డాలర్ల ఖర్చు చేసేందుకు మాత్రం సెనేట్ ఒప్పుకుంది.

4 జిబి ర్యామ్‌తో 'నోకియా 6'



న్యూఢిల్లీ : హెచ్‌ఎండి గ్లోబల్ సంస్థ తన నోకియా 6 స్మార్ట్ ఫోన్‌ను తాజాగా విడుదల చేసింది. ఇప్పటి వరకు ఈ ఫోన్ లో 3జిబి ర్యామ్ మాత్రమే ఉండేది. అయితే, ఇకపై 4 జిబి ర్యామ్ తో కూడా లభించనుంది. 3జిబి ర్యామ్ ఫోన్ ధర రూ. 14,999 ఉండగా, 4 జిబి ర్యామ్ ఫోన్ ధరను రూ. 16,999 గా నిర్ణయించారు. 3 జిబి ర్యామ్ ఫోన్‌లో ఉన్న ఫీచర్లే 4 జిబి ర్యామ్ ఫోన్‌లోనూ ఉన్నప్పటికీ, ఇంటర్నల్ స్టోరేజ్ మాత్రం 32 జిబి నుంచి 64 జిబికి పెంచారు. అలాగే మెమొరీ కార్డు ద్వారా 128 జిబి వరకు పెంచుకోవచ్చు. ఈ నెల 20 నుండి ఫ్లిప్ కార్ట్‌లో ఈ ఫోన్ అమ్మకాలు ప్రారంభం అవుతాయి. నోకియా 6 స్పెసిఫికేషన్‌లు : 5.5 హెచ్‌డి ఐపిఎస్ డిస్‌ప్లే, 3/4 జిబి ర్యామ్, 32/64జిబి ఇంటర్నల్ స్టోరేజ్ (128జిబి ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్), ఆండ్రాయిడ్ 7.1 నూగట్ ఆపరేటింగ్ సిస్టం, స్నాప్‌డ్రాగన్ 430 ప్రాసెసర్, బ్యాక్ కెమెరా: 16 మెగాపిక్సల్, ఫ్రంట్ కెమెరా: 8 మెగాపిక్సల్, 4జి వీవో ఎల్‌టిఇ, బ్లూటూత్ 4.1, ఎన్‌ఎఫ్‌సి, 1080/1920 పిక్సల్స్ రిజల్యూషన్, 3000 ఎంఎహెచ్ బ్యాటరీ.

రెండు కొత్త ప్రీపెయిడ్ ప్లాన్లను
ప్రవేశపెట్టిన బీఎస్‌ఎన్‌ఎల్

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికమ్ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్‌ఎన్‌ఎల్) తన ప్రీపెయిడ్ కస్టమర్ల కోసం రెండు కొత్త ప్లాన్లను తాజాగా ప్రవేశపెట్టింది. రూ. 99, రూ. 319 పేరిట ఈ రెండు ప్లాన్లు అందుబాటులోకి వచ్చాయి. రూ. 99 ప్లాన్‌ను రీచార్జి చేసుకుంటే కస్టమర్లకు 26 రోజుల పాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ వస్తాయి. నేషనల్ రోమింగ్ కూడా లభిస్తుంది. ఉచితంగా పర్సనలైజ్డ్ రింగ్ బ్యాక్ టోన్ లభిస్తుంది. అలాగే రూ. 319 ప్లాన్‌లో కూడా ఈ బెనిఫిట్సే లభిస్తాయి. కాకపోతే ఈ ప్లాన్ వాలిడిటీ 90 రోజులుగా ఉంది.

పాప్4 10 ఆండ్రాయిడ్ ట్యాబ్లెట్‌ను
విడుదల చేసిన అల్కాటెల్

న్యూఢిల్లీ : స్మార్ట్ ఫోన్ తయారీ సంస్థ అల్కాటెల్ తన కొత్త ఆండ్రాయిడ్ ట్యాబ్లెట్ పిసి పాప్4 10 ను తాజాగా విడుదల చేసింది. రూ. 10,999 ధరకు ఈ ట్యాబ్లెట్ వినియోగదారులకు ఫ్లిప్‌కార్ట్ సైట్‌లో ప్రత్యేకంగా లభిస్తున్నది. అల్కాటెల్ పాప్4 10 విశిష్టతలు : 10.1 అంగుళాల డిస్‌ప్లే, 1920/1200 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, 1.4 గిగాహెర్ట్జ్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 430 ప్రాసెసర్, 2 జిబి ర్యామ్, 16 జిబి స్టోరేజ్, 32 జిబి ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 6.0 మార్ష్‌మాలో, వైఫై, బ్లూటూత్ 4.2, వైఫై డైరెక్ట్, 5830 ఎంఎహెచ్ బ్యాటరీ.

రూ. 6 వేల కోట్లు మాత్రమే చెల్లిస్తాం : పిఎన్‌బి

న్యూఢిల్లీ : రూ. 6 వేల కోట్ల బకాయిలను మాత్రమే తాము చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) స్పష్టం చేసింది. బకాయిలు పడ్డ బ్యాంకులకు మొత్తం నగదును చెల్లించలేమని అంటూ పిఎన్‌బి చేతులెత్తేసింది. దీనితో బ్యాంకర్లు ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించుకున్నారు. పిఎన్‌బి అంశం గురించి చర్చించేందుకు శనివారం పలు బ్యాంకర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి పిఎన్‌బి కూడా హాజరైంది. సమావేశంలోనే పిఎన్‌బి ఈ విషయాన్ని వెల్లడించింది. పిఎన్‌బిలో రూ. 11 వేల కోట్ల భారీ కుంభకోణం వెలుగు చూసిన విషయం విదితమే. పిఎన్‌బి అధికారులు కొందరు మధ్యవర్తిగా ఉండి కొంత మంది ఖాతాదారులకు లబ్ధి చేకూరేందుకు తప్పుడు లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌ఒయు)ల ద్వారా కుట్ర పన్ని భారీగా మోసానికి పాల్పడ్డారు. అయితే, ఈ బకాయిలను పిఎన్‌బినే స్వయంగా బ్యాంకుర్లకు చెల్లించాలని అధికారులు శుక్రవారం ఆదేశించారు. మార్చి చివరి వారంలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయవలసిందిగా అధికారులు కోరారు. అంత మొత్తాన్ని చెల్లించేందుకు పిఎన్‌బి అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే బ్యాంకర్లు ఆర్‌బిఐని ఆశ్రయించాలని నిర్ణయించుకున్నారు. పిఎన్‌బి మధ్యవర్తిగా ఉండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అలహాబాద్ బ్యాంక్ తదితర 30 బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు సాయపడినట్లు తేలింది. ఇందులో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు పిఎన్‌బి రూ. 1,915 కోట్లు, ఎస్‌బిఐకి రూ. 1,360 కోట్లు మేరకు పిఎన్‌బి బకాయి పడింది. ఈ భారీ కుంభకోణానికి సంబంధించి కీలక సూత్రధారి అయిన పిఎన్‌బి మాజీ డిప్యూటీ మేనేజర్ గోకుల్‌నాథ్ శెట్టిని, మరి ఇద్దరిని సిబిఐ అధికారులు అరెస్టు చేశారు.

అమెజాన్ గోదాంపై 16 కేసులు నమోదు

హైదరాబాద్ : ప్రముఖ ఇ- కామర్స్ సంస్థ అమెజాన్‌కు చెందిన గోదాంలో తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేశారు. హైదరాబాద్ టోలిచౌకిలోని గోదాంలో సోదాలు జరిపిన అధికారులు ప్రతి వస్తువును క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు ఉల్లంఘించడంపై వారు 16 కేసులు నమోదు చేశారు. తమ సోదాల్లో లభించిన నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వస్తువులను వారు సీజ్ చేశారు. కేసు నమోదు చేసినట్లు అధికారి భాస్కర్ రెడ్డి తెలియజేశారు.

రిలయన్స్ జియో మరొక ఆఫర్

ముంబయి : తమ వినియోగదారులకు రిలయన్స్ జియో మరొక ఆఫర్ ప్రకటించింది. కొత్త స్మార్ట్ ఫోన్ వినియోగదారులు మొదటిసారి జియో నెట్‌వర్క్‌ను యాక్టివేట్ చేసుకుంటే ఫుట్‌బాల్ ఆఫర్ అందుబాటులోకి వస్తుందని జియో స్పష్టం చేసింది. కొత్త స్మార్ట్ ఫోన్ కస్టమర్లకు ఫుట్‌బాల్ ఆఫర్ కింద రూ. 2,200 క్యాష్‌బ్యాక్ ఇస్తామని సంస్థ తెలియజేసింది. ఫుట్‌బాల్ ఆఫర్ కింద రూ. 50 చొప్పున 44 క్యాష్‌బ్యాక్ వోచర్లను ఇవ్వనున్నట్లు రిలయన్స్ జియో తెలియజేసింది. షావోమి, శాంసంగ్, మోటోరోలా, ఆసుస్, హువావే, ప్యానాసోనిక్, ఎల్‌జి, నోకియా, మైక్రోమ్యాక్స్ వంటి పలు డివైస్‌లను కొనుగోలు చేసే వినియోగదారులకు ఫుట్‌బాల్ ఆఫర్ అందుబాటులో ఉంటుందని జియో వెల్లడించింది. జియో వినియోగదారులు రూ. 198, రూ. 299తో రీచార్జి చేసుకుంటే 44 జియో వోచర్లు మైజియో అకౌంట్‌లో క్రెడిట్ అవుతాయని సంస్థ వెల్లడించింది. కొత్త, పాత జియో వినియోగదారులకు ఫుట్‌బాల్ ఆఫర్ వర్తిస్తుందని రిలయన్స్ జియో ప్రకటించింది. మార్చి 31 వరకు మైజియో యాప్ ద్వారా ఫుట్‌బాల్ ఆఫర్‌ను ఉపయోగించుకోవచ్చని సంస్థ వెల్లడించింది. క్యాష్‌బ్యాక్ వోచర్లను ఉపయోగించుకోకపోతే 2022 మే 31న పని చేయవని జియో తెలిపింది.

జియో ఫోన్‌ను ఇప్పుడు ఇలా కూడా సొంతం చేసుకోవచ్చు

బెంగళూరు: జియో 4జి ఫోచర్ ఫోన్‌ను ఇకపై ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ నుంచి కూడా కొనుగోలు చేసుకోవచ్చు. రూ. 1500 రిఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి ఫోన్‌ను కొనుగోలు చేసుకోవచ్చని అమెజాన్ సూచించింది. జియో 4జి ఫీచర్ ఫోన్‌ను గత ఏడాది జూలై 21న రిలయన్స్ ప్రకటించింది. మొత్తం 50 కోట్ల మంది ఫీచర్ ఫోన్ యూజర్లను లక్ష్యంగా చేసుకుని ఈ ఫోన్‌ను తీసుకువచ్చింది. 2.4 అంగుళాల డిస్‌ప్లే, 2 ఎంపి రియర్ కెమెరా, 2000 ఎంఎహెచ్ బ్యాటరీ, మైక్రో ఎస్టీ కార్డు సౌలభ్యం మొదలైనవి ఈ ఫోన్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ ఫోన్ 22 భారతీయ భాషలను సపోర్ట్ చేస్తుంది. రూ. 153 నెలవారీ రీచార్జ్ ప్యాక్‌తో వచ్చిన ఈ ఫోన్ కోసం గత నెలలో జియో రూ. 49తో అత్యంత చవకైన ప్లాన్‌ను ప్రకటించింది. ఈ ప్యాక్‌తో యూజర్లు అపరిమితంగా వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు. అంతే కాదు. ఈ ఫోన్ కోసం అభివృద్ధి చేసిన ఫేస్‌బుక్ యాప్‌ను ఈ నెల 14న విడుదల చేసింది. ఫలితంగా జియో ఫోన్లలోనూ ఫేస్‌బుక్‌ను చూసుకునే అవకాశం దక్కింది.

ఈ జూన్ నాటికి దేశంలో 5జి సేవలు

- కసరత్తు ప్రారంభం
- 5జి సేవల మార్గసూచీ ఖరారు కానుంది
- ఒక కమిటీని ఏర్పాటు చేశాం... కసరత్తు ప్రారంభించాం
- కేంద్ర టెలికమ్ శాఖ



న్యూఢిల్లీ : ఈ ఏడాది జూన్ నాటికి దేశంలో 5జి సేవలకు సంబంధించిన మార్గసూచీ ఖరారు కానున్నట్లు కేంద్ర టెలికమ్ శాఖ (డిఒటి) భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఒక కమిటీని డిఒటి ఏర్పాటు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా 5జి సేవలు అందుబాటులోకి వచ్చే నాటికి మన దేశంలో కూడా ఆ సేవలను అందిపుచ్చుకునేందుకు కసరత్తు ప్రారంభించినట్టు సమాచారం. 5జి సిమ్‌లకు కొత్త నంబర్ల రూపకల్పన చేస్తున్నామని, దీని ద్వారా కార్లలోని సెన్సర్ల ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించే ఏర్పాట్లు చేసినట్లు డిఒటి తెలియజేసింది. కాగా, 5జి సేవలకు సంబంధించిన ప్రపంచ ప్రమాణాలు ఈ ఏడాదిలోనే తుది రూపు దిద్దుకోగలవని భావిస్తున్నారు. భారత్‌లో కూడా 5జి సేవలు అందేలా చర్యలను ప్రారంభించడం గమనార్హం.



విద్యార్థినిపై లెక్చరర్ అత్యాచారం

హమీర్‌పూర్: విద్యాబుద్ధులు నేర్పాల్సిన లెక్చరరే ఓ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. కాలేజీ స్టాఫ్‌రూమ్‌కు పిలిపించుకొని అఘాయిత్యానికి ఒడిగట్టాడు. హిమాచల్‌ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌కు చెందిన ఓ కాలేజీలో చోటు చేసుకున్న ఈ దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రైవేట్ కాలేజీకి చెందిన కెమిస్ట్రీ లెక్చరర్.. స్టడీ మెటీరియల్ ఇస్తానని చెప్పి ఓ విద్యార్థినిని స్టాఫ్‌రూమ్‌కు పిలిపించుకున్నాడు. ఆ తర్వాత ఆమెను బెదిరించి కాళ్లు, చేతులను తాళ్లతో బంధించి అక్కడే అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ విషయాన్ని ఎవరికైనా చెబితే ల్యాబ్ పరీక్షల్లో ఫెయిల్ చేయిస్తానని బెదిరించడంతో బాధితురాలు భయపడిపోయింది. బాధితురాలి స్నేహితురాళ్లతో కొంత మంది ఆమె పరాభవంగా ఉండటాన్ని గమనించి ప్రశ్నించగా.. జరిగిన అన్యాయాన్ని చెప్పుకొని బోరుమంది. విషయం కాస్తా తల్లిదండ్రులకు తెలియడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఈ అత్యాచార ఉదంతంపై హిమాచల్‌ప్రదేశ్ అట్టుడుకుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల విద్యార్థినీ విద్యార్థులు తరగతులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. నిందితుడికి ఉరిశిక్ష విధించాలని విద్యార్థి సంఘాలు ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశాయి. బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడు కెమిస్ట్రీ లెక్చరర్‌ను పోలీసులు శుక్రవారం (ఫిబ్రవరి 16) అదుపులోకి తీసుకున్నారు. బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

జగన్‌కు పీకే అండా? లేక గుదిబండా?

• గట్టెక్కించే పీకేపై వైసీపీ నాయకత్వంలో విశ్వాసం ఎంత • పీకే రూట్ మ్యాప్‌కు భిన్నంగా జగన్ పాదయాత్ర • నంద్యాల ఉప ఎన్నికల తరువాత పీకే సలహాలపై వైసీపీ నాయకత్వ వైఖరి మారిందా • పీకేను పక్కనెట్టకుండానే పక్కనపెడుతున్న జగన్ • ఇక సొంత నిర్ణయాలతో జనంలోకి వెళ్లాలని యోచన • ఉత్తరాది పరిస్థితులకు దక్షిణాది పరిస్థితులు భిన్నవైనవన్న యోచన • ఇక్కడి జనం నాడిని బట్టే మనం నడవాలని వైసీపీ నిర్ణయం



(ఏపీ–పొలిటికల్ బ్యూరో) : పార్టీలను విజయపంథాలో నడిపించే వ్యూహకర్తగా ఉత్తరాధిన పేరుగాంచిన ప్రశాంత్ కిశోర్(పీకే) హవా దక్షణాధిన పారడంలేదా....? తనను 2019 ఎన్నికల్లో గట్టెక్కిస్తాడని భావించి ఏపీకి దిగుమతి చేసుకొన్న వైసీపీ నాయకత్వం ఇప్పుడు ఆ పీకేపై ఉంచుకొన్న నమ్మకాన్ని సడిలించుకొంటోందా...? వైసీపీకి అండగా వచ్చిన పీకే చివరకు గుదిబండగా మారాడా...? అన్న చర్చ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో సాగుతోంది. వైసీపీ ప్లీనరికి ముందు ప్రశాంత్ కిశోర్ పేరు మార్మోగింది. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పార్టీ నేతలతో చేపట్టే ప్రతి సమీక్షా సమావేశానికి ప్రశాంత్ కిశోర్ హాజరు కనిపించేది. నేరుగా వై.ఎస్.జగన్‌తోపాటు పార్టీ నేతలకు ప్రశాంత్ కిశోర్ కూడా సలహాలు, సూచనలు చేసేవారు. అలాంటి ప్రశాంత్ కిశోర్ ఇప్పుడు వైసీపీ రాజకీయాలలో పెద్దగా కనిపించకపోవడానికి కారణం ఏమిటీ...? ప్రశాంత్ కిశోర్ స్వయంగా వ్యూహరచన చేసిన ప్రజా సంకల్పయాత్రలో ఎక్కడా ఆయన పేరు ప్రస్తావనకు రావడంలేదు. అంతేకాకుండా ప్రజా సంకల్పయాత్ర రూట్ మ్యాప్ ఎలా ఉండాలి అన్న దానిపై గూగుల్ మ్యాప్ ఆధారంగా ప్రశాంత్ కిశోర్ బృందం రూపొందించినట్లు సమాచారం. ఈ రూట్ మ్యాప్ ప్రకారమే పాదయాత్ర చేయాలని వై.ఎస్.జగన్‌కు ప్రశాంత్ కిశోర్ స్పష్టంగా సూచించినట్లు తెలిసింది. కానీ ఈ రూట్ మ్యాప్‌కు భిన్నంగా వైసీపీ సీనియర్లు రూపొందించిన రూట్ మ్యాప్‌లో ప్రస్తుతం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన ప్రజా సంకల్పయాత్ర కొనసాగిస్తున్నారు. దీంతో వైసీపీ నేతలు కొందరు ఊపిరిపీల్చుకొంటున్నట్లు తెలుస్తోంది. వైసీపీ పార్టీ వ్యవహారాలపై ప్రశాంత్ కిశోర్ బృందం అధ్యయనం చేసి కొన్ని వాస్తవాలను బయటకు తీసినా పార్టీ నేతలపై ఆ బృందం చేసిన సర్వేలు మాత్రం రుచించలేదు.

పీకే వ్యూహం ఎక్కడ బెడసి కొట్టింది....?

సాధారణ ఎన్నికలు మరో ఏడాదిన్నరలో ఉన్న సమయంలో నంద్యాల అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలలో వైసీపీ ఘోర పరాజయం పాలవడంతో పీకే వ్యూహం బెడసికొట్టిందని సమాచారం. ఆ ఉప ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి 22 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుచేసి అప్పటికే టీడీపీలో చేరారు. ఆ ఎమ్మెల్యేలను సస్పెండ్‌చేయాలని, ఉప ఎన్నికలకు రావాలని అధికార టీడీపీపై పదేపదే వైసీపీ సవాల్ విసిరింది. అయినా టీడీపీ సర్కార్ పట్టించుకోకుండా వైసీపీ నంచి ఫిరాయింపు చేసిన ఎమ్మెల్యేలలో నలుగురికి మంత్రి పదవులు కూడా ఇచ్చింది. అయితే అప్పటికే నంద్యాల ఎమ్మెల్యేగా ఉన్న భూమా మరణించడం, ఉప ఎన్నికలు అనివార్యం కావడం, ఆ ఎన్నికల్లో పోటీచేస్తానని వైసీపీ ప్రకటించడం నాడు రాజీయాలను వేడెక్కించింది. ఈ ఉప ఎన్నికల్లో టీడీపీ గెలిస్తే ఇక ఆ పార్టీ హవాకు తిరుగుండదు అని రాజకీయ వర్గాలు నాడు ప్రకటించాయి. అదే స్థానంలో ఒకప్పటి తన స్థానమైన నంద్యాలను తిరిగి వైసీపీ సాధించుకొంటే మాత్రం ఇక వై.ఎస్.జగన్ సీఎం కావడం ఖాయమన్న చర్చ కూడా సాగింది. దీంతో ఈ నంద్యాల ఉప ఎన్నికలను టీడీపీ, వైసీపీ రెండు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది. ఈ ఉప ఎన్నికల్లో గెలుపుకోసం ప్రజలను ఆకట్టుకోవడం కోసం నాడు ఎన్నికల ప్రచారంలో వై.ఎస్.జగన్ ప్రశాంత్ కిశోర్ రాసిచ్చిన స్క్రిప్ట్‌నే చదివారని సమాచారం. నంద్యాల ఉప ఎన్నికల ప్రచార సమయంలో సీఎం చంద్రబాబును బహిరంగంగా ఉరి తీయాలని, కాల్చి చంపాలని వంటి పరుష పదజాలం నాడు వై.ఎస్.జగన్ పలు సార్లు చేశారు. ఈ వ్యాఖ్యలపై విద్యావంతులు, ఉద్యోగ, మేధావి వర్గం నుంచి విమర్శలువెల్లువెత్తుతున్నాయన్న ప్రచారం కూడా నాడు జరిగింది. ఈ ఉప ఎన్నికల్లో పీకే వ్యూహం బెడసి కొట్టడం, వైసీపీ ఘోర ఓటమిని కూడగట్టుకోవడంతో పరిస్థితి అతా తలకిందులైంది. నాటినుంచే వైసీపీలో ప్రశాంత్ కిశోర్ ప్రభావం తగ్గిందన్న ప్రచారం సాగుతోంది.

పార్టీలో వ్యతిరేకత రాకుండా వైసీపీ జాగ్రత్తలు...?

నంద్యాల ఓటమి అంశాన్ని పక్కనెడితే నాడు పీకే వ్యవహార శైలీ వైసీపీ నేతలలో తీవ్ర ఆగ్రహం తెప్పించిన ఘటనలు ఉన్నాయి. పార్టీ నేతలపై సర్వేలు, వారికి ప్రజల్లో ఉన్న మద్దతుపై పీకే బృందం పలు సర్వేలు చేసింది. స్వయంగా పార్టీ నేతలతో ఆ బృందం చర్చించి వైసీపీ నాయకత్వానికి నివేదికలు ఇచ్చింది. దీని ప్రకారం చూస్తే పార్టీలోని సీనియర్లకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కకపోగా, ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలలో సగానికిపైగా సీట్లు గల్లంతయ్యే పరిస్థితి అని ఆ నివేదిక పేర్కొంది. దీంతో ప్రశాంత్ కిశోర్ నివేదికపై నాడు సహజంగానే వైసీపీ నేతల్లో తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఉత్తరాధిన పరిస్థితులకు దక్షణాధి పరిస్థితులకు పూర్తి భిన్నమని, ప్రశాంత్ కిశోర్ నివేదిక కూడా పూర్తిగా వ్యర్థమన్న అభిప్రాయాన్ని నాడు కొందరు వైసీపీ నేతలు వ్యక్తంచేయడమే కాకుండా పార్టీ నాయకత్వం ముందు కూడా ఉంచారు. కొందరు నేతలు వై.ఎస్.జగన్ ముందే స్వయంగా ప్రశాంత్ కిశోర్ ఎవరు...మీరే మా హీరోగా ఉండగా ఆయనెందుకు అని బహిరంగంగా వ్యాఖ్యానించారు. మీమ్మల్నీ చూసి ఓట్లు పడతాయే తప్పా ప్రశాంత్ కిశోర్ వ్యూహానికి ఓట్లు వేయరని వారు తేల్చిచెప్పారు. ఇలా కిందస్థాయిలో కూడా పార్టీ నేతలు ప్రశాంత్ కిశోర్‌పై మండిపడ్డారు. దీంతో నాటి నుంచే వైసీపీ అగ్రనాయకత్వం మేలుకొందని, ప్రశాంత్ కిశోర్‌ను పక్కనెట్టిందని ప్రచారం సాగుతోంది.

నిధులను కేటాయించినప్పుడు ఎలా ఖర్చు చేశారని అడిగే హక్కు ఉంది



హైదరాబాద్,సూర్యబ్యూరో: నిధులు ఇచ్చినప్పుడు లెక్కలు అడిగే హక్కు ఉంటుందన్న మాజీ సీఎస్ కృష్ణారావు పవన్ కల్యాణ్, జయప్రకాష్ నారాయణ, ఉండవల్లిల ఆధ్వర్యంలో జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ సమావేశాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో జేపీ వ్యక్తపరిచిన అభిప్రాయాన్ని ఏపీ మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు తప్పుబట్టారు. ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టుకు లేదా పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించినా దానికి సంబంధించిన లెక్కలను కేంద్రం అడగకూడదని జేపీ చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవించనని ఐవైఆర్ అన్నారు. నిధులను కేటాయించినప్పుడు వాటిని దేనికి ఖర్చు చేశారు? ఎలా ఖర్చు చేశారు? అని అడిగే హక్కు కేంద్రానికి ఉంటుందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ విధివిధానాల్లో చేర్చితే బాగుంటుందని సూచించారు.

మొదటి పేజీ తరువాయి

బంధం బలపడింది



గౌరవించుకుంటాయన్నారు. రౌహానీ నేతృత్వంలో ఇరు దేశాల సంబంధాలు బలోపేతమయ్యాయన్నారు. అనుసంధానతను విస్తరించాలని తాము ఆకాంక్షిస్తున్నామని, చాబహార్ నౌకాశ్రయం అభివృద్ధికి దోహదపడటానికి అనుమతించిన రౌహానీ దార్శనికతను మోడీ ప్రశంసించారు. ఆఫ్ఘనిస్థాన్ సురక్షితంగా, సౌభాగ్యవంతంగా ఉండాలని భారత్, ఇరాన్ కోరుకుంటున్నట్లు చెప్పారు. తమ పొరుగు దేశాలు ఉగ్రవాద రహిత దేశాలుగా మారాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఇరాన్ అధ్యక్షుడు రౌహానీ మాట్లాడుతూ భారత్–ఇరాన్ సంబంధాలు వాణిజ్యం, దౌత్యం మొదలైనవాటికి అతీతమైనవని పేర్కొన్నారు. ఆ సంబంధాలు చారిత్రాత్మకం, నాగరికతతో కూడినవన్నారు. భారతదేశంతో వ్యూహాత్మక సంబంధాలు ఉన్నాయని, మరీ ముఖ్యంగా రవాణా, ఇంధనం రంగాల్లో పటిష్ట బాంధవ్యం ఉందన్నారు. ఉగ్రవాదం, అతివాదంపై పోరాడాలని ఇరు దేశాలు నిర్ణయించాయన్నారు. ప్రాంతీయ సంఘర్షణలను దౌత్యం, రాజకీయ చొరవ ద్వారా పరిష్కరించుకోవాలని పిలువునిచ్చారు. చాబహార్ పోర్టు అభివృద్ధిని మోడీ శ్లాఘించారు.

టీడీపీ అంటే తెలుగు డ్రామా పార్టీ



ఇక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంతో సీఎం చంద్రబాబు నాయుడు ఎందుకు పోరాడలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చంద్రబాబు ఇద్దరు కలిసి డ్రామాలాడుతున్నారని జైరాం రమేష్ అన్నారు. టీడీపీ అంటే తెలుగు డ్రామా పార్టీ అని విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో కడపలోని స్టీల్ ప్లాంట్, వైజాగ్‌లో పెట్రోలియం యునివర్సిటీ, రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విభజన చట్టంలో పెట్టామని జైరాం తెలిపారు. అంతేకాక పోలవరం ప్రాజెక్టు ఒక అవినీతి ప్రాజెక్టుగా మారిందని ఆయన పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే బీజేపీతో తాడోపేడో తేల్చుకోవాలని జైరాం రమేష్ సూచించారు.

అన్యాయాన్ని సహించం



న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అందరి సహకారంతో రాష్ట్ర హక్కులను సాధించుకోవాలన్నారు. పార్లమెంటులో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాల్సిందేనని సీఎం అన్నారు.

నిరుత్సాహ పడితే ఏం చేయలేం : రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నిరుత్సాహ పడితే ఏం చేయలేమని చంద్రబాబు అన్నారు. విభజన తర్వాత రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపలేకపోతున్నామని, నవనిర్మాణ దీక్ష చేస్తున్నామన్నారు. హక్కుల కోసం ఎక్కడా రాజీపడే ప్రసక్తేలేదని స్పష్టంచేశారు. ఇది ఐదు కోట్ల జనాభాకు, కేంద్రానికి సంబంధించిన విషయమని తెలిపారు. హామీలన్నీ నెరవేర్చాలని ఐదు కోట్లమంది ప్రజల తరపున మరోసారి డిమాండ్ చేస్తున్నానని అన్నారు. చేయని తప్పునకు శిక్ష అనుభవిస్తున్నామని, హేతుబద్ధతతో విభజన జరిగితే ఈ పరిస్థితి వచ్చేది కాదని చంద్రబాబు అన్నారు.

కేంద్రం ఏం ఇచ్చిందో చర్చకు సిద్ధం...

రాష్ట్రానికి కేంద్రం ఏం ఇచ్చిందో చర్చకు సిద్ధమని చంద్రబాబు ప్రకటించారు. తెలుగు జాతికి అన్యాయం జరిగితే ఎలాంటి త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. ఇలాంటి కీలక సమయంలో కొందరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇంకొందరు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, మరికొందరు అకౌంట్స్ అడుగుతున్నారని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడిని కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

విద్యార్థులు మొక్కుబడిగా చదవద్దు...

విద్యార్థులు మొక్కుబడిగా చదువుకోవడం మంచిది కాదని సీఎం అన్నారు. తరగతి గదుల్లో చదువుకుని క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు రాబెట్టాలని సూచించారు. శనివారం ఆయన తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్టు చెప్పారు. విద్యార్థులు అభ్యసించిన చదువు మన సమాజానికి ఉపయోగ పడితేనే అది సార్థకత అవుతుందన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తి కాదని, విద్యే ముఖ్యమని స్పష్టంచేశారు. వారు ఎంత సంపాదించి ఇచ్చినా చదువు, జ్ఞానం లేకపోతే అదంతా వృథాగానే మిగిలిపోతుందని సీఎం వివరించారు. ప్రపంచంలో పిల్లలు, యువత అధికంగా ఉండే దేశం భారత్ అని అన్నారు. 20 ఏళ్ల కంటే ముందే తాను ఐటీకి ప్రాధాన్యం ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. సాంకేతిక వినియోగంతోనే మరిన్ని సంస్కరణలు సాధ్యమవుతాయన్నారు. రాష్ట్ర విభజనతో అన్ని విధాలా ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

20 ఏళ్ల క్రితమే ఐటీకి ప్రాధాన్యం...

నరసరావుపేట మండలం కాకానిలో జేఎన్టీయూ భవనాల నిర్మాణానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలని, మొక్కుబడి చదువులు వద్దని సూచించారు. ఆనంద వాతావరణంలో విద్యార్థులు చదువుకోవాలని, తరగతి గదిలో చదువుకుని క్షేత్రస్థాయిలో ఫలితాలు రాబట్టాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

హోదా కోసం ఉద్యమం ఉద్ధృతం

వలేటివారిపాలెం, రోళ్లపాడు క్రాస్‌రోడ్డు, కూని పాలెం క్రాస్ రోడ్డు మీదుగా పోకూరు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు జిల్లా కోర్టు నుంచి 50 మంది న్యాయవాదులు ప్రత్యేక హోదా కోసం వైకాపా ఎంపిల చేత జగన్ రాజీనామా చేయిస్తామని ప్రకటించిన తరుణంలో ఆయనకు మద్దతుగా ప్రజా సంకల్పయాత్రకు సంఘీ భావంగా పాదయాత్రలో జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు జగన్‌తో మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం మీరు తీసుకున్న నిర్ణయం సాహసోపేతమని అన్నారు. దీనికి స్పందించిన జగన్ రాష్ట్ర ప్రయోజనాలకోసం హోదా సాధించేందుకు ఉద్యమాన్ని వేగవంతం చేస్తామని తెలిపారు.

దీంతో పాటు న్యాయవాదులు 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు తన మ్యానిఫెస్టోలో న్యాయవాదులకు సంబంధించిన 18 హామీలను ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని జగన్ దృష్టికి తెచ్చారు. దీంతో జగన్ తమ మ్యానిఫెస్టోలో న్యాయవాదుల సమస్యలను చేర్చి అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలు పరిష్కరిస్తామని వారికి హామి ఇచ్చారు.

మహిళల ఆసక్తి

జగన్‌ను చూసేందుకు తమ సమస్యలను తెలుసుకునేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ప్రతి గ్రామంలో జగన్‌కు ప్రజలు నీరాజనం పట్టారు. ముఖ్యంగా మహిళలు జగన్‌కు హారతులు ఇస్తూ తమ ప్రాంతంలోని సమస్యలతో పాటు వ్యక్తిగత సమ్యలను తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మహిళలను ఉద్దేశించి డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పిన తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పటి వరకు రుణాలు మాఫీ చేయలేదని తమ పార్టీ



అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు విడుతల వారిగా డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. అంతేకాక 2019 ఎన్నికల ముందు వరకు డ్వాక్రా రుణాలపైన ఎంత బాకీ ఉందో అంతా బాకీని నాలుగు విడుతలలో మాఫీ చేయడం జరుగుతుందన్నారు.

తూమాటికి పెరిగిన మద్దతు

వైఎస్ఆర్‌సిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ తూమాటి మాధవ రావు సొంత మండలమైన వలేటివారిపాలెంలో ప్రజా సంకల్పయాత్రలో పాల్గొన్న జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగా జగన్, తూమా టిల ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తూమాటి మాధవరావు, జగన్‌లకు వలేటివారిపాలెం, రోళ్లపాడు క్రాస్‌రోడ్డు వద్ద ప్రజలు ఘన స్వాగతం పలికారు. జగన్, తూమాటికి మద్దతుగా నినాదాలు చేశారు.

3 వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి

జగన్ పాదయాత్ర సందర్భంగా పొగాకు రైతులు తమస్యలను జగన్ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం పొగాకు సాగు కష్టంగా మారిందని కనీసం ఖర్చులు కూడా రావడం లేదని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు రైతుల కోసం 3 వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణనిధిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పొగాకు రైతులకు అండ గా ఉంటా మన్నారు. అదేవిధంగా పేద విద్యార్థుల కోసం ఏడాదికి 15 వేల రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వికలాంగుల సంఘం నాయకులు జగన్‌ను కలిసి తమ సమస్యలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి వైవి సుబ్బారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసులరెడ్డి, కందుకూరు ఇన్‌చార్జ్ తూమాటి మాధవరావు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డెడ్‌లైన్ గుబులు!







నేతలు ఒక్కసారిగా కేంద్రంపై విరుచుకుపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష వైసీపీ ఏప్రిల్ 5లోగా ప్రత్యేక హోదా ప్రకటించని తరుణంలో తమ పార్టీ ఎంపీలంతా రాజీనామా చేస్తారని స్వయంగా పార్టీ అధ్యక్షుడు జగన్ ప్రకటించడం సంచలనంగా మారింది. దీంతో డిఫెన్స్‌లో పడ్డ అధికార పార్టీ కూడా అంతేస్థాయిలో కేంద్రంతో అమీతుమీ తే ల్చుకునేందుకు డెడ్‌లైన్లను ప్రకటించింది. దీంతో వచ్చే రోజుల్లో ఏం జరగనుందని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు...'

నవ్యాంధ్రలో సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీల యుద్ధం మొదైలంది. ఏపీకి న్యాయం చేసింది మేమేనని భారతీయ జనతాపార్టీ నేతలు చెపుతుంతే అధికార తెలుగుదేశం పార్టీ మిత్రధర్మం పాటించకుండా కేంద్రం చిన్నచూపు చూస్తోందని అంటోంది. విభజన హామీల అమలుపై టీడీపీ, బీజేపీ నేతలు తలో మాట మాట్లాడుతున్నారు. అన్నీ చేస్తున్నామని బీజేపీ నేతలు అంటూ ఉంటే మీరు చేసింది ఇదేనా అని టీడీపీ నేతలు లెక్కలతో సహా ప్రశ్నిస్తున్నారు. మరోవైపు అమరావతి నిర్మాణానికి రూ. 1600 కోట్లను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, వీటిని ఏం చేశారో ప్రభుత్వ పెద్దలు తెలపాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఏం బాకీ ఉందో చెప్పాలన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన కేంద్రం రాయితీలతో వెనుకబడిన జిల్లాల్లో ఎన్ని కంపెనీలు స్థాపించారని వీర్రాజు ప్రశ్నించారు. అలాగే గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేసిందో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అడుగుతా అని వీర్రాజు పేర్కొన్నారు. రాజీనామాలు టీడీపీ, వైసీపీల రాజకీయ డ్రామా అని ఆయన అన్నారు.

సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం...

ప్రెస్‌మీట్‌లలోనే కాదు సోషల్ మీడియాలో టీడీపీ ప్రచారం చేస్తోంది. విభజన హామీల అమలు కోసం టీడీపీ అలుపెరుగని పోరాటం చేస్తోంది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకన్నా తమకు ఏమీ ఎక్కువ కాదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేస్తున్నారు. బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఏకంగా కేంద్రంపై పోరాటానికి దిగింది టీడీపీ. పార్లమెంట్ సాక్షిగా ఏపీకి జరుగుతున్న అన్యాయాన్ని దేశ ప్రజలకు తెలియజేశారు టీడీపీ ఎంపీలు. బడ్జెట్ సెషన్స్‌లో వెనకడుగు వేయకుండా టీడీపీ చేసిన పోరాటంతో కేంద్రం పెద్దలు బుజ్జగింపులకు దిగారు. హామీలు అమలు చేస్తామని ప్రకటించారు. మరోవైపు ఏపీ బీజేపీ నేతలు మాత్రం కేంద్రం అన్ని హామీలు నెరవేరుస్తోందని, ఇప్పటికే నిధులు విడుదల చేసిందని, అది కొనసాగుతుందంటూ ప్రకటనలు చేస్తున్నారు. దీంతో ప్రజల్లోకి వాస్తవాలు తీసుకెళ్లడానికి టీడీపీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటోంది. లెక్కల గారడీలకు సామాజిక మాధ్యమాల ద్వారా సమాధానం ఇస్తోంది. ప్రజలకు నిజానిజాలు తెలిసేలా చేస్తోంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందివుచ్చుకోవడంలో ఎన్నడూ ముందుండే తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలో తమ వాణిని బలంగా వినిపిస్తోంది. టీడీపీ ట్విట్టర్ (ట్రెండ్స్), తెలుగుదేశం అఫీషియల్ అనే పేర్లతో ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లలో విస్తృతప్రచారం జరిగేలా చూస్తోంది. సున్నితమైన సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లడానికి సోషల్ మీడియానే కరెక్ట్ ప్లాట్ ఫామ్‌గా టీడీపీ భావిస్తోంది. దీంతో గత కొంత కాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కోల్డ్ వార్‌కు సోషల్ మీడియానే నిజమైన బ్యాటిల్ ఫీల్డుగా మారింది. మొత్తానికి సోషల్ మీడియా వేదికగా టీడీపీ, బీజేపీలు పోటీలు పడీ మరీ పోస్టులు పెడుతున్నాయి. సోషల్ మీడియా మన భావాలను, అభిప్రాయాలను ప్రపంచం ముందుంచేందుకు ఉపయోగపడే సమాచార సాధనం. అయితే రోజురోజుకు సోషల్ మీడియాను ఫాలో అయ్యేవారి సంఖ్య పెరుగుతుండడంతో రాజకీయ పార్టీలు కూడా వీటి ప్రాధాన్యాన్ని గ్రహించాయి. తమ వాదనను బలంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు వీటిని బలమైన మాధ్యమంగా ఎంచుకున్నాయి.

అభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు...

మరోవైపు రాష్ట్రానికి న్యాయం జరుగుతుందనే బీజేపీతో పెత్తు పెట్టుకున్నామని, కానీ ఆ పార్టీ అభివృద్ధిలో సహకరించడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. 29 సార్లు ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలను కలిసిన స్పందన రాలేదని, అన్నీ సందర్భాల్లో ఏపీకి జరిగిన అన్యాయం గురించి చెప్పానని, అయినా ఇప్పటికీ న్యాయం జరగలేదని సీఎం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2018లో పెట్టిన చివరి బడ్జెట్‌లో కూడా ఏపీకి అన్యాయం జరిగిందని, ఇక ఉపయోగం లేదనే ఉద్దేశంతో కేంద్రాన్ని గట్టిగా నిలదీశామని, ఇక మౌనంగా ఉండలేకపోతున్నానని, అందుకే టీడీపీ ఎంపీలు పార్లమెంట్‌లో పోరాటం చేస్తున్నారని చంద్రబాబు చెబుతున్నారు. చేయని తప్పుకు మనమెందుకు శిక్ష అనుభవించాలని, విభజన చట్టంలో ఉన్న ప్రతి అంశాన్ని అమలు చేయడంతోపాటు దక్షిణాది రాష్టాలతో సమానంగా అభివృద్ధి అయ్యే వరకు సహకరించాలని కేంద్రాన్ని కోరానని, ఆనాడు కాంగ్రెస్ అన్యాయం చేస్తే నేడు బీజేపీ చేసిన న్యాయం లేదని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. విభజన చట్టంలో ఉన్న ప్రతి అంశాన్ని అమలు చేసి తీరాల్సిందేనని, తెలుగోడి ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీయవద్దని, కొంత మంది వ్యక్తిగత రాజకీయ అజెండాతో ముందుకు పోతున్నారని, తాను ఓ పద్ధతి ప్రకారం పోరాటం చేస్తానని స్పష్టం చేస్తున్నారు. ఖచ్చితంగా ఏపీని ఆదుకోవడానికి కేంద్రం ముందుకు రావాల్సిందేనని, ఐదు కోట్ల ఆంధ్రుల తరఫున కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నానని, ఇలాంటి సమయంలో ప్రజలంతా తనకు అండగా ఉండాలని చంద్రబాబు కోరుతున్నారు.



విచారణలో రామ్‌గోపాల్ వర్మ చెప్పింది ఇదే!


హైదరాబాద్: 'జీఎస్టీ' సినిమాను తాను తీయలేదని దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చెప్పారని సైబర్ క్రైమ్ డీసీపీ రఘువీర్ తెలిపారు. శనివారం వర్మను విచారించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ సినిమాతో తనకు ఎలాంటి సంబంధం లేదని... కేవలం కాన్సెప్ట్ మాత్రమే తనదని వర్మ చెప్పారని తెలిపారు. కాన్సెప్ట్ ను మాత్రమే తాను అమ్మానని వెల్లడించారని చెప్పారు. ఈ నేపథ్యంలో, ఈ కేసుకు సంబంధించి చాలా టెక్నికల్ ఎవిడెన్స్ ను సేకరించాల్సి ఉందని... అన్ని వైపుల నుంచి ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తామని తెలిపారు. 'సత్యమేవ జయతే'ను 'సత్య మియా జయతే' అంటూ వర్మ ట్వీట్ చేసిన అంశాన్ని కూడా ఈ కేసులోనే చేరుస్తామని చెప్పారు. నగ్నంగా ఉన్న మాల్కోవాతో వర్మ ఉన్న ఫొటోలను ఆయన ఫోన్, ల్యాప్ టాప్ నుంచి డౌన్ లోడ్ చేసి, ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపుతామని... ఆ రిపోర్ట్ వచ్చిన తర్వాత... ఈ ఫొటోలన్నీ ఎలా వచ్చాయి? మీరు ఏం తీశారు? ఎందుకు తీశారు? అనే విషయాలను తదుపరి విచారణలో ప్రశ్నిస్తామని డీసీపీ తెలిపారు. సినిమాను ఎక్కడ తీసినా, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. భారతీయ పౌరుడు విదేశాల్లో తప్పు చేసినా, ఇక్కడ శిక్షించవచ్చని తెలిపారు. సినిమా షూటింగ్‌లో ఆయన ఇన్వాల్వ్ అయ్యారా? లేదా? అనే విషయాన్ని తేల్చాల్సి ఉందని చెప్పారు.

స్కైప్ ద్వారా తాను డైరెక్ట్ చేశానని... ఆ సినిమా అశ్లీల చిత్రం కాదని, ఒక ఆర్ట్ ఫిల్మ్ అని వర్మ చెబుతున్నారని... అయితే, ఆయన చెప్పే విషయాలను తాము పట్టించుకోబోమని డీసీపీ తెలిపారు.

లౌకిక వామపక్ష ప్రత్యామ్నాయం అవసరం

- బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలి
- మతోన్మాదం దేశానికి ప్రమాదం
- అవినీతి కుంభకోణాల మయం బిజెపి పాలన
- ప్రజా సమస్యల పరిష్కారంలో నరేంద్ర మోడి సర్కార్ విఫలం

(ఖమ్మం–సూర్యబ్యూరో) : దేశానికి లౌకిక వామపక్ష ప్రత్యామ్నం అవరం అని సిపిఐ ప్రధానకార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. సిపిఐ ఖమ్మం జిల్లా 21 మహసభల సందర్భంగా నాయుడపేట క్రాస్‌రోడ్‌లో జరిగిన బహిరంగసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలకు ముందు అనేక వాగ్ధానాలు చేసిన బిజెపి ప్రభుత్వం వాటిని విస్మరించిందన్నారు. నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధరలు విషయంలో ఘోరంగా విఫలమైందన్నారు. గిట్టుబాటు ధరల కోసం రోడ్డుక్కెన రైతులపై మధ్యప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వం కాల్పులు జరిపిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అవినీతి పెరుగిందని విజయమల్యా, నీరవ్‌మోడీ,లలిత్‌మోడీ లాంటి వారు అవినీతికి పాల్పడితే వారిని విదేశాలకు పంపిన ఘనత కూడా బిజెపిదేనన్నారు. నీరవ్‌మోడి పంజాబ్‌నేషనల్ బ్యాంక్ ను మోసం చేశారని 11400 కోట్లు కాజేశారని హరిప్రసాద్ అనే వ్యక్తి ప్రధాన మంత్రికి లేఖరాసినప్పటికి ఏలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ముస్లింలపై , క్రైస్తవులపై , పేదలపై ఇటీవల కాలంలో దాడులు పెరిగాయని అన్నారు. గోసంరక్షన పేరుతో అమాయుకులపై దాడులు చేసి చంపిన సంఘనలు బిజెపి కాలంలోనే జరిగాయన్నారు. గుజరాత్, యుపి, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేవ్ , రాజస్తాన్, లాంటి బిజెపి పాలత రాష్ట్రాలలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని



ఆయన బిజెపి సంఘపరివార్ విధానాలపై ధ్వజమెత్తారు. ఇందుకు బలమైన ప్రతిఘటన అవసరమని సిపిఐ భావిస్తుందనితెలిపారు. ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఐక్య చేయటం ద్వారా సమైక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. ఇందుకు లౌకిక వామపక్షాలు సంఘటితం కావాలని పిలుపు నిచ్చారు. ఇది కష్టమైన విషయమైనప్పటికి ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అవసరం అన్నారు. ఇందుకు సిపిఐ తన వంతు పాత్ర నిర్వహిస్తుందని తెలిపారు.

తెలంగాణలో నియంతృత్వ పాలన

తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతుందని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే ప్రజలకు మేలు జరుగుతుందని , పేదల బతుకులు బాగుపడగాయని బావించినప్పటికి అందుకు విరద్దంగా కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని విమర్శంచారు. ప్రజాసమస్యలపై గొంతుఎత్తితే నొక్కేసేందుకు చర్యలకు పూనుకుంటున్నారని చివరకు ధర్నాలు చేసుకునేందుకు ఉద్యమాలు చేసేందుకు కూడా అనుమతి ఇవ్వకుండా నిరాకరించటం ఎలాంటి ప్రజాస్వామ్య మన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా జంతర్ మంతర్ దగ్గర ధర్నాలకు ఆవకాశం ఇస్తుండగా ఇక్కడ నిరాకరించటమేంటని కేసీఆర్ విధానాలను దయ్యబట్టారు.

త్యాగాలు ప్రజలవి–బోగాలు కేసీఆర్ కుటుంబానివి ..... చాడా


తెలంగాణ రాష్ట్రం ఏర్పడేందుకు ప్రజలు త్యాగాలు చేస్తే బోగాలు మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవిస్తుందని సభలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటరెడ్డి విమర్శించారు. నీరు, నియామకాలు , నిధులు పేరుతో ప్రజలు ఉద్యమాలు జరిగితే యువతకు ఉద్యోగాలు లేవన్నారు. 27వేలమందికి ఉద్యోగాలు ఇస్తున్నాట్లు చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం కేవలం 7 వేల మందికి మాత్రమే నియమాక పత్రాలు అందించారని అన్నారు. మంత్రుల్లో సగం మంది తెలంగాణ ద్రోహులే ఉన్నారని స్వయాన రాష్ట్ర హోం మంత్రి నాయిని నర్సింహరెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్బంగా ఆయన గుర్తుచేశారు. తెలంగాణ జెఎసి చేపట్టిన కొలువుల కోట్లాటకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. బంగారు తెలంగాణ అని చెప్పి అప్పుల తెలంగాణ చేశారని అన్నారు. దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు, కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర సహయకార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికూతురిగా కలెక్టర్ ఆమ్రపాలి



వరంగల్: వరంగల్ కలెక్టర్ ఆమ్రపాలి పెళ్లి కూతురిగా ముస్తాబయ్యారు. జమ్మూ కశ్మీర్ లో ఆదివారం ఐపీఎస్ అధికారి సమీర్ శర్మతో ఆమె ఏడు అడుగులు వేయనున్నారు. పెళ్లికి ఒక్కరోజు ముందు ఆమెను సంప్రదాయం ప్రకారం పెళ్లి కూతురిలా ముస్తాబు చేసినట్లు తెలుస్తోంది. వీరి వివాహ విందును ఈ నెల 23న వరంగల్‌లో, 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. హనీమూన్ కోసం వీరు ఈ నెల26న టర్కీకి వెళ్లనున్నారు. వచ్చేనెల 7 వరకు ఆమ్రపాలి దంపతులు అక్కడే గడుపుతారు.

అనుకున్న సమయానికి యథావిధిగా పరీక్షలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ముందుగా నిర్దేశించిన సమయానికి పరీక్షలు నిర్వహించే విధంగా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. పదవ, ఇంటర్, డిగ్రీ పరీక్షల నిర్వహణపై సచివాలయంలో విద్యాశాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సమీక్ష చేశారు. హైస్కూళ్లు, జిల్లా పరిషత్ స్కూళ్లు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్రస్తుతం ఫర్నిచర్ బాగుందని, వీలైనంత వరకు పరీక్షల కేంద్రాలు అక్కడే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. జూనియర్, డిగ్రీ కాలేజీలకు ఫీజు రీయింబర్స్ మెంట్ కింద ఇవ్వాల్సిన మొత్తాన్ని వెంటనే ఇవ్వకపోతే పరీక్షలను బహిష్కరిస్తామని కేజీ టు పీజీ విద్యా సంస్థల జేఏసీ ఇచ్చిన పిలుపు నేపథ్యంలో పరీక్షల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సమీక్ష చేశారు. పరీక్షల నిర్వహణ, పేపర్లు దిద్దడం కూడా పూర్తి స్థాయిలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో, మైనారిటీ సంస్థల్లో, సహకరించే ఇతర విద్యాలయాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కడియం శ్రీహరి సూచించారు. ఇన్విజిలేటర్లు కూడా వీలైనంత వరకు ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించాలన్నారు. పేపర్లు దిద్దడంలో కూడా పూర్తిగా ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలే వినియోగించుకోవాలన్నారు. వీటికి సంబంధించి సూక్ష్మస్థాయి ప్రణాళిక రూపొందించుకుని రావాలని అధికారులకు సూచించారు. అయితే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పరీక్షల నిర్వహణ జరిగే విధంగా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్. ఆచార్య, ఉన్నత విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్, ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్, పాఠశాల విద్యా శాఖ సంచాలకులు కిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం కెసీఆర్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట/భానుపురి,మేజర్‌న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 64వ జన్మదిన వేడుకలను శనివారం జిల్లాకేంద్రంలోని గొల్లబజార్‌లో గల డబుల్ బెడ్‌రూం భవనసముదాయ ప్రాంగణం ముందు ఏర్పాటు చేసిన 64 కేజిలో కేక్‌ను రాష్ట్ర విద్యుత్, ఎస్సీఅభివృద్ధి శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి కట్‌చేసి మాట్లాడారు. దేశంలో అన్ని రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రం వైపే చూస్తున్నాయన్నారు. 60 సంవత్సరాలల్లో చేయాలేని అభివృద్ధి 4సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. అనంతరం ఏరియా హస్పటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చే శారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, జిల్లా గ్రంథయాలసంస్థ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ వై. వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ నేరెళ్ళ లక్ష్మి, కౌన్సిలర్లు గాజుల రాంబాయమ్మ, గండూరి పావని, కుంభం రజిత, పిండి వనజ, పోలేబోయిన రాధిక, కలెపల్లి మహేశ్వరి, ఆకుల లవకుశ, గండూరి రమేష్, జ్యోతికరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్‌గౌడ్, కో–ఆప్షన్ సభ్యులు ఉప్పల ఆనంద్, నాయకులు గండూరి ప్రకాశ్, గండూరి కృపాకర్, గన్నారెడ్డి, బూర బాలసైదులుగౌడ్, గునగంటి రాములు, పోలేబోయిన నర్సయ్య, గోదాల రంగారెడ్డి, నేరెళ్ళ మధు, శనగాని రాంబాబు, కుంభం నాగరాజు, పల్స వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ యండి. సల్మా, మద్ది శ్రీనివాస్‌యాదవ్, రాచూరి రమణ, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.



జీ షాపింగ్ ఆద్వర్యంలో : జిల్లా కేంద్రంలోని జీ షాపింగ్ ఆవరణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 64వ జన్మదిన వేడుకలను జీ షాపింగ్ అధినేత, 2వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ బడుగుల బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిది సియం కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించా రు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్ర మంలో బట్టల షాపు వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల వెంకన్న, గొల్ల లక్ష్మయ్య, చల్లా లక్ష్మికాంత్, చల్లా రవి, మహంకాళి శివ, శ్రీను, ఇస్మాయి, వెంకటేశ్, సాలయ్య, హరిష్, సరిత, సునీతా, ముంజుల, మిట్టపల్లి రమేష్, సుధాకర్, రాచకొండ శ్రీనువాస్, వంగవీటి రమేష్, ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో : సియం కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని శనివారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో యంపిపి దావుల మనీషాప్రసాద్ కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో దేవాలయం ఛైర్మన్ బొడ్డు రామలింగయ్య, నాయకులు దావుల వీరప్రసాద్‌యాదవ్, బైరబోయిన వెంకన్న, వల్లపు గంగయ్య, ముప్పాల సోమశేఖర్, కర్నాటి రంగయ్య, మేకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఏపీ రాష్ట్ర బీజేపీ నేతల సమావేశం



విజయవాడ: కేంద్ర ఆర్థిక బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కి అన్యాయం జరిగిందని రాష్ట్ర రాజకీయ నేతలు, ప్రజలు మండిపడుతోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ విషయంపై చర్చించడానికి ఏపీ బీజేపీ నేతలు రేపు విజయవాడలో సమావేశం కానున్నారు. నగరంలోని ఐలాపురం హోటల్‌లో బీజేపీ నేత సతీశ్ నేతృత్వంలో జరగనున్న ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆఫీస్ బేరర్లు, జిల్లా అధ్యక్షులు, వివిధ విభాగాల నేతలు పాల్గొననున్నారు. తమ పార్టీ ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిందని వస్తోన్న విమర్శలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నారు.

చక్రబంధంలో మదన్‌లాల్

- వైరాపై తిరిగి జెండా ఎగురవేస్తాడా?
- పార్టీలో విభేదాలు కొంప ముంచుతాయా?
- గ్రూపులను ఏ విధంగా సమన్వయం చేస్తాడు?
- మిషన్ కాకతీయ అక్కరకు వస్తుందా?
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఓట్లు రాల్చుతాయా?
- అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారా?

(ఖమ్మం– సూర్యబ్యూరో) : వైరా నుంచి మొదటి సారిగా శాసనసభలోకి అడుగు పెట్టిన మదన్‌లాల్‌కు తన పార్టీలోని గ్రూపులే తలనొప్పిగా మార నున్నాయా? చక్రబంధనలో చిక్కుకుంటాడా? వైరాపై తిరిగి జెండా ఎగరవేస్తాడా? మిషన్‌కాకతీయ అక్కరకు వస్తుందా? డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఓట్లు రాల్చుతాయా? అనే చర్చ జరుగుతుంది. తన చిరకాలం స్వప్నంగా ఉన్న ఎమ్మెల్యే పదవిని వైయస్‌ఆర్ కాంగ్రెస్ రూపంలో ఆయన తలపు తట్టింది. చిన్నతనం నుంచి కాంగ్రెస్ అభిమానిగా ఉన్న మదన్‌లాల్ పోలీసు ఉద్యోగానికి సెలక్టు అయి రాజకీయాలతో ఉన్న మక్కువతో వెళ్లేందుకు ఇష్టపడలేదు. ఖమ్మం అర్బన్ మండలం ఈర్లపూడి తండాకు చెందిన మదన్‌లాల్ విద్యార్థి ఉద్యమాలతో సంబంధాలు ఉన్నాయి. నిరంతరం రాజకీయ కార్యాకలాపాలపై శ్రద్ధ చూపించేవాడు . తన గ్రామం అప్పట్లో సుజాత నగర్ నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం అర్బన్ మండలంలో ఉంది. అక్కడ నుంచి పోటి చేయాలనే ఆలోచన ఉన్నా కాంగ్రెస్ నుంచి సీనియర్ నేత రాంరెడ్డి వెంకటరెడ్డి ఉండ టంతో సాధ్యం కాలేదు. 2014 ఎన్నికలకు ముందు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మదన్‌లాల్‌కు ఆ పార్టీ టిక్కెట్ ఇచ్చింది. అంతకు ముందే నియోజక వర్గ ప్రజలకు చిరపరిచితుడైన మదన్‌లాల్‌కు వైయస్ రాజశేఖర్‌రెడ్డి మీద ప్రజల్లో అభిమానం కలిసొచ్చింది. దీంతో మంచి మోజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. యువకుడైన మదన్‌లాల్ మంచి తేలివైన వాడు కావటంతో నియోజకవర్గ ప్రజలతో అనతి కాలంలోనే మమైకమయ్యాడు. అయితే గ్రూపు రాజకీయాలు ఆయనకు కాళ్లకు బందాలుగా మారాయనే అభిప్రాయాలు ఉన్నాయి. అవేరేపు



ఆయనకు సమస్యలు తెచ్చిపెట్టే ఆకాశం ఉంటుందని పరిశీలకుల భావన. అయితే ఆయన సొంత సామాజిక వర్గం లంబాడాలు నియోజకవర్గంలో గణనీయమైన సంఖ్యలో ఉండటం కలిసొచ్చే ఆంశంగా ఉంది. సమస్యలపై స్పందించటం, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యల పరిష్కారంలో ఎంత దూరం అయినా వెళ్లి పరిష్కరించటం చేస్తుంటారనే పేరుంది. కొన్ని పనులు అవుతాయనే మొండిగా అతి విశ్వాసంతో వెళ్లడం కొంత మైనస్‌గా మారింది. ఉద్యోగులు ఆయన వ్యవహారశైలిపట్ల అయిష్టతగా ఉండటాన్ని గమనించలేక పోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నియోజకవర్గంలో మదన్‌లాల్ పట్ల ప్రజల్లో అంతగా వ్యతిరేకత లేక పోయినప్పటికి సొంత పార్టీ ఇబ్బందులులతోనే తంటాగా ఉందనేది బహిరంగ రహస్యమే. ఏపి నుంచి తెలంగాణ వీడిపోవ టంతో తెలంగాణ అసెంబ్లీలో ఖమ్మం నుంచి మాత్రమే వైకాపాకు ప్రాతినిధ్య ఉంది. ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచి వైకాపానుంచి పోటిచేసిన వారిలో ముగ్గురు గెలిచారు. ఇందులో మదన్‌లాల్ ఒకరు. తెలంగాణ రాష్ట్రంలో వైకాపాకు పెద్దగా ఆదరణ లేకపోవటం, ఇందులో ఉంటే నియోజకవర్గం అభివృద్ధికి నిధులు తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉంటుందనే ఉద్ధేశ్యంతో పార్టీ మారాలనే యోచనలో ఉన్న మదన్‌లాల్‌కు అధికార టిఆర్‌యస్ గాలం వేసింది. దీంతో ఇందులో ఉంటే లాభంలేదనుకున్న మదన్‌లాల్ టిఆర్‌యస్‌లోకి ఫిరాయిం చాడు. ఫిరాయింపు ప్రభావం ప్రజల్లో ఉంటే మాత్రం ఆయనకు ఇబ్బందులు తప్పవు. గత ఎన్నికల్లో మదన్‌లాల్ వైకాపా అభ్యర్థిగా పోటిచేసినప్పుడు వైకాపా కు ప్రజల్లో మంచి క్రేజ్ ఉంది. వైయస్ పథకాల ప్రభావం కలిసొచ్చింది. ముక్కోణపు పోటిలో వైకాపా జెండా ఎగిరింది. గెలిచిన తరువాత ఎమ్మెల్సీ ఎన్నికల వరకు ఆయన ఎంపితో కలిసే ఉన్నారు. తరువాత కాలంలో ఇద్దరి మధ్య తేడాలు వచ్చాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాదని అధికార టిఆర్ఎస్ చేరటంతో ఇద్దరి మధ్య మనస్పర్ధలు వచ్చాయి. అవి నేటికి కొనసాగు తున్నాయి. ఎమ్మెల్యేకు ప్రజలతో సంబంధాలు ఉండగా ఎంపికి ఆ నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధుల్లో మంచి పట్టు ఉంది. ఇది ఖచ్చితంగా ఎన్నికలపై ప్రభావం చూపుతుందనే విషయం ఇద్దరు నేతల్లో ఉంది. అయితే ఎవరికి ఎక్కువ ఎవరికి తక్కువ నష్టం జరుగుతుందనేదే సమస్యగా ఉండవచ్చు. దీంతో ఇరువురి నేతలపై తేడాలపై నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. తొలుత మదన్‌లాల్ టిఆర్‌యస్‌లో చేరటంతో ఆయనకు ఓట్లువేసిన వాళ్లు కూడా ఆయన చర్యలను వ్యతిరేకించారు. అనంతరం ఎంపి శ్రీనివాసరెడ్డి కూడా టిఆర్‌యస్‌లో చేరి ఇద్దరు ఒకే పార్టీలో ఉంటున్నప్పటికి వారి మధ్య వైరం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికి నియోజకవర్గంలో పొంగులేటి వర్గం ఎమ్మెల్యే మదన్‌లాల్ నిర్వహించే కార్యక్రమాలకు దూరంగానే ఉంటుంది. అంతేకాకుండా మదన్‌లాల్ మంత్రికి దగ్గరగా ఉంటున్నప్పటికి ఆయన అను యాయులు సైతం మదన్‌లాల్ కార్యక్రమాలకు హాజరు కావటంలేదు. దీంతో ఏ నియోజకవర్గంలో లేని విధంగా వైరా నియోజకవర్గంలో గ్రూపు తగాదాలు ఉన్నాయి. దీనిపై ఇంత వరకు పార్టీ ఏలాంటి దృష్టిపెట్టలేదు. జిల్లాలో పార్టీ పరిస్థితి కూడా అంతే ఉండటంతో జిల్లా రాజకీయాలు మంత్రి చుట్టునే తిరుగుతున్నాయి. దీనిపై నాయకులు కక్కలేక మింగలేక ఉన్నారు. ఉద్యమ కాలం నుంచి ఉన్నవాళ్లు ఒక వర్గంగాను, ఎమ్మెల్యే మదన్‌లాల్ అనుయా యులు ఒక వర్గంగాను, తుమ్మల అనుయాయులు ఒక వర్గంగాను , పొంగు లేటి అనుయాయులు ఒక వర్గంగా నియోజకవర్గంలో ఉండటం కార్యకర్తలు అయోమయానికి గురౌతున్నారు.

రాష్ట్రంలో ఉన్న నేతలు గాని ముఖ్యమంత్రి కేసీఆర్ గాని దీనిపై దృష్టిపెట్టకపోవటంతో ఏవరికి వారే యమునా తీరే అన్న చందంగా పార్టీ పరిస్థితి ఉంది. దీంతో పార్టీలోని క్యాడర్ గందరగోళంగా ఉంది. ఎవరి వెంట వెళ్లితే ఏమి ఇబ్బందులో ననే మీమాంసలో ఉన్నారు. రానున్న ఎన్నికల్లో గ్రూపు తగదాలు గుదిబండగా మారే ఆవకాశాలు ఉన్నాయి. ఉద్యమ పార్టీగా చరిత్ర ఉన్న టిఆర్‌యస్ మండలాల్లో పార్టీ నిర్మాణం సరిగా లేకపోవటం గ్రూపు తగాదాలు పార్టీకి ఇబ్బందికరమే. ఇప్పటికైనా సమన్వయం చేసుకోకపోతే ఈ ప్రభావం అన్ని నియోజకవర్గాలపై పడే ఆవకాశం ఉంది. మదన్‌లాల్ వైరాలో పాగా వేయాలంటే పార్టీని సమన్వయం చేసుకోవాల్సిందే మరి.

సాంకేతిక పరంగా యువత ముందుకు సాగాలి : బుర్రా వెంకటేశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సాంకేత పరిజ్ఞానంతో యువత ముందుకు సాగాలని బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం పిలుపుని చ్చారు. ఆధునికంగా వచ్చిన మార్పులకు అనుగు ణంగా వృత్తులలో నైపుణ్యాన్ని పెంపొందించుకో వాలని సూచించారు. శనివారం నాయీ బ్రాహ్మణ యువతి, యువకులకు వెనుకబ డిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య అభివృద్ధి శిక్షణ తరగతులను బుర్రా వెంకటేశం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునిక కాలానికి అనుగుణంగా యువత అభిరుచులు మారు తున్నాయని, యువత అభిరుచులకు అనుగుణంగా వారి హెర్ స్టైయిల్ తో పాటు బ్యూటిఫికేషన్‌లలో మార్పులు వచ్చాయన్నారు. అధునికంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా నాయీ బ్రాహ్మణ యువత సాంకేతికంగా అభివృద్ధి లోకి వచ్చే విధంగా బి సి సంక్షేమ శాఖ అద్వర్యంలో నాయీ బ్రాహ్మణ ఫేడరేషన్ ద్వారా 31 జిల్లాల నుండి 650 మంది నాయీ బ్రాహ్మణ యువతి, యువకులను ఎంపిక చేసి వారికి అధునికమైన శిక్షణ తరగతులను నిర్వహిస్తు న్నామన్నారు. ఈ శిక్షణ తరగతుల ద్వారా నాయీ బ్రాహ్మణ యువతి , యువకులకు మోడరన్ హెయిర్ స్టైయిల్, బ్యూటీఫికేషన్ పై 15 రోజుల పాటు అధు నిక శిక్షణను ఇస్తూన్నామన్నారు. నాయీ బ్రాహ్మణ యువతి యువకులు బి సి సంక్షేమ శాఖ అద్వర్యంలో నాయీ బ్రాహ్మణ ఫేడరేషన్ ద్వారా దశల వారిగా శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను యువత సద్వినియేగం చేసుకోని అభివృద్ధిలోకి రావాలని అకాంక్షించారు. శిక్షణ పూర్తి చేసిన యువతి యువకులకు రాష్ట్ర బి సి సంక్షేమ శాఖ ద్వారా రుణ సదుపాయం కల్పించి వారి ద్వారా అధునిక సెలూన్ల ఏర్పాటు కు పూర్తి సహాకారం అందిస్తామన్నారు.

శిక్షణ తరగతులలో పాల్గోన్న యువతి యువకులతో స్వయంగా మాట్లాడి శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశ్యం ను వివరించారు. ఈ కార్యక్రమములో నాయీ బ్రాహ్మణ ఫేడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ పాల్గోన్నారు.


బాబా అవతారంతో రూ.10 కోట్లు కొల్లగొట్టిన టీచర్!

నెల్లూరు: ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తోన్న సుధాకర్ అనే వ్యక్తి బాబా అవతారమెత్తి ఏకంగా రూ.10 కోట్లకు పైగా వసూలు చేసిన ఘటన నెల్లూరు నగరంలోని ప్రశాంతినగర్‌లో చోటు చేసుకుంది. చివరకు అసలు విషయం భక్తులకు తెలియడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన సదరు ఉపాధ్యాయుడు పురుగుల మందుతాగి ఆసుపత్రి పాల య్యాడు. పూర్తి వివరాల్లోకి వెళితే, ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలే పెట్టుబడిగా, బాబాలపై భక్తులకు ఉన్న నమ్మకమే ఆసరాగా మహారాజ్ బాబాపేరుతో సుధా కర్... భక్తులను పూజల పేరిట నమ్మించాడు. మంచి కన్నా చెడు వాయు వేగం తో వ్యాప్తి చెందుతుందన్న చందంగా ఆయన పేరు చుట్టుపక్కల ప్రాంతాల్లో మా రు మోగిపోయింది. ఏపీ వ్యాప్తంగా అనేక మంది ప్రముఖులు ఆయన వద్దకు వచ్చి ఆశీర్వాదం తీసుకుని వెళ్లేవారు. దీంతో సుధాకర్‌కు మరింత దుర్బుద్ధి పుట్టింది. 103 రోజులు హోమం చేస్తే మంచి జరుగుతుందన్న పేరుతో భక్తుల నుంచి డబ్బులు తీసుకోవడం మొదలుపెట్టాడు. మనీ సర్క్యులేషన్ స్కీమ్ మాదిరి గా డబ్బులు వసూలు చేశాడు. మొత్తం 10 కోట్ల రూపాయలు వసూలు చేశాడు. భక్తులు ఇచ్చిన డబ్బును బస్తాల్లో వేసిన సుధాకర్ ఇటీవల అర్ధరాత్రి ఓ చోటుకి తరలించాలని చూశాడు. ఆ క్రమంలో ఆయన వద్ద పనిచేసే నలుగురు సిబ్బంది ఆ డబ్బంతా తీసుకుని పారిపోయారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు ఆయ న ఆశ్రమం వద్దకు భారీగా తరలివచ్చారు. దీంతో సుధాకర్ ఆత్మహత్యాయత్నం చేశాడు.

తమిళనాడులో కెసిఆర్ జన్మదిన వేడుకలు

తమిళనాడు తెలుగు యువశక్తి

అమరావతి, సూర్య బ్యూరో : తమిళనాడులో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి అద్వర్యంలో పాఠశాల విద్యార్థుల మధ్య పల్లిపట్టు నందు కేక్ కట్ చేసి తిరుత్తని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆయన పేరుతో పూజలు చేసి భక్తులకు ప్రసాదాలు అందించారు. ఇట్టి సందర్భంగా కేతిరెడ్డి మాట్లాడుతూ "ఉద్యమ నేత తెలుగు వాడి సత్తాను ఢిల్లీ గద్దెకి తెలిపి ఢిల్లీ వారు డిగివచ్చె వరకు పోరాటం సాగించి 60 సంవత్సరల తెలంగాణ ప్రజల కల అయ్యిన ప్రత్యేక రాష్ట్ర సాధనను సాధించిన తెలంగాణ వీరుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినంను తమిళనాడులో నివసించే తెలుగు వారు జరపడం ఒక బాధ్యత ఎందుకంటే ఆయన ఉద్యమస్ఫూర్తి, తమిళనాడు లో తెలుగు ను సాధించుటకు నిరంతర పోరాటం చేసుతున్న మా అందరి వారు ఆదర్శమని, ఇటీవల హైదరాబాద్ నగరంలో ప్రపంచ తెలుగు మహాసభ లను నిర్వహించి అన్న నందమూరి తారకరామారావు తరువాత తెలుగు వాడికి.తెలుగు భాషకు ఆయన ఇచ్చిన ప్రాతినిధ్యం నాకు, తెలుగు భాషను అభిమానించే మా అందరి బాధ్యతగా ఈ కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగిందని, దీనివలన తెలుగు వారు ఎ రాష్ట్రలలో



ఉన్న మేమంతా ఒకటే అనే నినాదంను ప్రజల్లోకి తీసుకోని రావడం పర రాష్ట్రాలలో ఉన్న మా అందరి కర్తవ్యమని గ్రామీణ ప్రాంతంలో ఒక మారు మూల పల్లి అయిన పల్లిపట్టులో కేసీఆర్ వుట్టినరోజు జరపటం ఆయన పట్ల తెలుగు వారి ప్రేమే కారణమని కేతిరెడ్డి తెలిపారు

19న ఎస్ఎస్‌టియు ర్యాలీ



విజయవాడ, సూర్యబ్యూరో : కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధా నం రద్దు, కేంద్ర బడ్జెట్టులో ఆంధ్రరాష్ట్రానికి జరి గిన అన్యాయాన్ని నిరసిస్తూ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టిఎయుఎస్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న ధర్నాచౌక్‌లో జరిగే భారీ సభకు మద్దతుగా వన్‌టౌన్‌లో శ్రమశక్తి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో (ఎస్ఎస్ టియు) భారీ ర్యాలీ నిర్వహించ నున్నట్లు కొరగంజి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొరగంజి జగన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 19వ తేదీ ఉదయం 10 గంటలకు తేలప్రోలు రాజా హైస్కూల్ వద్ద నుంచి అలంకార్ థియేటర్ వద్ద వున్న ధర్నాచౌక్ వరకూ కార్మికులు, మహిళలతో ఈ భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ రామకృష్ణ పిలువునకు మద్దతుగా ఈ ర్యాలీని తమ ఎస్ఎస్‌టియు తరుఫున నిర్వహి స్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని, బడ్జెట్‌లో ప్రత్యేక హోదాకు తగ్గరీతితో నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్ అనేక కష్టాలను ఎదుర్కొంటున్నదని, ప్రధాని మోదీ ఈ విషయంలో రాష్ట్రానికి సత్వర న్యాయం చేయాలని జగన్ కోరారు. రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం తగదని అన్నారు. కాగా 19న జరిగే ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలను కోరారు.

నైపుణ్యాన్ని పెంచుకుంటే విజయపథం తథ్యం

విజయవాడ, సూర్య బ్యూరో : మారుతున్న కాలానుగుణంగా నైపు ణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా మ్రామే విజయపథంలో ముందుం టారని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగరంలో నెలకొల్పిన హైక్యూ డిజిటల్ ప్రెస్‌ను ఫొటోట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోడరన్ రవి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్ జాప్) అమరావతి క్యాపిటల్ రీజియన్ ఉపాధ్యక్షులు ఆవాల దుర్గా ప్రసాద్‌లు (సృష్టి) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార దృక్పథంతోపాటు సేవాభావాన్ని అలవర్చుకున్న సంస్థలు మాత్రమే ప్రజల మన్ననలను అందుకుంటాయన్నారు.

రాజధాని కేంద్రంగా ఉన్న విజయవాడ ప్రాంతంలో యువత ముందుకు వచ్చి మరెన్ని పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ మేనే జర్ సూర్యనారాయణ మాట్లాడుతూ లాభదాయకమైన వ్యాపారాలు ప్రారంభించే వారికి ఎల్లవేళలా బ్యాంకులు అండగా నిలుస్తాయన్నారు. సీనియర్ ఫొటో గ్రాఫర్ ఎం.గోపీచంద్ మాట్లాడుతూ క్వాలిటీ తో కూడిన సర్వీస్ నందించడం ద్వారా అనతికాలం లోనే అద్భుతాలు సృష్టించవచ్చు న్నారు. సంస్థ నిర్వాహకులు నాగరాజు, శేఖర్‌లు మాట్లాడుతూ కష్టమర్లకు ఎల్ల వేళలా అందుబాటులో వుంటూ మెరుగైన సేవలందిం చడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్ర మంలో ఫొటోగ్రాఫర్‌ల సంఘం నాయ కులు ఫొటో ఇండియా శ్రీనివాసరెడ్డి, పి. కోటిరెడిలు పాల్గొని ప్రసంగించారు.



ఉపాధి హామీ పథకాలను ప్రజల వద్దకు చేర్చాలి


- సంపద సృష్టికి, సమాజ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయండి
- జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ, సూర్య బ్యూరో : సంపద సృష్టికి, సమాజ అభివృద్ధికి నిబద్దత తో పనిచేయడం ద్వారా ఉపాధి హామి పథకాలను సమర్ధవంతంగా ప్రజల వద్దకు చేర్చాలని జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సబ్‌కలెక్టర్ సమావేశ మందిరంలో ఉపాధి హామి పనులపై జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతంతో కలసి ఎం.పీ.డి.వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల మందికి ఉపాదీ హామి జాబ్ కార్డులు అందజేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో లక్ష మందికి పనిదినాలు కల్పించేలాగా క్షేత్ర స్థాయిలో పనులు చేపట్టాలన్నారు. పంటకుంటలు, ఫీడర్ ఛానల్, సప్లయ్ ఛానల్, డ్రైన్స్, చెక్‌డ్యామ్‌లు, ఎస్సీ, ఎస్టీ భూముల అభివృద్ధి చెరువుల పూడిక తీత వంటి 37 పనులను ఉపాధి హామి ద్వారా చేపట్టే వెసులుబాటు ఉందన్నారు. జిల్లాలో 970 గ్రామ పంచాయతీల పరిధిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు పరచాల్సి ఉండగా 412 గ్రామాల పరిధిలో పనులు ప్రారంభించి 62 గ్రామాలలో పూర్తిచేసినట్లు కలెక్టర్ వివరించారని, మిగిలిన 558 గ్రామాలలో కూడా పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందుకోసం రూ.10 లక్షల మేర ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి స్వచ్ఛ చల్లపల్లి ఆదర్శంగా ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. మార్చి 31 నాటి కల్లా పూర్తి స్థాయిలో ఐ.ఎస్.ఎల్ నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రి కోరారు. ఈ సమీక్షలో భాగంగా హౌసింగ్, ఇళ్ళ స్థలాలకు సంబంధిం చిన వివరాలను మంత్రి సమీక్షించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.లకీకాంతం మాట్లాడుతూ ఆధార్ అనెబుల్, బయోమెట్రిక్ హాజరు విధానాన్ని మార్చి నాటికి జిల్లాలోని ప్రతి ఆఫీసు తప్పని సరిగా చేపట్టాలన్నారు. ఉపాధి హామి పథకంలో భాగంగా ఎన్.టి.ఆర్ బోర్‌వెల్ వద్ద ఎనర్‌జేషన్ ప్రక్రియను చేపట్టాలని, నీటి సంరక్షణ చర్యలను ప్రజలల్లోకి తీసుకువెళ్ళాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ వెంకటేష్, జడ్పీ సి.ఈ.వో శ్రీదేవి, హౌసింగ్ పి.డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'వర్మ జీఎస్టీ పోర్నోగ్రఫీ ఫిల్మ్ కాదు'



హైదరాబాద్, సూర్య ప్రతినిధి : జీఎస్టీ పోర్నోగ్రఫీ ఫిల్మ్ కాదని కత్తి మహేశ్ అన్నారు. జీఎస్టీ మూవీ పోర్న్ ఫిల్మ్, అసభ్యకరంగా ఉందంటూ దేవీ అనే సామాజిక కార్యకర్త రామ్ గోపాల్ వర్మపై కేసు పెట్టారు. ఈ నేపథ్యంలో శనివారం రామ్ గోపాల్ వర్మను పోలీసులు విచారించారు. ఇష్టమున్న వారు జీఎస్టీని చూడండి. లేకపోతే వదిలేయండి అనేటువంటి జీఎస్టీపై కేసులు పెట్టుకొని ముందుకు వెళ్లారు. కత్తి మహేశ్ మాట్లాడుతూ ఈ జీఎస్టీ కేవలం నగ్నాత్వానికి సంబంధించిన సినిమా. స్త్రీ తత్వాన్ని, స్త్రీబాడీని చూపించిన ఆర్ట్, దేవాలయాలు మన దగ్గరున్నాయి. కాబట్టి ఈ జీఎస్టీని ఆ కేటగిరిలో వేస్తామా లేదా అనేది ఇంకా ప్రశ్నార్ధకమే. పోర్న్ సినిమాలు ఇండియాలో చేయకూడదు కాబట్టి రామ్ గోపాల్ వర్మ ఫారెన్ వెళ్లి షూట్ చేసుకొచ్చానని స్వయంగా ఆయనే చెప్పారు. జీఎస్టీకి వర్మ నిర్మాతగా వ్యవహరించలేదు. కానీ వాటి వర్కింగ్ స్టిల్స్ చూస్తే రామ్ గోపాల్ వర్మ డైరెక్ట్ చేసినట్లుగానే అనిపిస్తోంది. వర్మ కేసులు నుంచి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారనేది నాకు అవసరంలేని విషయం. అసలు జీఎస్టీ పోర్నోగ్రఫీనా ? కాదా ? అనే అంశమే మనం గమనించాలని అన్నారు.

నిబద్ధత లేని నేత జగన్



టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న

అమరావతి, సూర్య ప్రతినిధి : వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మండిపడ్డారు. కేసుల లాలూచీ కోసమే విజయ సాయిరెడ్డి బడ్జెట్ బాగుంది అన్నారని, సొంత ప్రయోజనాల కోసమే వైసీపీ పాకులాడుతోందని ఆయన ఆరోపించారు. రాజీనామాల పేరుతో ప్రతిపక్షనేత జగన్ కొత్త డ్రామాలాడుతున్నారని, సామాజిక న్యాయం చేసే ఉద్దేశం వైసీపీకి లేదని దుయ్యబట్టారు. జగన్ నిబద్ధత లేని నాయకుడని బుద్ధా వెంకన్న ధ్వజమెత్తారు.

తెలంగాణ బిల్లును అవమానించిన ప్రధాని మోడీ



- అయినా పట్టని టీఆర్ఎస్ ఎంపీలు
- బీజేపీ, టీఆర్ఎస్‌ల మధ్య అనైతిక స్నేహం కొనసాగుతోంది
- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును అవమానించేలా ప్రధాని మాట్లాడితే ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారని? మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. చట్టసభలను ప్రధాని అవమానపరిచారని ఆయన అన్నారు. తలుపులు వేయకుండా పాస్ అయిన బిల్లులు ఉన్నాయా? అని ప్రభాకర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతూ అధికార టీఆర్ఎస్ ఎంపీలు చవటల, దద్దమ్మలా, పీనుగుల్లా వ్యవహరిస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు. ఇలాగే రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెట్టే విధంగా వ్యవహరిస్తే ఎంపీలకు గాజులు కుంకుమ పంపేరోజులు దగ్గర్లోనే ఉన్నా యంటూ అపహాస్యం చేశారు. ఓపక్క విభజనహామీల అమలుకు ఆంధ్ర ఎంపీలు రాజీనామాకు సిద్ధపడుతున్నారని, తెలంగాణ ఎంపీలు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రభాకర్ ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్ ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విభజన హామీల పై పార్లమెంట్ లో అడిగి చిత్తశుద్ధి నిరూపించుకుంటారా? చవటల్లా మిగిలిపోతారో తేల్చుకోండన్నారు. కేంద్రం మెడలు వంచి తెలంగాణ తెచ్చారంటున్నారని, మరి హైకోర్టు ఎందుకు తేలేక పోతున్నారన్నారు. సిబిఐ కేసులకోసమే భయపడుతున్నారా అంటూ ప్రశ్నించారు. ఇంత పెద్దఎత్తున కేంద్రంతో అన్యాయం జరుగుతున్న ఎందుకు పట్టించు కోవడం లేదని నిలదీశారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ని ముఖ్యమంత్రి కెసిఆర్ కలిసిన తర్వాత దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రంగా పేరొచ్చిందనడం విడ్డూరంగా ఉందన్నారు.

నరేంద్ర మోడీ సర్కార్ కెసిఆర్‌ను అంతగా పొగుడుతుంటే రాష్ట్రంలో బీజేపీ శాఖ ఎందుకనీ? దానికి తాళం వేసుకోవాలన్నారు. బీజేపీ, టీఆర్ఎస్‌ల మధ్య అనైతిక స్నేహం కొనసాగుతుందన్నారు. నోట్లరద్దు నిర్ణయానికి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ ప్రతిపాదించిన అభ్యర్థులకు టీఆర్ఎస్ మద్దతి చ్చిందని గుర్తు చేశారు. కందుల కొనుగోలులో బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అన్న ఆయన, కేంద్రానికి లేఖ రాసి రాష్ట్ర మంత్రి హరీష్ రావు చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

ఎర్రజొన్న రైతులు నిజామాబాద్‌లో ఆందోళన చేస్తుంటే, మద్దతు ధర కల్పించకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పెన్షన్ ఆలస్యంగా ఇస్తున్న అసమర్థ సర్కార్‌గా టీఆర్ఎస్ ప్రభుత్వం మారిపోయిందని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షలను మోడీ కించరుస్తుంటే టీఆరెస్ ఎంపీలు మౌనంగా ఉండటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పోలవరం పై ఎన్డీయే రెండవ సారి తెచ్చిన అమైండ్‌మెంట్‌ను తొలగిస్తామని చెప్పారు.

19న ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో

ఎం.పి. ఆఫీస్ ఎదుట నిరసన



విజయవాడ, సూర్య బ్యూరో : సమాఖ్య (ఎఐవైఎఫ్), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) విజయవాడ నగర శాఖల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19న విజయవాడ ఎం.పి. కేశినేని నాని ఆఫీస్ ఎదుట నిరసన చేపట్టనున్నట్లు ఎఐవై ఎఫ్, ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శులు బొక్కా ప్రభాకర్, పి.చరణ్‌సాయి తెలిపారు. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విభజన సమయంలో ఎ.పి.కి ప్రత్యేకహోదా పదేళ్ళు చాలదు, పదిహేనేళ్ళు ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా హామీ ఇచ్చిన బి.జె.పి. ప్రభుత్వం అధికారం చేపట్టాక ఈ హామీని తుంగలో తొక్కిందన్నారు. జాతీయ విద్యాసంస్థలు, పరిశ్రమలు నెలకొల్పి యువత, విద్యార్థులను ఆదు కుంటామని హామీలు గుప్పించి వారి భవిష్యత్‌ను ప్రశ్నార్ధకం చేసిందన్నారు. కేంద్ర ఆఖరి బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా మోసం చేసింద న్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి బి.జె.పి.పై ఒత్తిడి తేవడం ద్వారా మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన హక్కులను సాధించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎఐవైఎఫ్ నగర అధ్యక్షులు ఎం.డి.మోయినుద్ధీన్, బెవర శ్రీను, పాశం ఆంజనేయులు, వినయ్‌కుమార్, జి.మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం



నందికొట్కూర్ ఎమ్మెల్యే ఐజయ్య

కర్నూలు, సూర్యబ్యూరో: సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని నందికొట్కూర్ ఎమ్మెల్యే ఐజయ్య అన్నారు. శనివారం పగిడ్యాలలో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి దళితుల పట్ల కపటప్రేమ చూపుతున్నా రని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి దళితులపై దాడులు అధికమయ్యాయని వాటిపై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదన్నారు. సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందకుండా చోటా నాయకులే పొందుతున్నారని విమర్శించారు.

'డొల్ల కంపెనీలతో ఆర్థిక నేరాలకు పాల్పడిన అవినీతి దొంగ జగన్'




కర్నూలు,సూర్యబ్యూరో: డొల్ల కంపెనీలతో ఆర్థిక నేరాలకు పాల్పడిన అవినీతి దొంగ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు టీడీపీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ చెబితే మా ఎంపీలు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. అలాగే ప్రత్యేక ప్యాకేజీ ద్వారా వచ్చే నిధులను వైసీపీ అడ్డుకుంటోందని ఎమ్మెల్యే ఆరోపించారు.జగన్ మతి భ్రమించి పాదయాత్ర చేస్తున్నాడని తెలిపారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలు చర్చించకుండా అధికార దాహంతో పాదయాత్ర చేస్తున్నాడని ఆరోపించారు.

ఏపీ బడ్జెట్‌కు ముహూర్తం ఖరారు

విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ముహూర్తం నిర్ణయించారు. అమరావతిలో వివిధ శాఖాధిపతులు, కార్యదర్శులు, మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. బడ్జెట్ రూపకల్పనపై వారితో కీలకంగా చర్చించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మార్చి 8న బడ్జెట్ ప్రవేశపెట్టాలని సీఎం నిర్ణయించారు. మార్చి 5న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుందని తెలిపారు.

ఏజేయు అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా (ఏజేయు) త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు లను ఇవ్వాలని నిర్ణయించినట్లు ఏజేయు రాష్ట్ర అధ్యక్షులు జాలె వాసుదేవనాయుడు చెప్పారు. శనివారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వాసుదేవ నాయుడు మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజంతో ప్రజా సమస్యలపై, సామాజిక స్పృహ కలిగిన వార్తలను సేకరించి ప్రజలకు మేలు జరిగే విధంగా వ్యవహరించిన పాత్రికేయులకు ఏజే యు ఆధ్వర్యంలో త్వరలో జరిగే ఉత్తమ రాష్ట్ర స్థాయి జర్నలిస్ట్ అవార్డులు – 2018 కార్యక్రమంలో అవార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. రాజధానిలో జరిగే ఈ అవార్డుల ప్రధానం కార్యక్రమంలో యూనియన్‌లతో సంబంధం లేకుండా 13 జిల్లాల నుండి పాత్రికేయులందరూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునే పాత్రికేయులు ఆయా క్లిప్పింగులు, డీవీడీలను న్యూ అయోధ్యనగర్, చిట్టిబాబు కాంప్లెక్స్, సూర్యబాలా అపార్టుమెంట్ ఎదురు, విజయవాడ–3 చిరునామాకు మార్చి 10వ తేదీ సాయంత్రం 5 గంటలులోగా పంపిచాలి. వివరాలకు 9533392992, 9490843343, 9391122209 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్స్ గోడ పత్రికను, దరఖాస్తు నమూనా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. విలేకరుల సమా వేశంలో ఏజేయు కమిటీ సభ్యులు బి.శ్రీనివాసులు, అబి, చల్లా సుబ్బారెడ్డి, నెల్లూరు హేమంత్‌బాబు, నాగరాజు, ప్రసాద్, పి.బాబూరావు, ఎం. శేషగిరి, ఎం.అంకారావు, ఓ.కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


మరోసారి అడవుల్లోకి

అటవీ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు

- అడవుల్లో నీటి వనరుల లభ్యత పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సర్వే
- వేసవిలో వన్యప్రాణులకు నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలపై కసరత్తు
- రెండు రోజుల పాటు టైగర్ రిజర్వులు, రక్షిత అడవులు, అభయారణ్యాల్లో సర్వే




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఇటీవలే తెలంగాణ వ్యాప్తంగా అడవుల్లో పులులు, వణ్య ప్రాణుల జనగణన విజయవంతంగా పూర్తి చేసిన అటవీశాఖ మరో కసరత్తుకు సిద్ధమైంది. వేసవి సమీపిస్తున్న దశలో వణ్యప్రాణులకు అడవుల్లో నీటి వసతిపై శాఖ దృష్టి పెట్టింది. సహజంగా ఉన్న నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడుతునే, అటవీ జంతువులకు వీలైనంత సమీపంలో తాగునీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. దీనిలో భాగంగా ఈ నెల 24, 25ల్లో రెండు రోజుల పాటు అడవుల్లో నీటి వసతిపై అధ్యయనం చేయనున్నారు. అటవీ అధికారులు, సిబ్బందితో సహా ఇటీవల పులుల జనగణనలో పాల్గొన్న వాలంటీర్లను కూడా ఇందులో భాగస్వా మ్యం చేయనున్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులతో పాటు, రక్షిత అడవులు, ఏటూరు నాగారం, కిన్నెరసాని, పోచారం అభయారణ్యాల్లో ఈ సర్వే జరుగుతుంది. వీటిల్లో ఎక్కడెక్కడ సహజ నీటి వనరులు ఉన్నాయి, అవి ఏ దశలో ఉన్నాయి, నీరు స్వచ్ఛందంగా ఉందా, ఏ కారణవల్లనైనా కాలుష్యం అవుతుందా. సమీపం లో ఏవైనా మానవ ఆవాసాలు ఉన్నాయి, ఇటీవల జంతువులకు, మనషు లకు మధ్య ఘర్షణలు ఏమైనా చోటు చేసుకు న్నాయా, జంతువులు సంచరించే ప్రాంతా నికి ఎంత దూరంలో నీటి వసతి ఉంది, ప్రత్యామ్నాయంగా కృత్రిమ నీటి వసతి ఎన్నిచోట్ల అవసరం అన్న విషయాలను ఈ రెండు రోజుల సర్వేలో నమోదు చేస్తారు. దీని ఆధారంగా వెంటనే చర్యలు చేపట్టి అడవుల్లో జంతువు లకు నీటి వసతిపై కార్యాచరణ రూపొందిస్తామని, వేసవిలో నీటి ఎద్దడి వల్ల, జంతువులు అడవిని నుంచి బయటకు వచ్చే అవకాశం ఉందని, ఆ సమయాల్లో ప్రమాదాలకు గురికావటం, వేటగాళ్ల బారిన పడే అవకాశమున్నందున వీలైనంత వరకు అడవిలోనే నీటి వసతికి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు.



అటవీ శాఖ సిబ్బందితో పాటు వాలంటీర్లను కూడా ఉపయోగించుకుని అన్ని అటవీ ప్రాంత బీట్ల వారీగా సర్వే చేస్తామని, అడవుల్లో ఉన్న జనావాసాల్లో నివసిస్తున్న వారి దగ్గరికి కూడా వెళ్లి వేసవిలో జంతువుల రక్షణ చర్యలు వివరించటంతో పాటు, విపరీతంగా వాడుతున్న ప్లాస్టిక్ వల్ల, అడవుల్లో పేరుకు పోతున్న వాటి వ్యర్థాలు, దాంతో నీరు, పర్యావరణం కలుషితమై అటవీ జంతువులకు ముప్పు వాటిల్లుతున్న విధానాన్ని నివారించే దిశగా చర్యలు తీసుకుంటామని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డన్ పీ.కె. ఝా వెల్లడించారు. అటవీ చట్టం, వణ్యప్రాణి సంరక్షణ చట్టాలపై స్థానికులు, ముఖ్యంగా విద్యా ర్థుల్లో అవగాహన కల్పించటం కూడా ఈ సర్వే ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి అని వణ్య ప్రాణి విభాగం ప్రత్యేక అధికారి ఎ. శంకరన్ తెలిపారు.

రూ. 2.97 కోట్లతో ఎత్తిపోతల పథకం పనులు

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




విజయవాడ, సూర్య బ్యూరో : అటవీ విస్తరణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందని ఇందుకు కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అందరం అభినందించాలి ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. 29 రాష్ట్రాల్లో అటవీ భూభాగంలో అత్యధికంగా మొక్కలు పెంచినందుకు ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉందని మన పరిసరాల్లో కూడా ఒక్కొక్కరూ కనీసం 3 నుండి 5 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఆత్కూరు, వెంకటావురం గ్రామాలకు సంబంధించిన (135+9) 148 ఇళ్ల పట్టాలను మంత్రి ఉమా పంపిణీకి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలంలో 412, మైలవరంలో 1655 జి.కొండూరులో 2309, ఇబ్రహీంపట్నంలో 2745 పట్టాలు వెరసి 6697 సిద్ధం చేసినట్లు ఇంకా విజయవాడ రూరల్ మండలంతో కలిపి సుమారు 10 వేల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఇంటి పట్టా ఖరీదు 5 లక్షల నుండి 10 లక్షల ఖరీదు చేస్తుందని, ఇంత విలువైన స్థలాలు దశాబ్దాలుగా మీకు రాలేదని మంత్రిమండలి సమావేశంలో ముఖ్యమంత్రి గారి ద ష్టికి తీసుకెళ్లగానే అన్ని రెగ్యులరైజ్ చేసి ఇవ్వమని స్పష్టం చేసారని తెలిపారు. రూ. 2.97 కోట్లతో చెరువు మాధవరం గ్రంధివాని చెరువుకు ఆత్కూరు హెచ్. ముత్యాలంపాడు గ్రామాల్లోని రెండు ఊరు చెరువు, అక్కుల చెరువు, సావరాల చెరువుల కింద 1066 ఎకరాలు పూర్తి సాగులోకి తెచ్చి రైతులను ఆదుకుంటామని తెలిపారు. మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన పచ్చిగోళ్ల కొటేశ్వరరావుకు చంద్రన్న రైతురథం శనివారం ఆత్కూరు గ్రామంలో మంత్రి ఉమా అందజేశారు.

20న కలెక్టర్‌ను కలవనున్న భూకబ్జాల నివారణ కమిటీ




విజయవాడ, సూర్య బ్యూరో : నగరంలో పెచ్చుమీరిపోతున్న భూ కబ్జాలను నిరోధించాలని కోరుతూ ఈ నెల 20న కృష్ణాజిల్లా కలెక్టర్‌ను కలువనున్నట్లు భూ కబ్జాల నివారణ కమిటీ కన్వీనర్ దోనేపూడి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కబ్జా కోరల నుండి విజయవాడ నగరాన్ని కాపాడుకుందామనే నినాదంతో ఇటీవల జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతలతో భూకబ్జాల నివారణ కమిటీ ఏర్పడిందని, ఈ కమిటీ నేతలు ఈనెల 17వ తేదీనే కృష్ణాజిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమీషనర్‌లను కలవాలని తీర్మానించుకున్నప్పటికీ, కలెక్టర్ 20వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చినందున క్యాంపు ఆఫీస్‌లో ఆయనను కలసి భూకబ్జాల నిరోధానికి పటిష్టవంతమైన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు.

ఐటీ రంగంలో ఉద్యోగాల కల్పన భేష్



విజయవాడ, సూర్య ప్రతినిధి : 2017–18 సామాజిక ఆర్థిక సర్వే తయారీపై ప్రణాళిక శాఖ అధికారులతో ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు సమీక్ష నిర్వహించారు. ప్రజల తలసరి ఆదాయం పెరిగే విధంగా ప్రణాళికలు రూపొందించా మన్నారు. వ్యవసాయం, సేవల రంగాల్లో వృద్ధిరేటు అశాజన కంగా ఉందని, మధ్య, చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. టూరిజం, ఐటీ అభివృద్ధిపై దృష్టిపెట్టామని, రాష్ట్రంలో ఐటీ రంగంలో ఉద్యోగాల కల్పన బాగుందని యనమల రామకృష్ణుడు చెప్పారు.


ప్రభుత్వ ప్రకటనపై జైన్ సమాజం హర్షం



విజయవాడ, సూర్య బ్యూరో : తేరాపంత్ జైన్ మతానికి చెందిన 11వ అచార్య శ్రీ మహ శ్రమణ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అతిథిగా ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జైన్ శ్వేతాంబర్ తేరాపంతి సభ తరఫున విజయవాడ అధ్యక్షులు దినేష్ శ్యాంసుఖ శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ జైన్ సమాజం మొత్తం హర్షం వ్యక్తం చేస్తుందని పేర్కొన్నారు. ఆచార్య మహాశ్రమణ్ 100 మంది సాధు, సాధ్వి బందంతో అహింసా యాత్ర చేసుకుంటూ ఏప్రిల్ 2న ఏపిలోకి ప్రవేశించి విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో జూన్ 30వ తేదీ వరకు పర్యటిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో మే 28న ఆచార్య శ్రీ మహాశ్రమణ్ అహింసా పాదయాత్ర చేసుకుంటూ విజయవాడకు చేరుకునే సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనకు స్వాగతం పలుకుతూ పీబీ సిద్ధార్థ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ముఖ్య అతిథిగా అహ్వానించామని దినేష్ శ్యాం సుఖ తెలిపారు.

వ్యవసాయమే... సరికొత్తగా....

ఎకరానికి 15 లక్షలు సంపాదిస్తున్న యువకుడు



భూమిని నమ్ముకుంటే బాగుపడని వాడుండడన్నది భారతావనిలో వినిపించే నానుడి. దీనికి తగినట్టే భారతీయ వ్యవసాయ విధానం నాణ్యమైనది శాస్త్రీయమైనది కూడా. తను ఉన్నత విద్యని చదువకున్నా, భూమిపై నమ్మకంతో ఉన్న ఊరిలోనే వ్యవసాయాన్ని ప్రారంభించాడో యువకుడు ఆస్ట్రేలియా రకం ద్రాక్ష సాగుపై పరిశోధనలు చేసి విజయం సాధించి, ఆస్ట్రేలియా రకం ద్రాక్షను మనదేశ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మలిచి, అధిక దిగుబడులు సాధించి అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు మండలం అన్నంపల్లికి చెందిన పోరిక హరికాంత్. ఇప్పుడు ఇరు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రత్యేక ప్రశంసలందుకుని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు మండలం అన్నంపల్లికి చెందిన పోరిక హరికాంత్ నాయక్. వ్యవసాయంపై కోయంబత్తూర్ విశ్వ విద్యాలయంలో డాక్టరేట్ చేస్తున్నాడు. హైదరాబాద్ ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో బిఎస్సీ చేసిన హరి కోయంబత్తూరు వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఎమ్మెస్సీ చేస్తూ సీనియర్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యాడు. ప్రస్తుతం బెంగుళూరులోని ఐసీఏఆర్‌లో పీహెచ్‌డిని చదువుతున్నాడు. దేశానికి ఏదో చేయాలన్న తపన ఆతనిని పరిశోధనల వైపుకు నడిపించింది. ప్రత్యేక వాతావరణ పరిస్థితిలో మాత్రమే పండే ద్రాక్ష పంటపై పరిశోధనలు చేసి, సాధారణ వాతావరణంలోనూ అంది పండించడంలో విజయం సాధించిందీ తెలంగాణ యువ కెరటం. ఒక్క తెలంగాణాలోనే కాక తమిళనాడు, కర్ణాటకల్లో ద్రాక్ష సాగు విషయమై పరిశోధనలు చేసి ప్రశంసలు అందరి అందుకున్నాడు హరి.



కలసి వచ్చిన వ్యవసాయ శాఖ నిర్ణయం

ద్రాక్ష లో ఉన్నత శ్రేణిగా భావించే రెడ్‌గ్లోబ్ రకం ఆస్ట్రేలియాలో చాలా ఎక్కువగా పండుతుంది. అందుకు కారణం అక్కడి వాతావరణం, భూసారు. లావుగా, మంచి రంగులో, విపరీతమైన తీపిదనంతో వుండే ఈ ద్రాక్షను భారత్‌కు దిగుమతి చేసుకొంటుండంతో విపరీతమైన డిమాండ్ ఉంది. దీంతో ఈ పంటను మనదేశంలోనే ఎందుకు సాగు చేయకూడదని భావించింది కేంద్ర వ్యవసాయ శాఖ. ఈ సాగుపై కోయంబత్తూరు, పూణె, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ నగరాలతో సహా వివిధ ప్రాంతాలో పరిశోధనలు జరిగాయి. ఈ రకం పంటను అభివృద్ధి చేసే పనిని అక్కడి వ్యవసాయ విశ్వవిద్యాల యాలకు, పరిశోధ నా సంస్థలకు అప్పగించింది.

దేశవ్యాప్తంగా వర్సిటీల్లో ఈ సాగుపై పరిశోధనలు జరిగాయి. అయితే కోయంబత్తూర్‌ల్లో మాత్రం మంచి ఫలితాలు వచ్చాయి. అక్క డ ఎమ్మెస్సీ చేస్తున్న హరికాంత్ నాయక్ వాళ్ల గైడ్ డాక్ట ర్ విజయ్ కుమార్ పర్యవేక్షణలో ఆ సాగుపై పరిశోధన బాధ్యతలు స్వీకరించాడు. తనకు విశ్వవిద్యాలయంలో అప్పగించిన పరిశోధనా కేంద్రంలో అంటుకట్టిన మొక్కలను నాటి సాగు ప్రారంభించా డు. కొంత భూమిలో ఈ పంటను ప్రయోగాత్మకంగా వేసేందుకు నిర్ణయించి ఎర్రమట్టి నేల, నీరు, తేమతో కూడిన అనుకూల వాతావరణ పరిస్థితులను కల్పిస్తూ ప్రత్యేకమైన యాజమాన్య పద్ధతిలో ఆస్ట్రేలియా రకం ద్రాక్షను విజయవంతంగా సాగు చేశాడు నాయక్.

పంట పద్ధతి

పంట భూమిలో మెక్క నాటడానికి అంటు కట్టిన ఒక్కో మొక్కకు సగటున 150 రూపాయలు అవుతుంది. ఆ మొక్కలు నిలపెట్టేందుకు వీలుగా పందిరిని రూపొందించడంతో పాటు , డ్రిప్ ఇరిగేషన్ విధానంలో నీటి సౌకర్యం కల్పించాల్సి ఉంటుంది. అంటే మొదటిదశలో ప్రతి ఎకరానికి సుమారు ఐదు లక్షల వరకు ఖర్చు అవుతుందని, ఈ మెక్కలను జాగ్రత్తగా కాపాడుకుంటే కానీ ఫలితం రాదని చెప్పాడు హరి. మొదటి మూడేండ్లు ఈ మెక్కల నుంచి ఎలాంటి పంటని ఆశించాల్సిన అవసరం లేదని, అయితే పూర్తి సస్యరక్షణ చేపట్టాల్సిన అవసరం ఉంటుందని స్పష్టం చేసారు. అయితే నాలుగో ఏడాది నుంచి పంట ప్రారంభమవుతుంది. ఒక్కో చెట్టుకు సుమారు 15-20 గెలలు వస్తాయి. గెల బరువు సుమారు కనిష్ఠంగా 800 గ్రాముల నుంచి గరిష్ఠంగా రెండున్నర కిలోల దాకా ఉంటుందని, ఈ విధంగా ఎకరానికి ఒక్క సీజన్‌లో దాదావు ఎనిమిది టన్నుల పంట ఖచ్చితంగా వస్తుంది.

అంతర్ పంటలతో లాభం

నాలుగేండ్ల పాటు భూమిలో వ్యవసాయం చేస్తూ ఎలాంటి రాబడి లేకుండా కేవలం పెట్టుబడులు పెట్టడమంటే రైతాంగానికి కష్టమే. అయితే ద్రాక్ష పంటలు పెరిగి పంట చేతికి వచ్చేంతవరకు రైతులు పెట్టుబడి పెట్టి నిరీక్షించాల్సిన అవసరం లేదు. ద్రాక్ష తోటలో అంతరపంటలు సాగు చేసుకోవచ్చు. బొప్పాయి, చామంతి, బంతి, అలోవేర్లతో పాటు ఆకుకూరలు కూడా సాగుచేసుకోవటంద్వారా ద్రాక్ష తోటకు పెట్టిన ఖర్చును తిరిగి పొందవచ్చు. ముఖ్యంగా ద్రాక్షతోటల్లో అంతర పంటగా బొప్పా యి సాగు చేస్తే మంచి దిగుబడులు వస్తాయని హరికాంత్ తెలిపాడు.

ద్రాక్ష రేటు భారీ :

మన ద్రాక్షతో పోల్చితే రెడ్‌గ్లోబ్ ఆకారంలో పెద్దది. నీరు శాతం తక్కువగా ఉంటుంది. బరువు కూడా ఎక్కువ తూగుతుంది. ఎక్కువ కాలం పాడు కాకుండా వుంటుంది. ఈ రకం ఆస్ట్రేలియాలో ఏడాదికి ఒక్కసారి మాత్రమే పండిస్తుంటే మనదేశంలో మాత్రం రెండుసార్లు కోతకు వస్తుంది. ఇన్ని సుగుణాలున్న ఆస్ట్రేలియా రకం ద్రాక్షకు విదేశాల్లో మంచి డిమాండ్ వుంది. ఈ ద్రాక్షకు కిలో రూ.350 వరకు ధర పలుకుతోంది. రైతులకు క్షేత్ర స్థాయిలో కిలోకు 150 వరకు ఆదాయం వస్తుంది. డిమాండ్‌ను బట్టి ఎకరం సాగు చేస్తే రూ.15 లక్షల వరకు ఆర్జించవచ్చని హరికాంత్ నాయక్ తెలిపాడు.

అయితే కొంతమంది రైతులు రైతు ఉత్పాదక సంఘాలుగా ఏర్పడి సాగు చేస్తే ఇంకా బాగుంటుంది. ఎందుకంటే ఎకరానికి ఎనిమిది టన్నులు వస్తే కొంతమంది రైతులు కలిస్తే ఎక్కువ ఎకరాల్లో పెద్దమొత్తంలో పంట చేతికి వస్తుంది. అప్పుడు ఎగుమతి చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి

అవార్డులు – సత్కారాలు :

ద్రాక్ష లో రెడ్‌గ్లోబ్ రకం భారత వాతావరణ పరిస్థితిలో పండించి అధిక దిగుబడి సాధించిన నాయక్‌ను ఇజ్రాయిల్ ప్రభుత్వం తమ దేశానికి ఆహ్వానించింది. ఎడారి ప్రాంతమైన ఇజ్రాయిల్ లో గ్రీన్ హౌస్, బిందుసేద్యం, పూర్తి యాంత్రీకరణ పద్ధతుల్లో అధిక దిగుబడులు సాధిస్తున్న తీరును ఆయన అధ్యయనం చేశారు.

వ్యవసాయరంగంలో నాయక్ చేసిన కృషిని గుర్తించిన తమిళనాడు ప్రభుత్వం హరికాంత్‌ను బెస్ట్ రీసెర్చ్ అవార్డుతో సత్కరించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యంగ్ సైంటిస్ట్ అవార్డుకు ఎంపికచేయగా, ఫాదర్ ఆఫ్ గ్రీన్ రెవెల్యూషన్ ఎంఎస్. స్వామినాధన్ చేతులమీదుగా నాయక్ ఆ పురస్కారాన్ని అందుకున్నారు.

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శితోపాటు పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు హరికాంత్ సాగుచేసిన ద్రాక్ష తోటను సందర్శించి, విరగగాసిన ద్రాక్ష గుత్తులను చూసి అబ్బురపడ్డారు.

ఇక కూరగాయలపై దృష్టి

ఇజ్రాయిల్ తరహా సాగు పద్ధతులు అనుసరిస్తే తెలంగాణ రైతులు రాజులు అవుతారు. ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే అరుదైన ద్రాక్ష, యాపిల్తో పాటు అంతర్జాతీయంగా డిమాండ్ వున్న కూరగాయలను తెలంగాణలో సాగు చేస్తాను. సేద్యంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రయత్నం చేస్తాను అని హరికాంత్ తెలిపారు.

ప్రతిభ గల యువత ఇతర దేశాలలో అవకాశాలు వచ్చినా ఈ దేశం పట్ల మమకారంతో అందునా దేశ రైతాంగాన్ని అదుకునేలా కృషి చేసే యువకులకు ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితమైన చేయూత నిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టించగలరనేందుకు హరికాంత్ ప్రత్యేక్ష నిదర్శనం.

జగ్గీ వాసుదేవ్‌తో మిల్కీ బ్యూటీ





అందాల నటి తమన్నా రకరకాల పాత్రలతో అభిమానుల హృదయాలు దోచుకుంది. మరి తను ప్రేమికుల రోజు ఎవరి హృదయాన్నిగెలుచుకొని ఉంటుందా అని అభిమానులు రకరకాల ఊహలు ఊహించుకున్నారుగా...కానీ ఇక్కడ అదేం జరగలేదు.

ఫిబ్రవరి 13రాత్రి శివరాత్రి వేళ ఆమె ఆధ్యాత్మిక వేత్త జగ్గీవాసుదేవన్ సమక్షంలో దైవారాధనలో గడిపింది. మహా శివుడి భక్తి పారవశ్యంలో నిమగ్నమై శివారాధన చేసింది. మహా శివరాత్రి పర్వదినాన కోయంబత్తూరులో జగ్గీ వాసుదేవన్ ఆధ్వర్యంలో శివరాత్రి జాగారం రాత్రంతా స్వామిజీతో సాగింది. ఆ ఆధ్యాత్మిక వేడుక లో తమన్నా పాల్గొంది. సినిమాల్లో పొట్టి పొట్టి బట్టలతో అందాలు ఆరబోసే ఈ మిల్కీ సుందరి ఆ రోజు మాత్రం ఆధ్యాత్మికతకు చిహ్నమైన కాషాయ రంగు దుస్తులు వేసుకుంది.. తమన్నాయే కాదు ఇంకా చాలా మంది ప్రముఖులు ఆరోజు జగ్గీవాసుదేవన్ సమక్షంలో దైవాన్వేషణలో పునీతమయ్యారు. ఈ విషయాన్ని స్వయంగా తమన్నాయే చెప్పింది .తనకి ఎంతో ఇష్టమైన దైవం శివుడు అని ప్రేమికుల రోజు ముందే మహాశివరాత్రి పర్వదినాన కోయంబత్తూరులో జగ్గీ వాసుదేవన్ ఆధ్వర్యంలో శివరాత్రి జాగారం రాత్రంతా సాగింది. ఆ ఆధ్యాత్మిక వేడుకలో తాను కూడా పాల్గొన్నానని ఆమె తెలిపింది.

శివరాత్రి కావటంతో ఆ రోజు ఆధ్యాత్మికతకు చిహ్నమైన కాషాయ రంగు దుస్తులు వేసుకున్నానని. జగ్గీవాసుదేవన్ తో ఫోటోలు కూడా దిగానని తెలిపింది . తమన్నాయే కాదు.. ఇంకా చాలా మంది ప్రముఖులు ఆరోజు జగ్గీవాసుదేవన్ సమక్షంలో దైవాన్వేషణలో పునీతమయ్యారు. ఇప్పుడు ఆ ఫోటోలు కాస్త వైరల్ అయ్యి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

ఆశాభోస్లేకి యశ్ చోప్రా అవార్డు ప్రదానం



లెజండరి సింగర్ ఆశాభోస్లేకి యశ్ చోప్రా మెమోరియల్ జాతీయ అవార్డు 2018ని టి.సుబ్బిరామిరెడ్డి ఫౌండేషన్ వారు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో టి.సుబ్బిరామిరెడ్డి, మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు, బాలీవుడ్ నటి రేఖ, పమ్ చోప్రా, అల్క యగ్నిక్, జాకీ షాఫ్, పరిణితి చోప్రా, పూనమ్ దిలాన్, జయప్రద తదితర బాలీవుడ్ సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ అవార్డ్ జ్యూరీలో యశ్ చోప్రా సతీమణి పమేలా చోప్రా, బోనీకపూర్, మధుర్ భాండార్కర్, సింగర్ అల్కా యగ్నిక్, నటుడు పద్మిని కొల్హాపురి, స్క్రిప్ట్ రైటర్ హనీ ఇరానీ, అను, శశి రంజన్ సభ్యులుగా ఉన్నారు.

నేనందుకున్న బెస్ట్ కాంప్లిమెంట్ అదే!
-ప్రశాంత్ వర్మ



హీరోగా వరస విజయాలతో దూసుకుపోతున్న నాని నిర్మాతగా మారి.. ప్రశాంత్ వర్మ అనే ప్రతిభాశాలిని దర్శకుడిగా పరిచయం చేస్తూ తెరకెక్కించిన సినిమా 'అ!'. కాజల్ అగర్వాల్, రెజీనా కాసాండ్రా, నిత్యా మీనన్, ఇషా రెబ్బా, మురళి శర్మ, అవసరాల శ్రీనివాస్ ముఖ్య తారాగణంగా రూపొందిన ఈ చిత్రానికి రవితేజ, నాని వాయిస్ ఓవర్ ఇచ్చారు. మొన్న శుక్రవారం విడుదలైన ఈ చిత్రానికి ఉత్తమాభిరుచి కలిగిన ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ వర్మ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు.

అ! కంటే ముందు దర్శకుడిగా నేను కొన్ని సినిమాలు చేయాల్సింది కాని అవన్నీ ఆగిపోయి ఫైనల్‌గా ఈ సినిమానే మొదటి సినిమాగా చేయాల్సి వచ్చింది. ఇదొక ప్రయోగాత్మక సినిమా. చేసే ముందు చాలా మంది ఇక్కడ అవసరమా..? ముందు తమిళ్‌లో లేదా మిగతా భాషలో చేసి ఆ తర్వాత తెలుగులో డబ్బింగ్ చేస్తే బెటర్ ఇక్కడ ఆడియన్స్‌కి ఇది వర్కౌట్ అవ్వదు అని సలహాలిచ్చారు. కానీ ఓ తెలుగు ఆడియన్‌గా నాకిలాంటి సినిమాలంటే చాలా ఇష్టం. సో నా లాంటి తెలుగు ఆడియన్స్‌ని టార్గెట్ చేస్తూ ఈ సినిమా చేశాను. నేను టార్గెట్ చేసిన ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. చాలా మంది అప్ కమింగ్ డైరెక్టర్స్ సినిమా చూశాక మాకు కూడా ఇలాంటి కొత్త కాన్సెప్ట్స్ అటెంప్ట్ చేయాలనిపిస్తుంది అని చెప్పారు. అదే నాకు బెస్ట్ కంప్లిమెంట్. మా నిర్మాతలు నానిగారు, ప్రశాంతిగారు చాలా హ్యాపీగా ఉన్నారు. త్వరలోనే నా నెక్స్ట సినిమా అనౌన్స్ చేస్తాను!!

రోశయ్య ఆశీస్సులతో మొదలైన భీమవరం టీవీ



ప్రముఖ నిర్మాత, భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ 'భీమవరం టీవీ' పేరుతో ఓ వెబ్ ఛానల్ ప్రారంభించారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి-తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య ఈ ఛానల్‌కి ఇంటర్వ్యూ ఇచ్చి ఆశీస్సులు అందించారు. తన బ్యానర్‌కి 'భీమవరం టాకీస్' అని, వెబ్ ఛానల్‌కి 'భీమవరం టీవీ' అని పేరు పెట్టుకోవడం భీమవరంపై రామ సత్యనారాయణకు గల అంతులేని ఆపేక్షకు అద్దం పడుతుందని ఈ సందర్భంగా రోశయ్య అన్నారు. తను దైవ సమానంగా భావించే రోశయ్యగారి ఇంటర్వ్యూతో మా భీమవరం టీవీ మొదలు కావడం గర్వంగా ఉంది అని తుమ్మలపల్లి రామసత్యనారాయణ అన్నారు.

ప్రేక్షకుల జేబులు కొల్లగొట్టేందుకు..



దండుపాళ్యం బ్యాచ్‌కి గల క్రేజ్ తెలిసిందే. దండుపాళ్యం 1, దండుపాళ్యం 2 భారీ ఓపెనింగ్స్‌తో సూపర్ సక్సెస్ సాధించాయి. ఇప్పుడు ఈ ఫ్రాంచయిస్ లో చివరి పార్టుగా దండుపాళ్యం-3 మార్చి 2న రానుంది. విభిన్నమైన కథాంశంతో, సహజమైన సన్నివేశాలతో, భావోద్వేగమైన నటనతో దండు పాళ్యం చిత్రాలు క్రేజ్ సంపాదించుకున్నాయి. ఇదే ఊవులో దండుపాళ్యం 3 చిత్రం కూడా తెరకెక్కింది. శ్రీనివాస రాజు దర్శకత్వంలో రూపొందిన ఈ సెన్సేషనల్ చిత్రం తెలుగు ప్రేక్షకుల్ని థ్రిల్ చేయనుంది. శ్రీ వాడపల్లి వెంకటేశ్వర క్రియేషన్స్ వారు తెలుగు రైట్స్ తీసుకోవడం తెలిసిందే. శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో.. సాయి కృష్ణ ఫిల్మ్స సమర్పణలో... శ్రీ వాడపల్లి వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్స్‌పై శ్రీనివాస్ మీసాల, రజని తాళ్లూరి సంయుక్తంగా తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రాన్ని అందిస్తున్నారు. సాయికృష్ణ పెండ్యాల కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. బొమ్మాళి రవిశంకర్, పూజాగాంధీ, మకరంద్ దేశ్‌పాండే, రవికాలే ఇందులో ప్రధాన పాత్రలు పోషించారు. ఫిబ్రవరి 25న ఈ చిత్రం ప్రీ-రిలీజ్ ఫంక్షన్ చేస్తున్నారు.

సాయి సరసన రుక్సార్ మీర్?



తెలుగులో రుక్సార్ మీర్ నటించిన తొలిచిత్రం 'ఆకతాయి' అస్సలు ఆకట్టుకోలేదు. అయినాసరే తన అందాలతో ఈ అమ్మడు దర్శకనిర్మాతలను బాగానే ఆకట్టుకుంది. దాంతో నాని ద్విపాత్రాభినయం చేస్తున్న 'కృష్ణార్జునయుద్ధం'లో అవకాశం సొంతం చేసుకుంది. తాజా సమాచారం మేరకు.. చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో సాయి ధరమ్ తేజ్ నటిస్తున్న చిత్రంలో హీరోయిన్‌గా రుక్సార్ మీర్ ఎంపికయ్యింది!

అక్కడి ఆనందం ఇక్కడ కూడా పంచాలని..



కాలేజీ నేపథ్యంలో కథలు అల్లుకుని యువత మనసులకు హత్తుకునేటట్టు తెరకెక్కించిన ప్రతిసారీ విజయం తథ్యం. మలయాళ చిత్రం 'ఆనందం' ఈ విషయాన్ని మరోసారి నిరూపించింది. రూ.4 కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.20 కోట్లు వసూలు చేసింది. ఆహ్లాదకరమైన కథతో, యువ హృదయాలను కొల్లగొట్టిన మలయాళ 'ఆనందం' చిత్రం అదే పేరుతో ఇప్పుడు తెలుగులో విడుదల కానుంది. సుఖీభవ మూవీస్ పతాకంపై నిర్మాత ఎత్తరి గురురాజ్ తెలుగులో అనువదిస్తున్నారు. గణేశ్ రాజ్ దర్శకత్వం వహించిన చిత్రమిది. కేరళ టాప్ హీరో 'ప్రేమమ్' ఫేమ్ నివిన్ పాల్ ఇందులో గెస్ట్ రోల్ చేశారు. మిగిలిన వాళ్లందరూ కొత్తవారే కావడం గమనార్హం. వీరా, వెంకటేశ్వర రావు (పెదబాబు), రాజు, రవి వర్మ చిలువూరి ఈ చిత్రానికి సహ నిర్మాతలు. సీనియర్ నిర్మాత ఆర్. సీతారామరాజు ఈ చిత్రానికి సమర్పకులు.

ఆహా అనిపిస్తున్న నీహా



రీసెంట్ గా 47డేస్ మూవీ నుండి రిలీజ్ చేసిన "క్యా కరూన్" అనే పాటకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే ఆ వీడియోలో ఉన్న ఓ అమ్మాయిని చూసి యూత్ అంతా ఫిదా అవుతున్నారు. నీహా కడివేటి అనే సింగర్ ఆ పాట పాడింది.. సాంగ్ మేకింగ్‌లో భాగంగా ఆ అమ్మాయి విజువల్స్ చూసిన చాలామంది ఈమే హీరోయినా అని అడుగుతున్నారు. చూడటానికి అందంగా ఉండటమే కాకుండా హస్కీ వాయిస్‌తో ఆ పాట పాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతే కాదు సినిమా అవకాశాల కోసం కూడా నీహాను సంప్రదించడంతో టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయ్యిందీ పిల్ల. రీసెంట్‌గా మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ లాగానే ఈ అమ్మాయి కోసం కూడా ఫిదా అయిపోతున్నారు తెలుగు యూత్..

తమన్ తన్నుకుపోయాడా?





ఎన్టీఆర్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో త్వరలో సెట్స్‌కి వెళ్లనున్న సినిమాకి సంగీతం సమకూర్చే సదవకాశాన్ని తమన్ సొంతం చేసుకున్నాడని తెలుస్తోంది. నిజానికి ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా అనిరుధ్ పేరు ప్రకటించారు. అయితే.. 'అజ్ఞాతవాసి' చిత్రానికి అనిరుద్ సమకూర్చిన సంగీతం నిరుత్సాహ పరిచింది. దీంతో త్రివిక్రమ్-ఎన్టీఆర్ ఈ విషయమై పునరాలోచించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. 'భాగమతి, తొలిప్రేమ' చిత్రాలు సాధిస్తున్న ఘన విజయాలతో ప్రస్తుతం తమన్ పేరు మారుమ్రోగిపోతుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్-త్రివిక్రమ్ కాంబినేషన్ సినిమాకి సంగీత సారథ్యం వహించే అవకాశం ఏరికోరి తమన్‌ని వరించింది!



ఆకలికి ఆశకి లొంగని కుర్రాళ్లు.. ఆక్రోశానికి గురి ఐతే-2.0



ఇంద్రనీల్ సేన్‌గుప్తా, జారా షా, అభిషేక్, కర్తవ్య శర్మ, నీరజ్, మృణాల్, మృదాంజలి కీలక పాత్రధారులుగా రాజ్ మాదిరాజు దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఐతే 2.0'. ఫర్మ్ 9 పతాకంపై కె.విజయ రామరాజు, హేమంత్ వల్లపురెడ్డి నిర్మిస్తున్నారు. శనివారం ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో ఈ చిత్రం మోషన్ పోస్టర్, టీజర్‌ను నిర్మాత రాజ్ కందుకూరి, దర్శకురాలు నందినీరెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందినీ రెడ్డి మాట్లాడుతూ "ఈ మధ్య కాలంలో రెగ్యులర్ సినిమాలు తీస్తే ప్రేక్షకులు థియేటర్ వైపు కూడా చూడటంలేదు. తెలుగు ఆడియెన్స్‌లో చాలా మార్పొచ్చింది. కొత్తదనాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజ్ మాదిరాజు అమేజింగ్ కథ రాశారు. ఆయన రచనాశైలి అంటే నాకు చాలా ఇష్టం. ఇది మంచి సినిమా అవుతుంది" అని అన్నారు.

రాజ్ కందుకూరి మాట్లాడుతూ "ఇప్పటి ట్రెండ్‌కి తగ్గ సినిమా ఇది. ఇలాంటి కథను ఎంచుకున్న దర్శకుడు రాజ్ మాదిరాజ్‌గారిని అభినందిస్తున్నాను. సాంకేతికంగా సినిమా చాలా బావుంది. టీజర్ ఆసక్తికరంగా ఉంది. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని అన్నారు.

దర్శకుడు రాజ్ మాదిరాజు మాట్లాడుతూ "ఇంజనీరింగ్ పూర్తి చేసి నిరుద్యోగంతో ఉన్న నలుగురు యువకులు ఆకలికీ, ఆశకి లొంగక ఆక్రోశానికి బలై క్రిమినల్స్‌గా ఎలా మారారు అన్న పాయింట్‌కు నేటి టెక్నాలజీ, సోషల్ మీడియా, హ్యాకింగ్ వంటి అంశాలను కీలకంగా తీసుకుని తెరకెక్కించిన చిత్రమిది. ప్రస్తుతం ఇంటర్‌నెట్ వలలో ఇరుక్కుపోయిన జనాలకు ఈ సినిమా ద్వారా చక్కని సందేశం ఇస్తూ ఓ హెచ్చరిక కూడా ఇస్తున్నాం. పూర్తిగా ప్రయోగాత్మక చిత్రమిది" అని చెప్పారు.

నిర్మాత మాట్లాడుతూ "యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం చక్కని వినోదాన్ని కూడా పంచుతుంది. ఈ సినిమాలో నిజాల్ని చెప్పబోతున్నాం. తెలుగులో మాత్రమే హిందీలో కూడా సినిమాను విడుదల చేయబోతున్నాం. త్వరలో ట్రైలర్‌ను, పాటల్ని విడుదల చేసి మార్చి 16న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని చెప్పారు.

ఒరు అదార్ లవ్ తెలుగు రైట్స్‌కి 2 కోట్లు?





ఒకే ఒక్క టీజర్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది ప్రియ ప్రకాష్ వారియర్. కనుబొమలతో ఈ అమ్మాయి చేసిన సైగలకు కోట్లాదిమంది ఫిదా అయిపోతున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్‌ని హీరోయిన్‌గా పరిచయం చేస్తూ మలయాళంలో రూపొందుతున్న 'ఒరు అదార్ లవ్' చిత్రానికి విపరీతమైన క్రేజ్ ఏర్పడుతోంది. తెలుగు రైట్స్ కోసం ఎగబడుతున్న నిర్మాతల్ని చూసి.. తెలుగు రైట్స్ కోసం 2 కోట్లు చెబుతున్నారని సమాచారం. మలయాళంలో చిన్నసినిమాలను 50-60 లక్షల బడ్జెట్‌తో తీస్తారు. ఆ బడ్జెట్ కాస్తా ఇప్పటికే యు ట్యూబ్ ద్వారా నిర్మాతకు వచ్చేసి ఉంటుంది. ఇక తెలుగుతోపాటు మిగతా భాషల్లో జరిగే బిజినెస్‌తో సదరు చిత్ర నిర్మాత ఈజీగా 20-30 కోట్లు బ్యాంకులో వేసుకోవడం ఖాయం!



పళనితో కలిస్తే మంచిది :

పన్నీర్ సెల్వంకు మోడీ సలహా?

చెన్నై: కొద్దికాలం క్రితం అన్నాడీఎంకే చీలిక వర్గాలు రెండూ తిరిగి విలీనం కావడం వెనుక ప్రధాని మోడీ సలహా పనిచేసిందట. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఓ.పన్నీర్‌సెల్వం స్వయంగా ఈ విషయం వెల్లడించారు. తమ రెండు వర్గాలు (పన్నీర్, పళని) విలీనానికి ముందు ప్రధానిని తాను మర్యాదపూర్వకంగా కలుసుకున్న విషయాన్ని పన్నీర్‌సెల్వం ఇక్కడ జరిగి కార్యకర్తల సమావేశంలో వివరించారు. ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలవడానికి అప్పట్లో వెళ్లాను. గతంలో తాను కూడా జయలలితతో పార్టీ విషయాలు ముచ్చటించే వాడినని మోడీ నాతో చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో మీరిద్దరూ (రెండు వర్గాలు) విలీనమై పార్టీని కాపాడుకోవాలని కూడా సూచించారు అని పన్నీర్ వెల్లడించారు. తన వల్ల సమస్య రాకూడదనే విలీనానికి తాను ఒప్పుకున్నానని, అయితే ప్రభుత్వంలో చేరడానికి విముఖత వ్యక్తం చేశానని, అందుకు ప్రభుత్వంలో మీరు తప్పనిసరిగా ఉండాలని మోడీ అనడం వల్లే ప్రస్తుతం తాను మంత్రిగా కొనసాగుతున్నానని ఓపీఎస్ తెలిపారు. మోడీని కలుసుకువడం, ఆయన ఇచ్చిన సలహాను తన సన్నిహితులైన తంగమణి, వేలుమణితో కూడా పంచుకున్నట్టు చెప్పారు. వారు కూడా ప్రభుత్వం ఉండాల్సిందేనని తనతో అన్నారని తెలిపారు. మంత్రిగా ఉండాలని నేను అనుకోలేదు. అమ్మ (జయలలిత) నన్ను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేసింది. అందుకు నేను చాలా గర్వపడుతున్నాను అని ఓపీఎస్ చెప్పడంతో కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు.

నేడే త్రిపుర ఎన్నికల సమరం

- అసెంబ్లీ ఎన్నికల సమరానికి సర్వం సిద్ధం
- సీపీఎంకు గట్టి పోటీ ఇవ్వనున్న బీజేపీ
- త్రిపుర ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో దిగ్గజాలు
- అధికార పార్టీనుద్దేశించి మోడీ విమర్శలు

అగర్తల: త్రిపుర అసెంబ్లీ ఎన్నికల సమరానికి సర్వం సిద్ధమైంది. రాష్ట్రంలో ఆదివారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 25ఏళ్ల పాటు త్రివురను పాలిస్తున్న సీపీఎం నేతృత్వంలోని వామపక్షాలకు ఈసారి భాజపా చెక్ పెట్టనుందా? లేదా? అనేది మరికొన్ని రోజుల్లో తేలనుంది. ఈ ఎన్నికల్లో సీపీఎంకు భాజపా గట్టి పోటీ ఇవ్వనుంది. ప్రధాని నరేంద్రమోడీ సహా పలువురు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అరుణ్‌జైట్లీ, నితిన్ గడ్కరీ, స్మృతి ఇరానీ, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా త్రివురలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో సీపీఎం, భాజపా మధ్య తీవ్ర వాగ్యుద్ధమే నడిచింది. ఎరువు రంగు సిగ్నల్ పడితే వాహనదారులు ఆగిపోతారు.. రాష్ట్రంలో ఎర్రజెండాలు (సీపీఎం) అభివృద్ధిని అడ్డుకుంటు న్నాయి అని మోడీ త్రివుర ఎన్నికల ప్రచారంలో అధికార పార్టీనుద్దేశించి విమర్శలు గుప్పించారు. మొత్తం 60 అసెంబ్లీ స్థానాలునుండగా.. 59 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఛరిలామ్ అసెంబ్లీ నియోజకవర్గంలో రేవు జరగాల్సిన ఎన్నికను మార్చి 12వ తేదీకి వాయిదా వేశారు. ఆ స్థానంలో సీపీఐ(ఎం) నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి రామేంద్ర నారాయణ్ దేబ్ బర్మా ఐదు రోజుల క్రితం మృతిచెందడంతో అక్కడ ఎన్నికను వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. అధికార సీపీఎం 57 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. మిగతా మూడు స్థానాల్లో ఆ పార్టీతో కూటమిలో ఉన్న ఆర్ఎస్‌పీ, ఫార్వార్డ్ బ్లాక్, సీపీఐ పోటీ చేస్తున్నాయి. ఇక ప్రతిపక్ష భాజపా 51 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. ఆ పార్టీతో పొత్తులో ఉన్న ఇండిజీనస్ పీవుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రివుర(ఐపీఎఫ్‌టీ) తొమ్మిది స్థానాల్లో పోటీ చేయనుంది. ఇక కాంగ్రెస్ ఒంటరిగానే 59 స్థానాల్లో బరిలోకి దిగుతోంది. మొత్తం 25,73,413 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో వురుష ఓటర్లు 13,05,375 మంది కాగా.. 12,68,027 మంది మహిళా ఓటర్లు, 11 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఈ సారి దాదావు 47,803 మంది కొత్త ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. రేవు ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా.. సాయంత్రం 4గంటలకు ముగియనుంది. 3,214 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ ప్రక్రియ జరగనుంది. మొత్తం 47 మంది మహిళా, ఎన్నికల సంఘం



అధికారులు విధుల్లో పాల్గొంటారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు భద్రత నిమిత్తం 300 కంపెనీల కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. వీరితో పాటు రాష్ట్రంలోని పోలీసులు భద్రతా విధుల్లో పాల్గొంటారు. మార్చి 3న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

మతం అనేది వ్యక్తిగతం: ఉప రాష్ట్రపతి



తిరువనంతవురం : మతమనేది వ్యక్తిగత విషయమని, ప్రార్థన చేసుకునేందుకు అదొక విధానమని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఉద్ఘాటించారు. మతంతో రాజకీయాలను ముడిపెట్టొద్దని హెచ్చరించారు. కనకకుణ్ణు ప్యాలెస్‌లో శ్రీ చితిర తిరుణల్ స్మారక సమితి శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు శ్రీ చితిర తిరుణల్ స్మారకోపన్యాసమిచ్చారు. రాజకీయాలు మతంలోకి, మతం రాజకీయాల్లోకి చొరబడకూడదన్నారు. మతమనే వ్యక్తిగతమని, అదొక ప్రార్థనా విధానమని చెప్పారు. అల్లా, జీసస్ క్రైస్ట్, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సాయిబాబా, అయ్యప్పస్వామి... ఇలా ఎవరినైనా ప్రార్థించుకోవచ్చునన్నారు. వసుధైక కుటుంబంపైనా, అందరినీ సమానంగా చూడాలన్న దేశ ఆత్మపైనా విశ్వాసం ఉంటే కుల, మతాల ఆధారంగా ఎవరినైనా ఎలా వివక్షకు గురి చేయగలరని ప్రశ్నించారు. కులం పేరుతో దేవాలయాలను మూసేయడం పూర్తిగా తప్పు అన్నారు. అటువంటి చర్యలు ధర్మానికి, మన దేశ దార్శనికతకు విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ గవర్నర్ జస్టిస్ పి సదాశివం, రాష్ట్ర మంత్రి బాలన్, రాజ వంశీకులు పాల్గొన్నారు.

మెక్సికోను వణికించిన భూకంపం



మెక్సికో సిటీ: మెక్సికోను భూకంపం వణికించింది. భూకంప లేఖినిపై దీని తీవ్రత 7.2గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే అధికారులు వెల్లడించారు. ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో ప్రజలు రోడ్లమీదకు పరుగులు తీశారు. ఒక్సాకా, మెక్సికో సిటీలోని పలు భవనాలు ధ్వంసమైనట్లు అధికారులు తెలిపారు. అయితే.. ఇప్పటి వరకు ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని వెల్లడించారు. ఎటువంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు. నిమిషం పైనే భూమి కంపించిందని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. చైనీస్ న్యూఇయర్ వేడుకలు చేసుకునేందుకు ప్రజలు పెద్ద ఎత్తున రహదారుల మీదకు చేరారు. అదే సమయంలో ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో అందరూ భయభ్రాంతులకు గురయ్యారు. గతేడాది సెప్టెంబరు నెలలో మెక్సికోలో రెండు సార్లు భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. సెప్టెంబరు 7న రిక్టర్ స్కేల్‌పై 8.2 తీవ్రతతో భూకంపం సంభవించగా.. 96 మంది ప్రాణాలు కోల్పోయారు. అనంతరం అదే నెలలో 19వ తేదీన మరోసారి 7.1తీవ్రతతో భూకంపం రాగా.. దాదావు 369 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ రెండు ప్రమాదాల నుంచి మెక్సికో నగరం ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న సమయంలో మరోసారి ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు లోనయ్యారు. తమ వాళ్లను వెంట బెట్టుకొని ఏడుస్తూ రోడ్ల మీదకు పరుగులు తీశారు. భూప్రకంపలు వచ్చిన సమయంలో తీసిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

ఆమె లేకపోతే మరింత ప్రాణనష్టం జరిగేది



న్యూయార్క్: ఓ వైవు విద్యార్థి తుపాకీతో తోటి విద్యార్థులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడుతున్నాడు. పాఠశాల కారిడార్‌లో తిరుగుతూ కనిపించిన వారిని కనిపించినట్లు కాల్చేస్తున్నాడు. ప్రమాదాన్ని గమనించిన ఓ భారతీయ-అమెరికన్ ఉపాధ్యాయురాలు భయపడిపోకుండా ఎంతో చాకచక్యంగా వ్యవహరించింది. ఆమె ఎంతో ధైర్యంగా పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా కాపాడగలిగింది. ఆ సమయంలో ఆమె కనుక సమయస్ఫూర్తితో వ్యవహరించపోయి ఉండి ఉంటే.. అతడి తుపాకీకి మరింత మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చి ఉండేది. విద్యార్థులను కాపాడిన ఉపాధ్యాయురాలి పేరు శాంతి విశ్వనాథన్. ఆమె ఆ పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. కాల్పుల శబ్దం వినబడగానే విశ్వనాథన్ వెంటనే తరగతి తలువులు, కిటికీలు మూసివేశారు. విద్యార్థులందరినీ నిశ్శబ్దంగా ఉండమని చెబుతూ వారందరినీ కింద కూర్చోమన్నారు. ప్రమాద సమయంలో ఆమె చూపించిన సమయస్ఫూర్తి వల్లే తమ పిల్లలు ప్రాణాలతో ఉన్నారని లేదంటే.. ఊహించడానికే భయం వేస్తోందని ఓ విద్యార్థి తల్లి ఆనాటి ఘటనను గుర్తుకు తెచ్చుకున్నారు. పోలీస్ బృందం వచ్చి తరగతి గది తలువు కొట్టినప్పటికీ ఆమె మాత్రం తలువు తీసేందుకు నిరాకరించారు. గన్‌మెన్ గొంతు మార్చి అలా మాట్లాడి కాల్పులు జరిపేందుకు ప్రయత్నిస్తున్నాడేమోనని భావించిన ఆమె తలువు తీయనన్నారని పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. ఫ్లోరిడాలోని పార్క్‌ల్యాండ్‌లోని మర్జోరీ స్టోన్‌మన్ డగ్లస్ పాఠశాలలోకి చొరబడిన 19ఏళ్ల క్రూజ్ విచక్షణారహితంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల్లో దాదావు 17 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా.. మరో 14 మంది గాయపడ్డారు. క్రమశిక్షణగా మెలగడం లేదని క్రూజ్‌ను పాఠశాల యాజమాన్యం సస్పెండ్ చేయడంతో కోపం పెంచుకున్న అతడు ఈ కాల్పులకు తెగబడ్డాడు.

ట్రంప్‌తో సంబంధముంది: కరేన్ మెక్‌డొగ



న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తనకు 2006లోనే సంబంధం వుందని ప్లేబోయ్ మాజీ మోడల్ వెల్లడించిందని న్యూయార్కర్ అనే మేగజైన్ పేర్కొంది. 2006 జూన్‌లో కరేన్ మెక్‌డొగల్‌ను ట్రంప్ కలుసుకున్నారని తెలిపింది. ప్లేబోయ్ యజమాని హగ్ హెఫ్నర్ ఒక పార్టీ ఏర్పాటు చేశారని, ఆ సమయంలో ట్రంప్ తనను చూశారని, వెంటనే ఇష్టపడ్డారని, తనతో మాట్లాడేందుకు ప్రయత్నించారని కరేనా తెలిపింది. ఈ మేరకు రాతపూర్వకమైన ఎనిమిది పేజీల పత్రం న్యూయార్కర్‌కు అందింది. అయితే దానిపై వైట్‌హౌస్ స్పందిస్తూ ఆ వార్తలను బూటకవు వార్తలుగా కొట్టిపారేసింది. ఇప్పటివరకు వుంఖానువుంఖాలుగా వస్తున్న బూటకవు వార్తల్లో ఇదొకటి. అధ్యక్షుడికి కరేనా మెక్‌డొగల్‌తో ఎలాంటి సంబంధం లేదని వైట్‌హౌస్ ప్రతినిధి స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కీలక నిర్ణయాలు తీసుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత నిర్ణయాకరణ వ్యవస్థగా పేరొందిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని రద్దు చేశారు. మార్చి రెండో వారంలో ఆ పార్టీ ప్లీనరీ సమావేశాలు ఢిల్లీలో జరగనున్నాయి. ఆ సమావేశంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మాజీ కేంద్ర మంత్రులు చిదంబరం, గులాం నబీ ఆజాద్, జనార్దన్ ద్వివేదీ పాల్గొంటారు. అందులో మరిన్ని నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి ఆయన సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని విశ్లేషకులు అంటున్నారు.

మార్చి 16 నుంచి కాంగ్రెస్ జాతీయ ప్లీనరీ..

న్యూఢిల్లీ : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్లీనరీ తేదీలు ఖరారయ్యాయి. మార్చి 16 నుంచి 18 వరకు ఢిల్లీలో జాతీయ ప్లీనం జరుగుతుందని ఆ పార్టీ వర్గాలు శనివారం ఒక ప్రకటన చేశాయి. జాతీయ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ ఎన్నికకు ఆమోదం తెలపడం, నూతన వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏర్పాటు లాంటి తీర్మానాలను ప్రతినిధులు ఆమోదించనున్నారు. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న కాంగ్రెస్ ఈ సమావేశాలను కీలకంగా భావిస్తున్నది. కాగా, ప్లీనరీ నిర్వహణ కోసం 34 మంది సభ్యులతో ఏర్పాటయిన స్టీరింగ్ కమిటీలో తెలుగు రాష్ట్రాలకు ప్రాతినిథ్యం దక్కకపోవడం గమనార్హం.

అసలు పాపం అప్పుడే జరిగింది: బీజేపీ



న్యూఢిల్లీ: కోట్లాది రూపాయల పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) కుంభకోణంపై కాంగ్రెస్ పార్టీకి బీజేపీ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. యూపీఏ హయంలోనే ఈ కుంభకోణం చోటుచేసుకున్నప్పటికీ ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టింది. నీరవ్ మోడీ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీని టార్గెట్ చేయడంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ... నీరవ్ మోడీ మొత్తం వ్యవహారంలో అసలు పాపం 2011లోనే జరిగింది. ఫైర్ స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్ ప్రయివేట్ లిమిటెడ్ అనేది నీరవ్ మోడీ కంపెనీల్లో ఒకటి. అద్వైత్ హోల్డింగ్స్ నుంచి వాళ్లు దీనిని కొనుగోలు చేశారు. 2002 నుంచి అనితా సింఘ్వి ఈ కంపెనీలో వాటాదారుగా ఉన్నారు... అని ఆమె పేర్కొన్నారు. అనితా సింఘ్వి కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ సతీమణి కావడం గమనార్హం. కాగా 2013 నుంచి ఎఎస్ఈలో వ్యాపారం చేస్తున్న గీతాంజలి జెమ్స్ అనే కంపెనీని 6 నెలల క్రితమే సస్పెండ్ చేశారనీ... అయితే ఇదే నగల సంస్థ నిర్వహించిన ఓ ప్రమోషనల్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారన్నారు. ఈ పరిస్థితిని వునాదుల నుంచి పెకిలించే ఉద్దేశంతోనే... పీఎన్‌బీ కుంభకోణంలో నీరవ్ మోదీపై కేంద్రం పూర్తిస్థాయిలో దృష్టిపెట్టింది.. మరిన్ని చర్యలు తీసుకోవడానేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. అవినీతిపై ఉక్కపాదం మోపాలన్న లక్ష్యంతోనే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటైందని ఆమె స్పష్టం చేశారు.

సుప్రీం తీర్పుతో తీవ్ర నిరాశ: పళనిస్వామి



చెన్నై : కావేరీ జలాల పంపిణీలో తమిళనాడు వాటా తగ్గించడం తీవ్ర నిరాశకు గురిచేసిందని, తీర్పులో కొన్ని అంశాలు స్వాగతించదగినవిగా ఉన్నాయని తమిళనాడు సీఎం పళనిస్వామి వ్యాఖ్యానించారు. కర్ణాటక వాటాను 14.75 టీఎంసీలనుపెంచుతూ తమిళనాడు వాటాను కోర్టు తగ్గించింది. అయితే 10 టీఎంసీల భూగర్భజలాలను ఆ రాష్ట్రం తోడుకోవడానికి అనుమతించడం కొంత ఊరట నిచ్చింది. శనివారం ఈ విషయమై పళనిస్వామి మాట్లాడుతూ కావేరీ జలాల్లో 192 టీఎంసీలు తమిళనాడుకు కేటాయిస్తూ తీర్పునిచ్చినా..14.75 టీఎంసీలు కోత విధించడం నిరాశపరచిందన్నారు. అంతరాష్ట్ర నదులు ఏ ఒక్క రాష్ట్రం సొంతం కాదని, అవి జాతీయ సంపదగా పేర్కొనడం మాత్రం ఆహ్వానించదగ్గ పరిణామమని ఆయన వ్యాఖ్యానించారు. సుప్రీం తీర్పుపై ఇంతకు మించి మాట్లాడటం భావ్యం కాదని అన్నారు. సాగునీటి అవసరం తమిళనాడులో ఎక్కువగా ఉందని ఈ సందర్భంగా కోర్టు చెప్పిన విషయం గుర్తుచేశారు. న్యాయపరంగా ఇంకా ఎలాంటి పోరాటం అవసరమో నిపుణులతో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కావేరీ వివాదంపై దివంగత ముఖ్యమంత్రి జయలలిత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తాజా తీర్పు అమలయ్యేలా పథకాన్ని రూపొందించేందుకు కేంద్రానికి ధర్మాసనం విధించిన 6 వారాల గడువులోగా సమస్య పరిష్కారమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

అది మా భూభాగం



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోడీ అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించడంపై చైనా చేసిన విమర్శలను భారత్ తిప్పికొట్టింది. అరుణాచల్‌కు తమ నేతలు, ప్రజలు వెళ్లేందుకు పూర్తి అధికారం ఉందని భారత్ అధికారులు స్పష్టం చేశారు. చైనా విమర్శలపై భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రవీశ్‌కుమార్ స్పందించారు. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లోని అంతర్భాగం. మా నేతలు, ప్రజలు అక్కడ పర్యటించేందుకు పూర్తి హక్కు ఉంది అని ఆయన మీడియా ముఖంగా చెప్పారు. రెండు రోజుల క్రితం మోడీ అరుణాచల్‌లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన విషయం తెలిసిందే. మోడీ పర్యటనపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యటనకు వ్యతిరేకంగా తాము దౌత్యపరమైన నిరసన చేపడతామని వెల్లడించింది. వివాదాస్పద ప్రాంతాల్లో భారత అధికారులు పర్యటించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చైనా విదేశాంగశాఖ ప్రతినిధి జెంగ్ షువాంగ్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలను భారత్ తోసివుచ్చింది. అరుణాచల్‌లోని కొన్ని ప్రదేశాలు దక్షిణ టిబెట్‌లో భాగమని చైనా వాదిస్తోంది. గతంలో ప్రముఖ బౌద్ధమత గురువు అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించడాన్ని ఇదే విధంగా వ్యతిరేకించింది. ఆయన అక్కడ పర్యటించేందుకు అనుమతించిన భారత్ అధికారులపై చైనా తీవ్ర విమర్శలు కూడా చేసింది.

పెళ్లి ఇంట్లో విషాదం : 9మంది దహనం



జైపూర్ : రాజస్థాన్ బీవర్‌లోని నంద్‌నగర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ పెళ్లి ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి తొమ్మిది మంది సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ దగ్గర నిర్లక్ష్యంగా పనిచేయడంతో పేలుడు సంభవించినట్టు చెబుతున్నారు. ఆ సిలిండర్ పక్కనే నిండుగా ఉన్న మరో సిలిండర్ ఉండటం వల్ల ప్రమాద తీవ్రత పెరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదువులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. క్షతగాత్రుల్ని ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పేలుడు ధాటికి ప్రమాదం జరిగిన చోట రెండు అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో పాటు దగ్గరలో ఉన్న రెండు కార్లు కూడా దగ్ధమయ్యాయి. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. సహాయక సిబ్బంది శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీస్తున్నారు.

దేశం పరువు దెబ్బ తింటోంది : కాంగ్రెస్



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ సీనియర్ నేత కపిల్ సిబల్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ – నీరవ్ మోడీ కుంభకోణం కేసులో బాధ్యతవహించవలసినది బీజేపీయేనని అన్నారు. రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు కుమ్మక్కై ధనరాశులను పోగేసుకోగలిగే ఆర్థిక వ్యవస్థను నరేంద్ర మోడీ వ్యవస్థీకృతం చేశారని ఆరోపించారు. ఆయన నేతృత్వంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ కునారిల్లుతోందని, దేశానికి అంతర్జాతీయంగా ఉన్న పరువు ప్రతిష్ఠలు దెబ్బతింటాయని హెచ్చరించారు. దేశానికి కాపలాదారుగా వ్యవహరించవలసిన నరేంద్ర మోడీ నిద్రపోతుండగా, దొంగలు దేశ సంపదను దోచుకుని, పారిపోతున్నారని దుయ్యబట్టారు.

‘చైనాతో భారత్ సంబంధాలు యథాతథం’



బరేలీ: ఇండియా, చైనా మధ్య సత్సంబంధాలు ఉన్నాయని, సరిహద్దు అంశాలపై ఇరుదేశాల మధ్య ఏవైనా అభిప్రాయభేదాలు తలెత్తితే దానిపై ఎప్పటికప్పుడు చర్చలు జరువుతామని కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు చైనాతో మనకు మంచి సంబంధాలున్నాయనే నేను విశ్వసిస్తున్నారు. సరిహద్దుల విషయంలో ఇరుదేశాల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తితో ఇంతకు ముందు జరిపినట్టే చర్చలు కొనసాగిస్తాం అని ఆయన అన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడులపై మాట్లాడుతూ, భారత సైన్యం పోరాటపటిమను, సేవలను కొనియాడారు. జవాన్లపై ప్రతి ఒక్కరూ నమ్మకం ఉంచాలని ఉన్నారు. 2017లో ఉగ్రవాదుల ఏరివేతలో జవాన్ల ఘనవిజయాలు సాధించాయని, వారిపై మనం విశ్వాసం ఉంచాలని అన్నారు. జమ్మూకశ్మీర్‌పై ఇటీవల వరుస ఉగ్రదాడుల నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

చిన్నారి హత్యాచార కేసులో సంచలన తీర్పు

- లాహోర్ న్యాయస్థానంలో నేరస్థునికి నాలుగు మరణశిక్షలు
- రూ. 32 లక్షలు జరిమానా కూడా కట్టాలని ఆదేశం
- అపహరణ, హత్య, అత్యాచారం, ఉగ్రవాద చర్యలకు పాల్పడిన నేరస్థుడు



లాహోర్: ఏడేళ్ల చిన్నారిని అపహరించి అత్యంత దారుణంగా అత్యాచారానికి ఒడిగట్టి కిరాతకంగా హత్య చేసిన ఓ దుర్మార్గుడికి పాకిస్థాన్‌లోని లాహోర్ న్యాయస్థానం నాలుగు మరణశిక్షలు విధించింది. పాక్‌లో సంచలనం సృష్టించిన ఏడేళ్ల చిన్నారి జైనాబ్ హత్యాచారం కేసును విచారించిన యాంటీ టెర్రరిజం కోర్టు(ఏటీసీ) శనివారం సంచలన తీర్పును ఇచ్చింది. పాపపై అత్యాచారానికి ఒడిగట్టిన 23ఏళ్ల ఇమ్రాన్ అలీకి నాలుగు మరణశిక్షలు విధిస్తున్నట్లు ప్రకటించింది. అపహరణ, హత్య, అత్యాచారం, ఉగ్రవాద చర్యల కింద నాలుగు మరణశిక్షలు విధించింది. వీటితో పాటు చిన్నపిల్లతో అత్యంత దారుణంగా ప్రవర్తించినందుకు గాను మరో జీవిత ఖైదును విధించింది. అంతేకాదు.. చిన్నారి మృతదేహాన్ని చెత్తలో పడేసినందుకు అదనంగా మరో ఏడేళ్ల జైలు శిక్షను విధిస్తున్నట్లు ఏటీసీ ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ఇంకా అతడు రూ. 32లక్షలు జరిమానా కూడా కట్టాల్సిందిగా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. తీర్పును సవాలు చేస్తూ ఎగువ కోర్టుకు వెళ్లేందుకు దోషి అలీకి న్యాయస్థానం 15రోజుల గడువు ఇచ్చింది. కసూర్ ప్రాంతానికి చెందిన జైనాబ్ జనవరి 4న అపహరణకు గురైంది. ఐదు రోజుల తర్వాత ఆమె ఇంటికి సమీపంలోని డంపింగ్ యార్డులో అత్యంత విషాద పరిస్థితిలో విగతజీవిగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. ఈ కేసు పాక్‌లో సంచలనం సృష్టించింది. జైనాబ్ కేసును పాక్ నిర్భయగా కూడా అభివర్ణించారు. జైనాబ్ ఘటనను నిరసిస్తూ పాక్‌కు చెందిన ఓ ప్రముఖ టెలివిజన్ వ్యాఖ్యాత తన రెండేళ్ల కూతురుని ఒడిలో కూర్చోబెట్టుకొని వార్తలు చదివిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘాతుకానికి పాల్పడిన వ్యక్తిని ఉరితీయాలంటూ కసూర్ గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అక్కడ పోలీస్ స్టేషన్‌పై ఆందోళనకారులు దాడి చేయడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల ఘటనలో ముగ్గురు ప్రాణాలు కూడా కోల్పోయారు. జైనాబ్‌పై అత్యంత క్రూరంగా హత్యాచారానికి పాల్పడిన నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ఎట్టకేలకు పాపపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని ఇమ్రాన్ అలీగా గుర్తించారు. జనవరి 23న అతడిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి దాదావు 52 మంది సాక్షులను కోర్టు విచారించింది. గురువారంతో ఈ కేసు విచారణలు పూర్తి కాగా.. తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. శనివారం అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈ కేసుకు సంబంధించిన తీర్పును న్యాయమూర్తి ఇచ్చారు. కోర్టు తీర్పు పట్ల జైనాబ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తమ బిడ్డకు న్యాయం జరిగిందని అన్నారు. ఈ కేసులో దోషిగా తేలిన అలీ కసూర్ ప్రాంతంలోని ఆరుగురు చిన్నారులపై ఇదే విధంగా అత్యాచారానికి పాల్పడినట్లు విచారణలో వెల్లడించాడు.

కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : కుంభకోణాల వల్ల బీజేపీ, కాంగ్రెస్ ప్రయోజనం పొందుతున్నాయని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. కుంభకోణాలు జరిగినవుడు గతంలో కాంగ్రెస్ లాభపడేదని, ఇప్పుడు బీజేపీ వంతు వచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ కనీసం ఒక్క కాంగ్రెస్ నేతనైనా జైలుకు పంపించకపోవడం వెనుకనున్న కారణం ఇదేనన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం 2011లో మొదలైందని, ఇప్పటి వరకు కొనసాగుతోందని అన్నారు. బీజేపీ కాంగ్రెస్‌ను నిందిస్తోందని, బీజేపీని కాంగ్రెస్ నిందిస్తోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ డబ్బులు చేసుకునేదని, ఇప్పుడు ఆ కుంభకోణాలన్నిటి నుంచి బీజేపీ లబ్ది పొందుతోందని ఓ ట్వీట్‌లో ఆరోపించారు.

మహిళల క్రికెట్ జట్టు... మరోవిజయం



బఫెల్లో పార్కు: గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన భారత మహిళల క్రికెట్ జట్టు మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో 2-0తో ముందడుగు వేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టు భారత బౌలర్లను దీటుగానే ఎదుర్కొంది. నిర్ణీత 20ఓవర్లలో ఏడు వికెట్లు నష్టానికి 142పరుగులు చేసింది. అనంతరం 143పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళల జట్టుకు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. మిథాలీ రాజ్ 76నాటౌట్, చివరి వరకూ నిలిచి జట్టును విజయపథంలో నడిపింది. మరో ఓపెనర్ స్మృతి మంధాన ధాటిగా ఆడే ప్రయత్నంలో దక్షిణాఫ్రికా బౌలర్ డేనిల్స్ చేతిలో ఎల్బీగా వెనుదిరిగింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 7(12బంతుల్లో), మిథాలీ రాజ్‌తో కలిసి లాంఛనం పూర్తిచేసింది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టులో ఓపెనర్లు లీ 15, కెప్టెన్ డేన్ వాన్ 15 మంచి శుభారంభమే ఇచ్చారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సునే లస్, మరో క్రికెటర్ డి కెర్క్ కలిసి నిలకడగా ఆడటంతో దక్షిణాఫ్రికా జట్టు భారత్ ముందు 143లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. భారత బౌలర్లలో పూనమ్ యాదవ్, అనూ పాటిల్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

కోహ్లీ ఖాతాలో మరో రికార్డు



- పరిమిత ఓవర్ల క్రికెట్‌లో 9500 పరుగులు
- సఫారీ గడ్డపై అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడు
- ఛేజ్ మాస్టర్, రన్ మెషీన్, కింగ్ కోహ్లీ తదితర ముద్దు పేర్లు
- ఆ మూడు యంత్రాలు కలిస్తే కోహ్లీ
- నేను ఎవరితోను పోటీ పడాలనుకోవడంలేదు

సెంచూరియన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఆరో వన్డేల్లో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ మరో అరుదైన రికార్డును కైవసం చేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో 9500 పరుగులు సాధించాడు. మరోవైపు సఫారీ గడ్డపై అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా ఖ్యాతి గడించాడు. ఇప్పటివరకూ సౌతాఫ్రికా గడ్డపై 454 పరుగులతో కెవిన్ పీటర్సన్ మాత్రమే ముందున్నాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ అర్ధ శతకంతో విజృభించి ప్రస్తుతం 485 పరుగులు సాధించాడు. కోహ్లికి తోడుగా క్రీజులో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ అజింక్యా రహానే 12 ఉన్నాడు. అంతకుముందు దక్షిణాఫ్రికా పేస్ బౌలర్ లుంగి ఎంగిడి ధాటికి రోహిత్ 15(13) మూడో ఓవర్లలోనే వెనుదిరగగా, మరో ఓపెనర్ శిఖర్ ధావన్ కూడా ఎంగిడి బౌలింగ్‌లోనే పెవిలియన్‌కు చేరుకున్నాడు. 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ప్రస్తుతం 16ఓవర్లు ముగిసే సరికి రెండు వికెట్లు కోల్పోయి 110 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీని అభిమానులు ముద్దుగా ఛేజ్ మాస్టర్, రన్ మెషిన్, కింగ్ కోహ్లీ తదితర ముద్దు పేర్లతో పిలుస్తూ ఉంటారు. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శనపై ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలో పాకిస్థాన్ మహిళా క్రికెటర్లతో పాటు అఫ్గానిస్థాన్ స్టార్ ఆటగాడు రషీద్ ఖాన్ కూడా చేరారు. పరుగుల యంత్రం + శతకాల యంత్రం + ఛేజింగ్ యంత్రం = కోహ్లీ అంటూ రషీద్ ఖాన్ పెట్టిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట్లో హల్‌చల్ చేస్తోంది. రషీద్ ఖాన్ ఐపీఎల్‌లో గత ఏడాది సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడాడు. ఈ ఏడాది మరోసారి సన్‌రైజర్సే అతడ్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే. కోహ్లీ ఓ మేధావి. అతని బ్యాటింగ్ ప్రదర్శన ఆశ్చర్యపరిచింది. 35వ శతకం వాట్ ఎ ప్లేయర్ అంటూ పాకిస్థాన్ మహిళా క్రికెటర్లు సయ్యేద అబిది, ఇంతియాజ్ ట్విటర్లో పేర్కొన్నారు. దక్షిణాఫ్రికాతో ముగిసిన ఆరు వన్డేల సిరీస్‌లో కోహ్లీ 558 పరుగులు సాధించాడు. వన్డే చరిత్రలోనే ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో 500కు పైగా పరుగులు చేసిన తొలి ఆటగాడిగా కోహ్లీ రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో మార్మోగిపోతున్న పేరు విరాట్ కోహ్లీ. ఆయన పరుగుల దాహానికి క్రికెట్ నదిలో నీరు చాలడం లేదంటే అతిశయోక్తి కాదు. మైదానం అతడి మైండ్‌లో ఉండదు. పిచ్ పరిస్థితిపై ఆలోచించే ప్రసక్తే లేదు. బంతి పడిందా..బౌండరీకి పోయిందా..వీటిపైనే అతడి దృష్టంతా. కోరలు తిరిగిన బౌలర్లయినా అతడి ముందు దాసోహం కావాల్సిందే. కోహ్లీకి దురుసెక్కువ అని అందరూ అనుకుంటారు. కానీ, తన బ్యాటుకు కూడా దురుసెక్కువే అని నిరూపిస్తున్నాడు ఈ పరుగుల రారాజు.దక్షిణాఫ్రికాతో తాజాగా జరిగిన 6 వన్డేల ద్వైపాక్షిక సిరీస్‌లో ఇదే రుజువైంది. మూడు సెంచరీలు..మొత్తం ఆరు మ్యాచ్‌ల్లో 558 పరుగులు చేసి ఒకే సిరీస్‌లో అత్యంత ఎక్కువ పరుగులు చేసిన ప్రపంచ తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఇప్పుడు తాను ఎవరితో పోటీ పడాలని అనుకోవట్లేదు అని అన్నాడు భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ. ఆతిథ్య దక్షిణాఫ్రికాతో చివరి వన్డే అనంతరం కోహ్లీ మీడియాతో మాట్లాడాడు. ఇప్పుడు నేను ఎవరితో పోటీ పడాలని అనుకోవట్లేదు. ఆటపైనే నా దృష్టి. తదుపరి మ్యాచ్‌కు ఎలా సమాయత్తం అవ్వాలి, మ్యాచ్ ఎలా జరిగింది తదితర అంశాల గురించే ఆలోచిస్తా. ఇతరులతో పోటీ గురించి ఆలోచిస్తే ఆ ఆటలో ఎక్కువ కాలం కొనసాగలేం. అంతేకాదు పలు అంశాల్లో రాజీ పడాల్సి ఉంటుంది. అందుకే నేను ఎవరితో పోటీ పడను అని కోహ్లీ తెలిపాడు. అనంతరం ఓ విలేఖరి ప్రపంచంలోనే గొప్ప బ్యాట్స్‌మెన్ అని మిమ్మల్ని పిలవచ్చా అని అడగ్గా..నాకు ఎలాంటి ట్యాగ్స్ అక్కర్లేదు. నేను ప్రధాన వార్త కావాలని ఎప్పుడూ అనుకోను. నా పని ఏదో అది చేసుకుపోతుంటాను. మీరు మీ ఇష్టమొచ్చినట్లు రాసుకోండి. నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మీరు రోజుకో విధంగా రాస్తారు. రేపు ఏదో చెత్త షాట్‌కు ఔటైతే చాలు మీరు కోహ్లీ ఫామ్ కోల్పోయాడంటూ ఏదేదో రాస్తారు. ఎవరికోసమో నేను ఈ జాబ్ చేయట్లేదు. నా వరకు కష్టపడి.. మంచి ప్రదర్శన ద్వారా జట్టుకు విజయాలు అందించాలి అంతే. జట్టు మేనేజ్‌మెంట్ కూడా నా గురించి ఏమి ఆలోచిస్తుందో నాకు తెలియదు. జట్టులోని ఆటగాళ్ల గురించి మాత్రమే ఆలోచిస్తాను అని కోహ్లీ తెలిపాడు. విదేశీ గడ్డపై ఇదే గొప్ప సిరీస్ విజయమా అన్న ప్రశ్నకు కోహ్లీ స్పందిస్తూ..మీరే చెప్పండి. ఎందుకంటే నెల క్రితం టీమిండియా సఫారీగడ్డపై ఏ మేరకు రాణిస్తుంది అంటూ అనుమానాలు లేవనెత్తారు. ఇప్పుడేమో ఇలా అడుగుతున్నారు. మా జట్టు, మా మైండ్ సెట్ ఏమీ మార్చుకోలేదు. మా ప్రదర్శనపై విశ్లేషణ చేసి మీకు ఎలా అనిపిస్తే అలా రాయండి అని కోహ్లీ బదులిచ్చాడు.





హాకీ ప్రపంచ కప్‌లో పాక్ ప్రవేశం?



న్యూఢిల్లీ: భారత్‌లో జరగనున్న పురుషుల హాకీ ప్రపంచకప్‌లో పాకిస్థాన్ పాల్గొనే అవకాశం ఉందని అంతర్జాతీయ హాకీ సమాఖ్య(ఎఫ్ఐహెచ్) వెల్లడించింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ ఇది జరగవచ్చని పేర్కొంది. భువనేశ్వర్‌లో నవంబర్ 18 నుంచి డిసెంబర్ 16 మధ్య పురుషుల్ హాకీ ప్రంపచకప్ జరగనుంది. పాక్‌తో సహా దీనిలో 16 దేశాలు పాల్గొననున్నాయి. భారత్, పాక్ మధ్య సంబంధాలు దిగజారిన నేపథ్యంలో ఆ దేశం పాల్గొనక పోవచ్చనే ఊహాగానాల మధ్య ఎఫ్ఐహెచ్ ఈ విధంగా స్పందించింది. ప్రపంచ కప్‌కు అర్హత పొందిన ఏ దేశం కూడా భారత్‌కు రాకుండా ఉపసంహరిచుకుంటున్నట్లు వెల్లడించలేదు. అలాగే భారత్ నుంచి కూడా ఏదేశం గురించి అభ్యంతరాలు వ్యక్తంకాలేదు. అని ఎఫ్ఐహెచ్ పేర్కొంది. మా నమ్మకం ప్రకారం దేశాల మధ్య సహృద్భావన పెంచేందుకు హాకీ తోడ్పుడుతుంది అని సమాఖ్య తెలిపింది. జనవరిలో జరిగిన అంధుల ప్రపంచ కప్ కోసం భారతదేశం పాకిస్థాన్ వెళ్లడానికి అంగీకరించలేదు. మ్యాచ్‌లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరిగేలా భారత్ ఒత్తిడి తీసుకుచ్చింది. రెండు దేశాల మధ్య చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాల కారణంగా గత కొన్నేళ్లుగా ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్ జరగలేదు. కబాడ్డీ, స్క్వాష్, రెజ్లింగ్‌కు సంబంధించిన టోర్నమెంట్ల కోసం పాక్ మనదేశానికి రాలేదు. హాకీ ప్రపంచ కప్‌లో మంచి రికార్డు ఉన్న పాక్ 2014 ప్రపంచ కప్‌కు మాత్రం అర్హత సాధించలేకపోయింది.

షోయబ్ అక్తర్‌కు కీలక పదవులు



ఇస్లామాబాద్ : పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మాజీ పేసర్ షోయబ్ అక్తర్‌కు రెండు ముఖ్యమైన పదవులు కట్టబెడుతున్నట్లు బోర్డు శనివారం ప్రకటించింది. పీసీబీ బ్రాండ్‌అంబాసిడర్‌తోపాటు సలహాదారు పదవుల్లో అక్తర్‌ను నియమించారు. క్రికెట్ సంబంధాల విషయంలో పీసీబీ అధ్యక్షుడికి సలహాదారుగానూ, అదే సమయంలో పీసీబీకి బ్రాండ్ అంబాసిడర్‌గానూ అక్తర్ నియమితులయ్యారుఅని చైర్మన్ నిజం సేథీ తెలిపారు. నిర్ణయాన్ని స్వాగతించిన అక్తర్.. తన 14 ఏళ్ల కెరీర్‌లో దేశానికి ఏవిధంగా సేవలు చేశానో, అదే స్ఫూర్తిని కొనసాగిస్తానని చెప్పుకొచ్చారు. కెరీర్ ఆసాంతం క్రికెట్ బోర్డుతో ఘర్షణపడుతూ వచ్చిన అక్తర్.. రిటైర్మెంట్ తర్వాత కూడా పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సేథీ చైర్మన్‌గా ఉంటే పాక్ క్రికెట్‌కు కష్టాలు తప్పవనీ అన్నారు. ఒక దశలో బద్ధ విరోధులుగా వ్యవహరించిన సేథీ, అక్తర్‌లు.. ఇప్పుడు ఆత్మీయులుగా మారిపోవడం క్రీడా, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044